శ్రీ

విద్యారణ్యచరితము

బోధాస్త్రైందు - కవిత్వవేది;

వి. యస్. ఆర్. కల్లూర్.
M. A., L. T.,

శ్రీ రామ జయము

శ్రీ విద్యారణ్యచరితము



రచన

బోధాక్షేందు — కవిత్వవేది;

వి. యస్. ఆర్. కల్లూర్. M.A., L.T.

మూల్యము

రు. 2–25 న.పై.

ప్రథమ ముద్రణము
వేయి ప్రతులు

శ్రీ సాధన ప్రింటింగ్ లిమిటెడ్
అనంతపురము

1959

Copies available with:

SRIMATHI K, KAMALAMMA,
9/628 Near Railway Station,
ANANTAPUR

ఈ కవిచేతనే వ్రాయబడిన "శాంతిసమ్రాట్టు అశోకచరిత్రము"పై
ఆంధ్రకవుల అభిప్రాయములు

I **శ్రీ జోస్యం జనార్దనశాస్త్రి** - విద్వత్కవి, తాడిపత్రి.

అల భట్టారకుఁ డాధ్వరంబుగొని, యన్వాధానమున్ జేయ, సాం
పరలన్, సాంతము సోమయాజులు, స్వయం బ్రహ్మత్వమున్
బూన, హో
తలు, నుద్గాతలు, నేష్టృపోతృ చమసాధ్వర్యాది, ఋత్విగ్గణో
జ్జ్వల రూపాల, మహాకవుల్, బహువిధచ్ఛందః ప్రయోగంబులన్
జెలువున్ గూర్పఁ బరశ్శతాబ్దముల విచ్ఛిన్నంబుగా సాగు, ని
ర్మల విజ్ఞానపు టాంధ్రవాఙ్మయ హవిర్యాగంబు మధ్యంబునన్
లలితామోద విశిష్ట సంస్కృత పురోడాశంబు, నిర్వాణపి
చ్ఛిలసాన్నాయ్య మిళోపహూతమిదిగో "శ్రీశాంతిసమ్రాట్టు" కా
వ్య లలామంబు, "కవిత్వవేది" - నవ "బోధాష్టే" శ్రుతం బెల్ల ర
జ్ఞులు! ప్రాశించి పవిత్రభావనల సద్యో నిర్వృతిం గాంచుఁడీ! 1

పటువేగార్భట శబ్దయుక్తి యుతమున్ పావిత్ర్య సంధాయక
స్ఫుట వర్ణోజ్జ్వల శాంతగర్భ మమృతీభూతంబు, కల్లూరు వేం
కట నారాయణ తీర్థపాద హిమవద్గంభీర వాగ్గుంభనో
ద్ఘట గంగాఝరి తన్నుగాక నిఖిలాంధ్రక్షోణి నేవేళలన్ 2

నిండినకుండ, పాండితి గణించిన మేటి కవిత్వవేదివై
యుండి, నిరీహభావముననో, రచనారతి లేకయుంటి, వే
యండనొ; వ్రాయబూని తిటు లాంధ్ర రసజ్ఞుల భాగధేయమే
పండెను నేటి కోసుకవి! వందన మీ రచనాభిలాషకున్. 3

II **శ్రీ జి. జాషువ** - మహాకవి, మద్రాసు.

విద్యమాన యుగంలో మహాకావ్య సృష్టి స్వల్పం. మీ

కావ్య మీమాంసఖత తీర్చింది. ప్రాచీనార్వాచీన మహాకవుల ప్రాగల్భ్యం, మీ కావ్యంలో అడుగడుగునా గోచరిస్తూ పఠితల్ను ఆశ్చర్యమగ్నుల్ని చేస్తున్నది. నన్నయలు, తిక్కనలు, పెద్దనలు, తిమ్మనలు, వీరిమీద కృష్ణరాయల ఆధిపత్యం కలిగిన, ఒక మహాకవి సమావేశాన్ని తలపింపజేస్తూ, మీ ప్రతిభను, ఎలుగెత్తి చాటుతూ యున్నది. రాయలసీమకు మీ కావ్యం కీర్తి కిరీటాన్ని కీలించగలదనడం అత్యుక్తి కాదు! క్రొంగ్రొత్త సంస్కృత సమాసాలకు, తెలుగు నుడికారాలకు మీ గ్రంథము కాణాచి. మీకు దీర్ఘాయు వగుగాక!

III శ్రీ తుమ్మల సీతారామమూర్తి - మహాకవి, అప్పికట్ల.

మీ కృతి నశోకచరితా
ఖ్యాకను జేకొంటి, మదిని హర్షించితి, నాం
ధ్రీ కంఠాలంకృతియై
యాకల్పము నిల్చు సృష్టియని యనుకొంటిన్.

IV శ్రీ పి. శ్రీరాములురెడ్డి - మహాకవి, చిత్తూరు.

అశోకచక్రవర్తి పవిత్రచరిత్రము, మీ కలమున సువర్ణలిఖిత మగుట సమస్త కవి పండితపామరులకు గౌరవపాత్రమైనది. మీ శైలి సుగమమై యేకధారగా ప్రవహించినది. అనర్గళ గంగాప్రవాహము.

V శ్రీ బెళ్లూరి శ్రీనివాసమూర్తి - మధురకవి, కల్యాణదుర్గం.

సత్కవితా పిపాసువులకు, సత్కార్యాచరణ పరాయణులకు, మీ 'శాంతిసమాధి ప్రియమై' ఆదర్శప్రాయమై, అచిరకాలమున, ఆంధ్ర సాహిత్యప్రపంచమున విజయకేతన మెత్తి విజ్ఞుల మెప్పింపగలదు. పోతనగారి శబ్దమంజులత, నాచనసోముని నవీనగుణములు మీ రచనలో జీవము పోసుకొన్నవి.

శ్రీ విద్యారణ్య చరితము - పీఠిక

(పంపాభారతము – ఆది సభాపర్వములు)

ప్రతిభా విలసితులు, ఆంధ్రాంగ్ల సంస్కృత పాండితీసమన్వితులు, విశ్వ చారిత్రి వితత మతధర్మ విశదకర్మ బ్రహ్మవిజ్ఞానఖనులు, విశేషించి కపట మెఱుగని కర్మయోగులునగు కల్లూరి వేంకటనారాయణరావుగారి విచిత్ర సృష్టి యగు, ఈ పంపాభారతము, వారి భావానుభూతులను బహిర్గతము చేయు, ఆదర్శమై యున్నది. విద్యానగర సామ్రాజ్య సంస్థాపన మూలపురుషులగు, విద్యారణ్యుల పవిత్ర చరిత్రమై, గద్య గేయ పద్యాకృతులతో నొప్పు, ఈ పంపాభారత స్రవంతి — పాండితీ చారిత్ర సంస్కృతులు ప్రతిఘట్టమునందును, ప్రతిధ్వను లీనుచుండ — మూఁడుపాయలుగా బ్రవహించునదై — నిరర్గళ గమన వేగమున నిర్గమించు, త్రిపథగ ననుకరించుచున్నది.

ఫేననిభములగు ధర్మవిధులు సూత్రరూపమున, నూటిగ హృదయమును జొట్టించు, వచనరచనమునఁ గూర్పఁబడును. వీచికల యుపరితలమున, బారలు, విషయ సంఘర్షణములు, అందు జనించు మధురభావములు, చలనచిత్ర ప్రదర్శనమువలెఁ, దాత్కాలిక ప్రబోధాత్మకముగ వెలయుచు లలిత మధురమగు గేయరచనమున నిబంధింపబడియుండును. అశేష శేముషీగమ్యము లగు, దివ్యరత్నములు తోడినకొలఁదియు నూరు నమృతధారలు అక్షయమగు సువర్ణకవితా పద్యపాత్రములందు గుప్తపరుపబడి యుండును. ఈ మూఁడు నడకలను, ఆత్మీయముగాఁ జేసికొన్న ఈ చారిత్రకరచనము, ఆయాయి అధి కారులను, ఆయా స్వరములతోఁ బిలుచుచున్నదిగాఁ దోఁచును. విమల భావ రత్నములు, వీరి లేఖిని నాశ్రయించి ప్రకాశించినవి.

"ఏకదీక్షతో కొండచివరికి చేరి, పైకేగు తెరువును ప్రకటించియు, నిగర్వియై తోడివారల నంది చేసుకొనువాఁడే ధీరోదాత్తుఁడు" అని యీ కృతియందుఁ జెప్పఁబడినది. ధర్మరక్షకులగునట్టి ధీరోదాత్తుల యాదర్శ చరిత్రములను కళాఖండములుగా వెలయించుటచే జాతికి, భాషకు, ఎంతయో మేలు చేకూరఁగలదు.

ధర్మస్య స్థితయే త్యాగ మపి సర్వస్య కుర్వతః
మహాధీరస్య తేజాంసి, వసేయుః పురతో మమ.

అనంతపురం } డా॥ తంగిరాల వేంకటనారాయణశాస్త్రి M.A, Ph.D
9—5—59 } భాషా ప్రవీణ

ఆదిపర్వముపై అభిప్రాయము

శ్రీ కల్లూరి వేంకటనారాయణరావుగారు ఆంధ్రవాఙ్మయమునకు చిరపరిచితులు. వారు రచించిన పంపాభారతమున నాదిపర్వము వాఙ్మయమందలి పలుపోకడలకు స్థానమై, యుత్తమస్థాయి నందుకొన్నది. అం దాదిఖండము శ్రీ మాధవ విద్యారణ్యకృత జీవన్ముక్తి వివేకమునకు వ్యాఖ్యాన సదృశమైనది. విషయము నీతిబోధకము, తత్త్వ ప్రతిపాదకమునగుటచే నీరసముగా నుండవలసినది కాని, రచయితకు గల సహజ చమత్కార వాక్యన్యాస సామర్థ్యముచే రసవంతమై యొప్పినది.

ద్వితీయఖండ గేయ భూమికయందు, ప్రపంచమందు బయల్వెడలిన విప్లవములలో ముఖ్యములగు పరాసు రష్యా విప్లవములకు, నాధ్యాత్మికానుభూతితో సమ్మిళితమగు భారతీయ విప్లవమునకు గల యంతరము చక్కగా వివరింపబడినది. మానవక్షేమమునకు, సుగమము, ననుసరణీయము నగు మార్గమిందు సూచింపబడుటచే మనోజ్ఞమై యున్నది.

తృతీయఖండ మాంధ్రకీర్తిహాసలహరి. ఇయ్యది, ఆంధ్రచరిత్రయందలి ఘట్టముల, పద్యాత్మక సంగ్రహ స్వరూపము.

ఏ రచనాపద్ధతి నవలంబించినను, సమర్థముగా సాగు శక్తి శ్రీ వేంకటనారాయణరావుగారి లేఖినికి గలదు. శ్రీ పంపాభారత మాంధ్రులకు గర్వకారణమగు కావ్యమై వెలయగలదు.

వికారి వసంతము } విద్వాన్ శ్రీ ఎల్.ఏ. నారాయణరావు BA, B.O.L.
అనంతపురము } శ్రీ శాయిబాబా నేషనల్ హైయర్ సెకండరీస్కూలు
ప్రధానపండితుడు

శ్రీ విద్యారణ్యచరితము (పంపాభారతము)

షట్పది:- శ్రీ వాణీవల్లభముఖ
సేవిత సౌశీల్యపూత! సీతానాథా!
నీవంటి భూపుఁ డెటఁ గలఁ
డీవే కైకొమ్ము - కావ్య మియ్యది - పెరిమన్
నీ వాక్కు లమోఘములై
పావనయశ మొందె "రామబాణము"లనగన్.

విద్యాపుర పంపాభారత సృష్టికి
మాధవ విద్యారణ్యుల తపస్సును;
నవభారత సిద్ధికి గాంధీ సత్యాగ్రహమును,
సుభాషు విక్రమమును;
విశాలాంధ్ర నిర్మాణాద్యంత కాలములో
పొట్టి శ్రీరాముల త్యాగమును;
మహాజన సేవకు తోడుగా
శ్రీ బూర్గుల రామకృష్ణారాయ కృషియును;
సంతరించినట్టి, సవితృమండలాంతర్వర్తి
శ్రీ లక్ష్మీనారాయణాభిన్న

శ్రీ జానకీరాములకు

భక్తిపూర్వకముగ అంకితము.

ఓం తత్ సత్

పంపాభారతము — విద్యారణ్యచరితము

ఆది సభా పర్వములు

విషయసూచిక



శ్రీ విద్యారణ్యస్వామి - హంపి

శ్రీరస్తు

పంపాభారతము — ఆదిపర్వము

ఆది ఖండము

శ్రీకరమై, సుధాంధస వశీకరమై, సువివిక్తచింతనో
త్సేక వికస్వరాత్మ సుమ, సిద్ధకళోల్లసిత ప్రభాత శో
భాకరమై, సమీహిత శుభప్రభవోత్తరమై, సుసాధు ర
త్నాకరమౌ, పరాత్పరమహాస్సిదు, మాకు నభీష్టసిద్ధులన్.

("పరులకల్మికి, ప్రాల్గియేడ్చు పాపి కెక్కడ, సుఖం కద్దోయ్?
ఒకరిమేల్, తనమేలనెంచే నేర్పరికి, మేల్ కొల్లలోయ్."
— శ్రీ గురుజాడ వాణి.)

నాంది:—

ఓం తత్సవితుర్వరదే!
ప్రాతస్స్మరణీయ! యనుచు, ప్రాబల్యాల సు
ద్గీతారవముల భూసుర
లే తేజంబును గొల్తు రదియు నిచ్చు శుభంబుల్.

1. శ్రీవలెనే జ్యేష్ఠాదేవియు చంచల. నేటి శ్రామికులు, దీనులు, వికలులు, మరునాడు కాలమహిమచే, యజమానులు, భాగ్యవంతులు, సాకల్యులు గావచ్చును. ఉపాధి భేదమే, కరుణాదులకు పాత్రీభూతమగుచున్నది. ఈషణత్రయ దుస్స్వార్థములను, బూర్తిగా విడిచిన మానవులు, స్వల్ప సంఖ్యాకులేయగుట నెంచితి దొసగులపైన, మన మావేశపడవలెనో?

2. ఆవేశపడినచో ఆరాటమే కాని, అవకతవకలు మాడిపోవు. అందరుజీవులు ననాదినుండియు ఆనందముమాత్రమే ఆశించుట సహజవృత్తి. ఆస్వాద

న్నానంతర మానంద మొకటియే యైనను, ఆశించునప్పు డది యనేక ర
ములతో నవతరించుచున్నది. ఏకమనేకమై, పర్యాప్తమై, సుఖ, సంతో
పుష్టి, తుష్టి, కీర్తి, భోగ, జయ రసాదులతో, భిన్నభిన్న రూపముల
నైహికముగా నవసరమగుచున్నది.

3. ప్రతి యొకరికి నావశ్యకమగు దానిని, తనకే లేదనికాని తన కొక్క
వలయుననికాని, యావేశపడనేల? దానిని లేనప్పు డాశించుట న్యాయ
ఆశించి యితరులకు లేకుండ చేకొనుట యాసురమగు పశువృత్తి.
ర్విధోపాయములతో ప్రయత్నించి, సాధించి, ఇతరులతోపాటు, తాను
అనుభవించుటయే మానవత్వము !

4. ఆశ, ఆశించినదానికై ప్రయత్నము, ఫలావాప్తి ఇతరులట్లు, తత్సుఖా
భవముచే తృప్తి, మానవతకు సహజమైన లక్షణములు. అదియే సుస
ర్థము ! సుస్వార్థమునుమీరి కేవలము పరార్థైకోప జీవియగునాడు, వ
వుఁడు దేవతలలోనివాఁడు ! అతఁ డాదర్శపురుషుఁడు.

5. ఆదర్శపురుషు లుత్తములు. ఉచ్చస్థితి నున్నను అధోముఖు లాశాసాం
తచే పరాపకారులైన దండనీయులే ! అట్లుగాక, పరస్పరాశ్రయవ
సుఖము నితరులతోపాటు, తమకు నచ్చిన శైయక్తికరీతి నాస్వాదించు
పొరుగువారల పుణ్యగతి కడ్డుతగలనివారే మానవులు !

6. తమకు భోగములకు వలయు సాధనములు (భూమి, నౌకరి, ధనము, బల
ఆశ్రయము, అధికారము, మేధస్సు మొదలగునవి) సేకరింపవలెను.
తమ కుపకరించునట్లే సేకరింపవలెను ! ఎక్కువ లభ్యమగుచో లేనివారి
పంచవలెను. పంచనిచో, లేనిప్రజలు దానిని నిర్బంధించి తీసికొన
సమంజసమే యగునుగదా !

7. ఇతరులనుండి వారికడ నెక్కుడుగ నున్నదానిని తీసుకొనుటలో వా
లేకుండ చేయరాదు ! వారిని కాయిక వాగ్రీతుల హింసింప నవసరములే

మానసికముగా వారు లోభులగుటచే నొప్పిపడుదురు! వారిలోభమే, వారి మనస్సులో వ్యాప్తమై, ఎసరుబెట్టిన నీటిని, పావకుఁడు, భాండముతో గూడ కాల్చినట్లే, వారిని కష్టపెట్టుచున్నది.

8. పతిత భోగానుభవముచే, పాపులైనవారి, పాపమే, శిక్షార్హము కాని పాపముచేసిన వ్యక్తులు చరమ శిక్షార్హులుకారు. కావున మరణదండనము, పాప పరిహారమునకు, ప్రాయశ్చిత్తము కానేరదు. పాపవ్యక్తికి, వ్యక్తి స్వాతంత్ర్యము నడిగించి మానవసంఘమునుండి వేఱుపఱచియుంచుటే శిక్ష. మానసికముగ పరివర్తనకల్గి, మరలి, పాపి, మనుష్యతనొందుటయే, శిక్షాభిప్రాయము కాని, ప్రతిహింస లక్ష్యము కాకూడదు!

9. మరణదండన విధించుటచే, మానవుని పరిణతిని మానవుఁడే యడ్డగించిన వాఁడగును. మానవునికన్న వేఱగు ధనాదులు పరిహారణీయములే కాని మానవుని ప్రాణము, హారణీయము కాదు. అట్లే మానవ సౌఖ్య సౌందర్య మానవాగ్విలసనములు! వాగ్విలసనమే స్వాభిప్రాయ ప్రకటనము!

10. స్వీయప్రాణము, స్వీయ సౌందర్య సౌఖ్య మానములు, స్వీయ వాగ్రీతి యనునవి ప్రతి మానవునకు స్వకీయములు. వీనికి వైయక్తికరక్షణ యుండవలసినదే. ఒరులకు వీనిని హరించు, లేక బలాత్కరించు హక్కు లేదగుట, తద్వినియోగములో, పరపీడకానట్లు వర్తించుట ప్రతివ్యక్తికీ విధి! ఇదియే మానవత్వ మహాకృతిలో నాగరకతా ప్రథమలక్షణ వ్యంజకమగు నాదిమ సూత్రమై యున్నది.

11. ఈ సూత్రము సృష్ట్యాదినుండి సిద్ధమైనది. ప్రతివ్యక్తికి గల ప్రాణవాక్సుఖ సౌందర్య మానములు ప్రత్యేకరూపములతో, సృష్టిలో వ్యక్తము లగుచున్నవి. ప్రత్యేకత, ప్రత్యేకతలో నైక్యత, ఐక్యతలో భిన్నత, భిన్నతలో మరల పూర్ణత, యనునవి అనంతకోటి జీవరాసులలో, అనంతరీతుల, వికసించి, ముకుళించుచున్నవి! ఇదే సృష్టిలోని స్థితి వైభవము!

12. వ్యక్తిత్వ ద్యోతక ప్రత్యేక లక్షణ విలాసమే, సృష్టిలాస్యము ! వానికి సంఘ సంఘర్షణలో విశ్వమున నొదవు పరిణామ వికాసమే స్థితిరూపమగు విష్ణులీల ! క్రమక్రమ సాంక్రామిక తద్విలయమే, విభిన్న ఫలోదయావశిష్టమగు శివతాండవము ! ఈ మూటిప్రదర్శనమే వ్యావహారిక జగన్నాటకము.

13. ప్రాణధారణకు కూడు గుడ్డ లవసరములు ! సౌఖ్యవాంఛ, వాతావరణ కుటుంబముల ననుసరించి యేర్పడును. సౌందర్యమానములు ముఖ్యముగా, వింతులయంద వర్తించుటవలన, వారి చిత్తవృత్తులనుబట్టి, యమూల్యమో, మూల్యమో, యగుచుండును. వాగ్విధానము, బాల్యశిక్షణ, శీల, విద్యారోగ్య, వంశమర్యాదానుసారి.

14. ప్రాణ, సౌఖ్య, సౌందర్య వాఙ్మానములు నాల్గును క్రమ పరిణామ పద్ధతిలో, సాంఘికోన్నతికి దారితీయునట్లు పోషణ కోరును. అధికపోషణము లభ్యము కాకున్నను సామాన్యస్థితియైన నావశ్యకము. సరాసరి స్థితి కనుగుణముగా, పోషణపద్ధతిని, సంఘము, రాజ్యము సవరింపవలెను. సవరింపనిచో, నానాక్లేశ భిన్న దరిద్రనారాయణ కోటి, హాహాకారములతో, తద్దేశ శాంతి నిర్మూలనమునకు యత్నించుట, అభ్యుదయమార్గమని నేటి ప్రపంచము భావించుచున్నది.

15. శాంతి విధ్వంస మశాంతిజ్వాలలచే నగును. అశాంతిచే క్షోభయు, హింసయు, బయలుదేరును. హింసాదు లావేశక్రోధముల నినుమడింపజేయును. అట్టిచో ధర్మాధర్మ విచక్షణయు వ్యక్తిస్వాతంత్ర్యమును నంతరించును.

16. వ్యక్తికిగల సుఖ సౌందర్య వాక్ప్రాణ మానములలోని, స్వేచ్ఛ నశించి, సంఘమునకే సర్వాధికారము సంక్రమించినచో, వ్యక్తి సంఘములకు గల పరస్పర సమత్వ బాధ్యతలు సన్నగిల్లును. సుఖ సామ్యము లేనిచో, సంతో

షము, బాధ్యతలేనిచో సౌఖ్య సౌందర్యములు నుండజాలవు. అవిలేనిచో జీవితము, యంత్రారూఢమగును. యంత్రములు సజీవములు కానేరవు.

17. సజీవ వ్యక్తి బాధ్యతల సమష్టియే సంఘమై, అభ్యుదయ గాములగు సంఘముల ఐక్య ప్రయత్నమే, రాజ్యపద్ధతిగ దనరినగాని, ధర్మాధర్మములకు తావేలేదు. ధర్మమే సుధారణానుషంగము. ఆ ధర్మములేనిచో నిర్బంధమో, అల్లకల్లోలమో, శరణ్యములగును. నిర్బంధమువల్ల కల్లోలము తెచ్చిపెట్టు వృద్ధి పరిణామములు, సజీవములు కావు.

18. కావున, వ్యక్తి సంఘ పరస్పర సమాశ్రయ, సమస్వాతంత్ర్య బాధ్యతలతో నొప్పిన లోకములోనే, శాంతి సంతోషములు వెల్లివిరియును. శాంతి సంతోషములులేని జీవనము వ్యర్థము. వ్యర్థముగనుండుట సృష్టి లక్ష్యము కాదు. సృష్టి ఆదర్శము ఆనందకృషియే.

19. ఆ యానందము సత్యము, శివము, సుందరము! కాని యసత్యమును సుందరముగ భ్రమించుటయు గలదు! సమీపముననున్న శివంకరమును, సత్యసుందరముగ భావింపకయుండుటయు గలదు! అట్టివేళలలో, మన హృదయపూర్వక సమన్వేషణమే శరణ్యము!

20. సుఖపూర్ణమైనది నిష్కలుష హృదయ మొకటే! స్వేచ్ఛాచారమును గాక, తాను చేయవలసినవిధిని ప్రేమించుటయ, సంతోషమునకు త్రోవ! ప్రతివ్యక్తిలో నిమిడి, బహిర్వ్యాప్తమగు నిస్సీమశక్తియు, నేదో యొక యభ్యుదయ నిమిత్తమే కలదు! తానేమిగానుండుట కీశ్వరునియిచ్ఛ తనలో సహజముగా ప్రకటితమో, అట్లనే తానుండి తాను చేయదగినది, లోకమున నొనరించుటయే సముచితము!

21. అందరును సంసారనౌకలో కర్ణధారులుగ నుండజాలముకదా! తెడ్డు లేయువారును గొందరు వలయును. దగ్గరనున్నదానిని మాత్రమే గమనింపక, దూరమునుకూడ గమనించిననే, కర్తవ్యము బోధపడును. వెదకినచోటనే

కాక, మఱెచ్చటనో, నీకర్తవ్యము నీయానందము నణగియుండనగును!

22. సుఖాస్తిక్య మొక యావశ్యకభావము! యద్భావం తద్భవతి యనుట హుళక్కి కాదు. వసంతకోకిల మాహ్లాదపరివశయై ఆస్తిక్యగీతమునే యాల పించుచున్నది. కోకిలాలాపమును, వాసంతశోభయును పరస్పర వర్ధకములే కావా?

23. సంతోషము, లోకములోని యథాస్థితిని గ్రహించి, తదనుసారి, లౌకిక జీవిత సుసంపదను యథాశక్తిగా నార్జించి తృప్తినొందుటలోనే కలదు. శ్రామికులు, కర్షకులు, కార్మికు లట్టి మానసిక తృప్తివలననే, సుఖితులగుచుండిరి! తనకువలెనే యొరులకును, సమ సుఖదాయకమగు ప్రవృత్తి వలననే, లోకమున సంతోష మెదుగుచున్నది. భావిని ఫలవంతముగా జేయవలెనని, భవిష్యత్ శోక పరంపరల నూహించుకొని, అద్యతనము, నఘక్లేశ పంకిలము సేతయు, వమ్మ సుమ్మ!

24. వైషయిక వైముఖ్యమును, ప్రధానముగ భావింతురు, కొందరు! విషయ వాంఛను విడుచుటకంటెను, యథాశక్తిని, విషయములను పరపీడనము కాని తెన్నున, సాత్త్వికముగ తుష్టిగ ననుభవించుటయు మేలు! తృప్తికన్నను మేలిమి సంపద లేదు. అది యున్నవాని కన్ని సుఖసంతోషములు గలవు కాననే, నిరాడంబర స్మితము వారి ముఖసీమ నాక్రమించుచున్నది!

25. నవ్వుదొలఁకు ప్రేమ హృదయములలోనే, పరమప్రభుఁడు నివసింపగలఁడు. హృదయమే స్వర్గనరకములను చూపించును. తనమేలు నితరుల మేలును లెక్కించుచుండువాని హృదయమే పరమాత్మునికి తొంగిచూచుటకు కవాటము తెఱచియుంచును. మనలోని సద్భావములే, వాక్క్రియలలో బయల్వడి, మనశీలముల నిరూపించును.

26. ఉన్న హర్షముతో, అభిన్నసుఖముతో, నకళంకముగ నవ్వుము. పిల్లలవలె నవ్వింపుము. నవ్వుటచేతనే పువ్వులు వికసించి సురభిళములగుచున్నవి.

సంతుష్ట యౌవనహాసమే, వయస్సు ముదిరినకొలదిని, యథాప్రాప్తి సంతృప్తిలో లీనమగుచు శాంతిగా పరిణతి నొంది మనల నాత్మసౌధము చేర్చు సోపానపరంపర యగుచున్నది.

27. మానవుఁడు వైషయికాస్వాదన పారవశ్యముతో, పాపమొనరించుటయు, దానికై తగవులాడుటయు, దానికై మోహావాగురలో చిక్కుటయును మాత్రము జూచి, నరజాతికి వెలకట్టరాదు! పరస్పర సంతోషకారిగా నెంతవర కతఁడు లోకసేవకు బాల్పడుచున్నాఁడో గమనింపవలయును. కాని నిందాస్పదములనే విమర్శకులు నెమరువేయరాదు. సత్కృతినే యూహించి దానిని తన యావచ్ఛక్తితో చేయువాఁడే సజీవుఁడు! సంతోష సత్క్రియాపరతను ప్రోత్సహింపని భావములు, జీవితములు, స్వప్నతుల్యములే!

28. ప్రతి సత్క్రియయు, ప్రతి సత్యభావమును, ప్రతి సద్భాషణమును, లౌకిక సౌందర్యమును బెంచి దాని నలౌకికము దివ్యముగా మార్చును! నీవెట్లు విశ్వసింతువో అట్లే నీ పురోగామిత్వముండును! భావసత్త, భవ్యమైనచో, దుర్మనోలయమునిద్ధించి, శుభమే యంత్యమున లభించును! పొయ్యి యుడుకునకు సహింపలేనిచో పక్వాన్న మెట్లు లభ్యమగును?

29. సౌందర్య మశారీరకము నలౌకికమైనంతనే, యది శివము శాశ్వతానంద దాయకము నగును. అప్పుడే అది సత్యకిరణముల కాశ్రయము. అదియు నాత్మీయానుభూతి యగును. ఆత్మానుభూతి నంటియే ప్రకృతి పరిణామము జరుగుచున్నది.

30. ప్రకృతి పరిణామము, ఆత్మానుభూతియు, నైక్యవిభూతితో ముందునకు సాగినప్పుడే, జీవనాభ్యుదయము నిష్పన్నమగుచున్నది! ధనము, కీర్తి, ఆశ్రితవర్గము, మిత్రబృందము, కళత్రపుత్రులు, ఆరోగ్యబలములు, మనల నుండి విడివడిపోవచ్చును కాని ప్రకృతి పరిణతమగు ఆత్మానుభూతి వేఱు

పోదు. ఆత్మానుభూతి, ప్రకృతి విభూతితోడి యైక్యానుగుణపరి

సుమా !

31. ప్రకృతి మానవీయముకాని, భౌతికముకాని, యాధిదైవికముకాని,

స్థాయిలో, సత్యము ఆనందము సుందరములై యున్నది. ఒక చిన్న

తెల్లులో పూచిన పూవుగూడ ననంతభావ పరిమళ మిళితమే ! జలజల

హించు సెలయేటినీటిలో దొరలిపోవు కొండమల్లెలుగూడ, దర్శనవై

యనంతర మెంతకాలమో హృదయాద్రివై, బుడగలుకట్టుచు, తా

యుండును ! ప్రకృతిదృశ్యము లెంత సుమనోహరములో కాని

దృశ్యము, నిశ్శబ్దవైఖరితో, మనలో నఖండభావముల రేకెత్తించుచుండ

32. దురాశావేశ పిశాచముచే పట్టుపడ్డ మనుష్య పశువుల కీదృశ్యములు

రావు. కాబట్టి తస్మాత్, జాగ్రత ! జాగ్రత ! ధనవ్యామోహము, పర

వ్యామోహము, ఆడంబరకీర్తివ్యామోహము, అధికపదవీవ్యామో

అహంకారము, ప్రకృతి సమ్ముఖమునుండి, మనలను వ్యావహారిక

బురదలోనికి దింపి, కాళ్ళను కదలనీయవు ! ఇంక ప్రకృతిదృశ్యము

కానవచ్చును ?

33. మంటిబొమ్మ మొదలుకొని మానినీమణిదాక నీశుని ప్రతిబింబమగు

నుండి, నీవై చూచి యెఱకొన్న, నీమన స్తేజోబింబములేయనుట నీ

వరకు, అసూయాద్వేష క్రోధ లోభ మోహ వ్యామోహములు,

ఏకాకిగా చేయును ! నీదృష్టి యధోముఖమగును ! నిన్నే నీవు బంధించ

నీవెదుగుచున్నట్లే యనుకొందువు ! కాని యెదుగుచున్నది నీ యజ్ఞా

కారపు నీడయేకాని, నీవుకావు !

34. నీవొక సత్య స్వయంప్రకాశ ప్రకృతికళవే ! నీవుకూడ నొక య

నంద దృశ్యశకలమే ! నీవంటికళ లనేకము లైక్యతాభరమున,

నృత్య విలసితములు నీప్రక్కనేయున్నవి ! కాని, వానిని హ్రస్వప

వలన, పరపీడన పరాయణ తమోభాగివియై యుంటివే కాని, ప్రకృతిదృశ్య ముల పరికింపగల, ప్రేమ వివేకమేదీ నీకు ?

35. ప్రేమతో ప్రకృతియంతయు సుపరిణామ విభాసితమని యెఱుఁగుము! ప్రేమయే వెల్తురు, ఐక్యభావమే శక్తి. సదభిమాన సాత్త్విక కాహంకార మయమగు ప్రేమతో, పరహింసాప్రయుక్తి విషస్పర్శలేని ప్రేమతో, నిన్నును నీ పరిసరములను గుర్తింపుము!

36. ప్రకృతి పగలును రేలును నొకటే, పగటి మనోహర దృశ్యానుభూతులే, రేలలోని మధురస్మృతులు. పగలు సృష్టి; రాత్రిలో సుఖాలయము. రేపవళ్ళను, సృష్టిలోని శక్తుల స్థితి తాండవములను, ఆనందములో తల్లయ మును చూచుచునేయున్నవి!

37. రేబవళ్ళుకూడా, వసంతునిసోకుచే, నితాంతకాంతము లగుచున్నవి. వసం తుఁడు మాధవుఁడే! చరాచర ప్రాణికోటియు, (క్లాంతిని, కాంతిని వీడి, సురిగి తఱిగిపోయిన జవశక్తులు, తమ నాడులలోనికి మరలి, ప్రవహింపగా) శోభావంతములగుచున్నవి. పరాశక్తి, ప్రాణరూపిణియై, నిండారు సోగలై వాలుకన్నులతో, మనలో నిండి చూచుచు, మనలను బయలునుండి చూచు చున్నది.

38. అందుననేకాబోలు దృష్టిలో, ద్రష్ట, దృశ్యము లైక్యమై, మనకు తన్మయత లభించుచున్నది! హిమశైలములలోని మంచు కరగి, మైదానములలోని తరు షండములపై మండలీకృతమగుచున్నది! అశ్వత్థ దేవదారు పిచుమంద మా కంద చందనాదు లగ్గలముగ బూఁచి యరుణహరిత శ్రీ రమణీయతతో మన లను, లేతాకు నాలుకలతో బలుకరించుచున్నవి! పజ్జలోని చివురుజొంప ములపై, తొలకరివానబిందువు లాణిముత్తెముల సరములవోలె తళుక్కు లీనుచు, మనలను, భరద్వాజముల యాలాపములతో, నాహ్వానించుచున్నవి.

39. అహో! సూర్యభగవానుఁడు ప్రసన్నములైన పంచభూతముల పరివేషముతో, సప్తవర్ణముల సొబగులను, సరసలోనే ప్రదర్శించుచు, శాంతిభావములతో సత్కరించుచున్నాడు! ఈ మహాసుందర, పవిత్ర, శుభసమయమున, సాటిమానవుల కానందము, సాధుమార్గమున సంతరింప సంకల్పించుకొమ్ము! నాదినాదియని లోపల నినుపపెట్టెలో, నీ మంజాల మనస్సుతోపాటు దాచియుంచిన ధనసామగ్రిలో, నించుకంతయైన నితరుల సుఖమునకై, నీ నిర్వృతికై, పంచిపెట్ట నెంచుకొమ్ము. ఈ వసంతమే, యీ ప్రశాంత భానూదయమే, యీ సుమనోవికాసమే, యీ యమృతానంద భావమే, ప్రకృతి నీకై యనంతపర్యాయములు, వెలికి గుమ్మరించినది, నీ యెఱుకకు తట్టనేలేదా?

40. ప్రకృతి యానందమయి. నీ యాత్మయు ఆనందమయము. ఆత్మప్రకృతుల నంకతలమున నంకించుకొని లాలించు మంత్రసూత్రవర్తి పరమాత్మ యానందమయుఁడు. పరస్పరాశ్రిత కార్యత్రికవోలె, నీ త్రిపుటి (ఆత్మ ప్రకృతి, పరమాత్మల సమ్మేళనము) సర్వానంద సంపుటీకరణమే కాన, ప్రకృతిని ప్రేమతో నాలోకింపుము.

41. స్త్రీతుల్యయగు ప్రకృతి యన్ని ఋతువులలోనూ మనోహారిణియే! గ్రీష్మములో పెనుమలల గవులలో చల్లగా నివసించును! వర్షములలో చెట్ల కొమ్మల కొనలనుండి జారి నేలపై వారిణములతోపాటు పరువెత్తును. శరదృతువులో వెన్నెల వెల్లియై విశ్వములో వ్యాపించుచు, శిశిరకాలములో శిథిలమైన యాకులను రెమ్మలను, దూసివైచి, స్నానార్థము సన్నని జిలుగు దాల్చిన సంసారకాంతవలె, పసుపుకాంతులతో, పైకెగిరిపోవు శకుంతముల కలకలలతో, పరమ ప్రభువును పిలుచుచున్నది!

42. ప్రకృతియంతట పరమార్థమున్నదని, గోటువాద్యపు తంతుల వ్యక్త మధుర నినాదాస్పదమైనట్లు, యుడుతల యఱపులు, కోడికూఁతలు, గిజిగాండ్ల

గూళ్ళు, చీమలసేనలు, విశదము జేయుటలేదా? ఒక పూవుగల కాఁడలో, వినీలాకాశమను పందిరిలో వ్రేలాడు నొక తెలిమొయిలుపలుకులో, నురువు గ్రక్కుచు నొడ్డును రాపాడు నొక పారావార తరంగములో, ఎంత పరమార్థము, సృష్టిశిల్పము, మణగియున్నదో వివరించువా రేరీ? పచ్చని పాదపముల, తోఁపులే, భగవదాలయములు కావా! మన మెల్లరము, పక్షులు మృగములు, మానవులు, భగవానుని బిడ్డలమే కాదా?

43. అసంఖ్యాక నీరవతారాగుచ్ఛములు, నిరంతర తరంగగాములగు జీవనదులు అభ్రంకషములగు గండశిలా శిఖరములతో మేఘములచాలును డీకొనుచున్న యుత్తుంగ పర్వతపంక్తులు, నిశ్శబ్దమైన ఎలుగుతో మంతనము లాడుచున్నవి! అఖండ పరమేశ్వరుని ఖండవిభూతులవి! ఇంద్రధనస్సు (కామునివిల్లు) మానవుని తనువు, పరముని మఱుగుపఱచు తెరలేమో! విచ్ఛేదితావయవ విజ్ఞానముకొఱ కుపకరించు హత్యయా లేక యాత్మవికాసమునకు దోడ్పడు ప్రకృతి పరిణామ సుందరదృశ్యమా, యేది వాంఛనీయము?

44. లేతయాకుల పూల పూఁతతో నాత్మాంకుర వికస్వర నైపుణ్యము చూపు, తోటమాలి, సత్యము తలకుదాకున ట్లుచ్చస్థాయినుండి మంద్రమునకు దిగుచు, భావతంత్రుల మాఱుమ్రోగించు గాయకుఁడు, తనరాకకై నిరీక్షించుచు తనయార్జన మమృతముగ భుజించు నాలుబిడ్డలపై ప్రేమతో కష్టించు కూలి, లోకశాంతికై యోంకారము తానైన యోగి, వారువీరనక నెల్లరు ఈశుని సేవనే చేయుచున్నారు! ఏమిపని, యెంతపని, యెట్టిపని, యను ప్రశ్నలతో పనియేమి? చేయుపనిని యథాశక్తిగ, మనఃపూర్తిగ చేయువాఁడు ప్రతివ్యక్తియు ప్రకృతి పరమాత్మల భక్తుఁడే! దేహములో నేయంగము కష్టించినను, దేహమంతయు నాకృషికి స్పందించునట్లే, విశ్వసృష్టిలో నేకృషి జరిగినను, విశ్వాత్ముఁడగు భగవానున కది విదితమే యగుచున్నది.

45. అనంతానేక సృష్టివైచిత్ర్యములలో నేకము నఖండమునగు సత్యము, మఱి

హారములోని సూత్రమువలె నిరంతరమై, పూర్ణతను భజించుచున్నది. పూర్ణ సత్యానంద లేశమైనను, నీకు గోచరించెనేని నీవు ధన్యుడవు. ద దనుభవించుటకు ముందు తద్దర్శన మావశ్యకము. దార్శనికవిజ్ఞాని వైన మాత్రమునగాక, దర్శనోత్కంఠయున్ననే, పూర్ణము నీవుపాసింపగ కాని, డంబముతో కాదు.

46. దర్శనోత్కంఠ, మైత్రిలో నిమిడియున్నది. మణులను దడవినచో లా మాత్రము పట్టుదొరుకునట్లే భగవానునిచే ధృతములైన భూతములలో, మైత్రి కలుగవలయును! మైత్రిలో ధర్మకరుణ, ఉపకారేచ్ఛ, విశ్వాస లంతర్భూతములు! ధర్మదయా నదీకూలముననే, మైత్రిదర్పణము లభ్యమగును, కాని, నీపదవి నాశ్రయించి నిన్ను జేరు పడతులవలన, నూ శ్లాఘించు పతితులవలన కాదు.

47. మిత్రులు మైత్రివలననే లభింతురు! సానుభూతి నఖిలషించిరయే, మిత్రు తమ లోపములను, నీయెదుట నుంచినచో, కినియక, క్షమతో వాని నం రించు విశ్వాస భావావిష్కరణముతోపాటు, నిన్ను నీమిత్రులు స్వీక తురు! మైత్రి శుద్ధదర్పణమువలె పరస్పరములగు లోపములను, సుగుణ లను రెంటిని దర్శింపజేసి, యవ్యాజ ప్రీతికొఱకుగాని, సహజోప వృత్తికైగాని ఏర్పడిన విశ్వాసబంధముచే, పరస్పరము బద్ధులనుచేయు వ్యావహారికాహంకృతికి ముందుండిన, సామరస్యమే, మైత్రి చేకూరినతర పూలలోని రేకులవలె సంతోషపెట్టును!

8. మైత్రి మిత్రుని ముదితునిజేయును. విశ్వాస క్షమాజల సేచనము లేని, మైత్రిమొక్క తలయెత్తదు. మన గుణశీలముల నాదర్శములుగ గొని మన మితరుల వెల కట్టుదుము కాన మనమిత్రులు మనవంటివారే యగుట తటస్థించును! మనగుణములు మన కాదర్శములగుటచే మన సంకుచితా

మానముచే, నతి సమీపస్థులను సైతము, మన మొక్కచో నిందార్హులుగ నెంచుచున్నాము.

49. మనము పూర్ణులమైనగాని మనయాదర్శములు పూర్ణములుగావు కావున బంధుమిత్రుల నీసడింపతగదు! గుణలేశమును బ్రస్తుతించుటచే సహృదయుని హృదయ మానందించును! మైత్రి యలవడినచోట యథార్థభాషణ మావశ్యకమే కాని, కఠిననింద త్యాజ్యము! నీలాపనిందలను, కొసలలో జార్చు నాలుకలను, నీచెవిలో జొనుపక, సౌశీల్య కళాఖండములనే, నీ కనులలో దొలకనిమ్ము.

50. మనలో మంచివారలలోనే ఎంతో చెడ్డ, ఎన్నియో దొసగు లున్నవి. కాబట్టి శత్రుదోషమునే విరివిగా జేర్కొను టొకప్పుడు, కాలు విను ప ముక్కను, సుత్తితో వ్రేటువేయునపు డెగురు మంటవలె, నిన్నే మాడ్చివేయవచ్చును. మిత్రుడు విరోధించిన నతనికన్న శత్రు వుండడు. కావున నీయాత్మను నీవే పరిశోధించుకొని, (నిన్ను నీవు తెలిసి) పరిశుద్ధమైన, యథార్థమైన, స్నేహజలముతో, పరిసరముల నానంద మందిరములుగా మార్పుము.

51. పరులు నీకొసరించు మేలేమేని మఱువక, వారిచేసైన యపకృతులను, దూఱులను, మఱచిపొమ్ము. నీ మంచితన మప్పుడే సురభిళమై, యాయాదర్శపు వాసనలు, నిన్నుదాటి రెండుమూడు తరములవరకు వ్యాపించును. మంచివాసనలు సర్వజన మాన్యములుకదా? ఒరులు నున్నతస్థితికి వచ్చి నిన్నున్నతస్థాయిలో నుంపగల్గుటకు, క్షమతో నితరుల తప్పుల నొప్పుకొని, మఱచి, కష్టజీవుల కుపకారము సేతయే విధిగా నెంచుకొనుము.

52. కష్టజీవులే ధన్యులెందుకనగా పదకములో పొదిగినప్పుడే అపరంజికి, అందలి రత్నములకు, కాంతివచ్చునట్లే, దుఃఖము లనుభవించినవానికే సుఖముల విలువ, ఆనందపుచలువ అర్థమగును! మనలను మనము జయించి మన వాతావరణమును మన కనుకూలముగా మార్చుకొని, మన యనుభవములను

మంచి కుపయోగించినప్పుడే మనజీవితములు మాన్యములగును! కష్ట సంఘర్షణలే, మన నైజలోపములు బయల్పడి సవరించుకొనుటకు మనకు శిక్షణకేంద్రము లగుటయు, వెనుదిరుగుటకు వీలులేని యాపత్సమయము లాసన్నమైనప్పుడే యా యిరుకుత్రోవలో నెదురుపోయి, గమ్యస్థాన మేగుటయు తటస్థించును. ఉదయించిన తార లొదిగి యంతర్హితము లగుచున్నట్లే ఏటేట చలికాలము దాపరించునట్లే, ప్రతిజీవితమున, కొన్నిఘట్టములు విఘటించియే తీరును.

53. ఆపత్తులలోనే మానవునికి స్థైర్యము, ఆత్మవిశ్వాసము, అచంచలదీక్ష, అలవడి, జీవితపరిణామ మేర్పడును! దొమ్మపొగరు దొంగలకును కలదు కాని, ధీరుల ధృతి యుత్తముల కబ్బునట్లే, ఏకాంతముననే, ధీశక్తు లుజ్జ్వలత వహించునట్లే, కష్టములను సహించుచు, సత్కార్యసిద్ధి యొనగూర్చుకొనుటవలననే, సౌశీల్యమేర్పడుట కాస్కారమగును. కావుననే నీ కతిసన్నిహితులవలనే క్లేశములుకల్గి ఖిన్నుని చేయునప్పుడును, కష్టము సార్వజనీనమనియు, కష్టాంతమే సుఖానుభూతి యనియు తెలిసికొమ్ము. నీకును, లోకమునకును శాశ్వతానందకరమగు కార్య పరంపరలోనే, క్రమబద్ధుడవై మెలగుము.

54. ఆత్మసిద్ధికొఱకు నీ జీవితము నంకితము చేతువో, లేక యొరుల భాగ్యము పొందుటకై, నీయాత్మనాశనము కల్పించుకొందువో, నీవే నిశ్చయించుకొమ్ము. ప్రభువులగు బుద్ధుడు, జీససు, శ్రీరాముడు, చన్నమార్గమున నీవునుపోయి యాత్మసిద్ధుడవు కమ్ము. వారలు దైవావేశితులని, నీవు కావని, వెఱవకుము. ప్రతిజీవుని, సువిశ్వాస పరాంతరంగమున, సత్కర్మజ్ఞానలయ హఠయోగీశ్వరులు, ప్రభువులునగు, శ్రీరామ, బుద్ధ, శివ జీసస్సులు సర్వధా సహాయమునకై సన్నద్ధులై సమీపముననే వేచియున్నారనుట ముమ్మాటికిని సత్యముసుమా!

55. విశ్వాస దౌర్బల్య మల్పమానవ లక్షణము! అసురావేశముచే నవిశ్వాస మొదవినప్పు డంతయు, ఆత్మాభిముఖుఁడవై, అత్యంతాత్మశ్రద్ధతో ముందు నకు సాగిపోయితివా, మానవత్వావధి నధిగమింతువు. అనంతవిశ్వ జాగృతి, యఖండతేజము నిన్నావరించును. అప్పుడు ప్రేమానంద పీయూష ధారలచే, పునీతుఁడవగుదువు; కాన నీ వితరుల నధోగతికనుపు పెడత్రోవ నెడసి, యుత్త మాత్మవిశ్వాసబలముచే, నెల్లర యున్నతికై యత్నింపుము.

56. అమావాస్య చీఁకటియేయైనను తెల్లవారక మానదు! దుఃఖ సహిష్ణుత, శుభాశయవిశ్వాసము, చావులోకూడ చావని ప్రేమ, నిత్యాత్మసంతుష్టి, నీ వలవఱచుకొని, లోకసుఖము, స్వసుఖము నొకటిగా తెలిసి, వచ్చిన క్లేశములను, ఆశాభంగములను గణించుట చాలించి, పట్టుదలతో పైకి ప్రాకి పోయెదవా, నిన్నదృష్టశక్తు లావేష్టించి. కృతార్థుని చేయును. ఆ గతార్థులపై యాగ్రహింపక, నీ యశక్తియే కార్యభగ్నతకు కారణమని యెఱిగి, సత్త్వము నాశ్రయింపుము. దుఃఖాగ్నిలో కాఁగి కరగి, కొత్తదనముతో గొఱలినవాఁడే, మేలిమిగుణముల, మెఱుగుబంగారపు, మిక్కుటపు శాంతి కాంతులు, నీకు సహజములై, సర్వానందమును, సంపాదింపగలవు!

57. బహూకృతి నందుకొనుటయే ప్రధానమని పతితలోకము పాటించుచున్నది. నైజమగు నర్హతతో కష్టనిష్ఠురములను క్రమముగ సైరించి తామై తటస్థించిన బహుమానములు పవిత్రములే కాని, పరులను వంచించి పైకొన్నదానిని పెద్ద యనుకొనుట వేలము వెఱ్ఱి కాదా? “ఆరంభింపరు నీచమానవులు” కాని, ప్రజ్ఞానిధులు ప్రారబ్ధము లుజ్జగింపరు కదా! ప్రకృతిరంగములో పరమదయాళువై, ప్రరమప్రభువు ప్రాపంచికులపై జూపు తాల్మికి మేరయే లేకున్నను, కృషిలేని యాడంబర గౌరవమున కఱ్ఱులుజాపు నీచులే, పెక్కురున్నారు.

58. ఆపత్తులు మహాత్ములపాలిటి సంపత్తులు! కాదంబినులలో తటిల్లతలు మెఱు

పడినట్లు, విపత్పరంపరలలో వారి నిసర్గ సామర్థ్యములు బహిర్గతము లగ
చున్నవి. జయింపగల్గుదునని విశ్వసించువానికే, విడువని ప్రయత్నము చే
విజయ మావిష్కృతమగుచున్నది. గాలిపటములు వాయువుల క్రిం
దాఁటి పైపై కెగిరిపోవునట్లే ధృతిగల సజ్జనుఁడే కష్టనష్టముల కనిష్టముజూ పక
నభ్యుదయకృషితో, సత్యాత్మోన్నతి కెగఁబ్రాకును.

59. భగవంతుఁ డెప్పుడును కరుణాళువై లోకాభ్యుదయ పరిణతికే తోడ్పడ
చున్నాఁడు. ప్రకృతిశక్తుల సమక్షములోనికి విజ్ఞానులను తీసికొని పో
చున్నాఁడు. అంతరిక్షములో మేఘమాలల దాటించి చందమామలోని
కుజ శుక్ర గోళములలోనికి, ప్రకృతియు దనయాకృతియైనందున జారు
చున్నాడు. ఇన్నిటి నావరించి తానున్నానని మరల మరల ఘోషించు
చున్నను, మానవునికా నిశ్శబ్దసంకేతము, వేడిలేని వెలుగు, శూన్యము కా
యాకాశము, ఆశాంతమే లేని నివేశము, ఇంచుకయు నర్థమగుటయే లేదా!

60. ప్రకృతి పరిణామములు, సత్కృషిమూలములు, కారణకార్య పరిణద్ధము
కాని, గ్రుడ్డిపోకలు కావు! ఊరక కూర్చున్న నేదియు కాదు! నడుముబిగించి
కర్తవ్యమును యథాశక్తి నెరవేర్చినవాఁడే మానవుఁడు! అన్నియు మనక
నంతరాయము లైనప్పుడును, వేసరక, ఉత్సాహియై, విరివిగ ప్రయత్నించి
విశ్వమును తనవైపు త్రిప్పుకొనగలిగినవాఁడే మనీషి!

61. ఏప్రయత్నమును వృథా కాదు! కొండపైనుండి చూచినప్పు డుపత్యకము
దాటివచ్చితిమని తెలిసికొందుము! కావున కన్నీటివరదలలో తేలుచు, క
కరముతో నవ్వగలవాఁడే ధీరుఁడు! దగ్గరి దురాశా కందర దుష్క్రియా
కందకములలో కాలుపెట్టక, నేకదీక్షతో, కొండచివరికి చేరి, పైకేగు
తెరువును ప్రకటించియు, నిగర్వియై, తోడివారల నంది చేదుకొనువాఁడే
ధీరోదాత్తుఁడు!

62. పాపపంకిలములో పొడుపురుగులుగా పొరాడుచున్న ధన పదవీధరులు, అన్నదమ్ములకు, పొగడినవారికి, గంధిలములవోలె, దుర్గంధిలములగు దురధికారధనముల దోఁచుచు, నిరుపేదలగు యోగ్యులకోటి, చేతులుజాపి నిరీక్షించుచుండ, వారి నుపేక్షించుచుండిరా! పొడుగుచేతుల పంపకముతో మానిపైకెక్కినవారిని, క్రిందద్రోసి, యున్నపండ్లను తిన్నవారై, తమ నాశనముతోపా టధర్మమునకే తాముతోడ్పడుట యేమిపనియని యాలోచించి, పశ్చాత్తాపముతో దుస్స్వార్థములేని సత్కార్మాభ్యుదయమునకై వారు సన్నద్ధులగుదురా? తొందరతో తోలందమునకై గడ్డిదిన్నను, తప్పుడు డబ్బు తిప్పరైయినను. దేవుఁడు క్షమించునేమో! కాని కృతఘ్నతను, ద్రోహహింసల నఖిలాంతరాత్మ సహింపఁడు సుమా!

63. బురదపుర్గులు, పూఁడుపాము లేవీ కఱవలేదేయని పరిహసించు పాపైశ్వర్య మత్తులారా! విఱ్ఱవీగకుఁడు! శ్రీరాముఁడు, శ్రీయుధిష్ఠిరుఁడు, శ్రీమదశోకుఁడు, శ్రీ హర్షవర్ధనుఁడు. శ్రీ విక్రమాదిత్యుఁడు పాలించిన భరతఖండములో, శ్రీ వేదవ్యాస, విద్యారణ్య, సమర్థ రామదాసులు గురుపీఠము నధిష్ఠించిన భారత ధర్మశాలలో, చిరకాలము మీరుండజాలరు! బీద లొకనాడు శాంతితో సత్యఛత్రముక్రింద, విజయ నీరాజనములు పట్టి, సమగ్ర స్వతంత్ర సౌజన్య పూర్ణభారతిని భద్రముగ నిల్పగలరు!—హెచ్చరిక!

64. ఒక్క భరతఖండమే కాక విశ్వమంతయునిండిన మానవజాతి హృదయ మొకటే! రాత్రిలోని యుడుగణములట్లు, మేధావంతుల బుద్ధిబలములు, విభిన్నజ్యోతులు ననేకములు కావచ్చును, కాని హృదయ మహాస్కరుని వెలుఁగువలె నొక్కటియె! ఆహృదయ మఖండ ప్రేమానుబంధ సముజ్జ్వలమయ్యెనా ప్రకృతితెరలో దాగి మనల నాడించు నీశ్వరుఁడు వెలికి రాగలఁడు. అప్పుడు భూతలస్వర్గము ప్రత్యక్షమైనట్లే!

65. అఖండప్రేమ పాథోరాశిలోనే, యానందామృత కలశము సుజనుఁడై

మానవుఁడు ధన్వంత్రిగా తనచేతులతోపట్టి చూపుచున్నాఁడు. అట్టివా
మహాత్ములగుట, ప్రేమ, స్వార్థమష్టము, ఖండమును కానేరదు. విశ్
మానవకోటి రూపమున ప్రేమ ప్రకృతిమయుఁ డఖిల పాలనానురక్తుఁడై
యున్నందున, నీ యిరుగుపొరుగువారి కొనరించిన యవ్యాజోపకృతి, య
పరమాత్మునకే ముట్టుటవలన తుదకు సుఖించునది నీయాత్మయే. ఒరుల
హాని యేతీరున జేసినను తుదకు ఘాతపడునదియు నీయాత్మయే !

66. కాబట్టి సహజవైవిధ్య విరోధకారియగు, మిథ్యాడంబర వ్యావహారిక జగ
పైననే, దృష్టిని కేంద్రీకరించి, విశ్వైక్య, విజ్ఞానమయ, ప్రేమసుధ నోల
బోసికొనకుము ! మాఱుకోరు మమత మాని, ప్రేమశక్తిచేతనే, విశ్వవ్యాప
రము ప్రవర్తిత మగుచున్నదను యథార్థతను గుర్తింపుము ! దయా సా
భూతులు, ప్రేమలో నిమిడియే యున్నవి. శుద్ధప్రేమ యధికమగు కొ
దివి, పరమప్రభుని యఖండసాన్నిధ్యము, మనలో నగ్గలమగుచున్నదిసుమ

67. ఆత్మవత్సర్వభూతాని యని పెద్దలందురు ! కాన ప్రేమ కృత్రిమము, ఘన
కవలంబించునది కాక, మానుష్యత కావశ్యకమై, కాయమునకు, త్వక్కు
వలె యుండనే యున్నదగుటచే, సంసారచక్రము ప్రవర్తితమగుచున్నది
పరమప్రభుఁడు ప్రకృతికి నీకు భిన్నుఁడుగాలేక నీయందే యుండుటచే
నీవు ప్రేమించినవారికై తాపత్రయ పడుచున్నావు ! ప్రభువును గుడిలో
నీ వుంచినావే కాని, ఆతఁడుమాత్రము, నిజముగా నీలోపల, నీ వెలుప
నిండియున్నాఁడు !

ప్రేమ నానాదశల నలరారుచున్నది. పురుషప్రేమ విజయకారణమం
లపైకెత్తి పుష్పవికసనము ననుసరింప, స్త్రీ ప్రేమ బాధాసహిష్ణుతో
నమ్రమై, ఫలోత్పత్తివల్లీ వృత్తి ననుకరించును. ఒక చిరునవ్వో, ఒ
మంచిమాటయో, ఒక కనికరపుచూపో, ఒక ప్రోత్సాహభంగిమమో, ఒ
మంజుల లేఖయో, ఒకమధురాపాంగమో, ఒక కైదండయో, ఒక భు

స్పర్శయో, ఒక యాలింగనమో, ఒక యప్రయత్న చుంబనమో, ఒక
యకలంక ముఖశైఖరియో, స్త్రీత్వమును మాయనీని యొకనడకయో, ఏదో
యొకటివిగా ప్రకటితమగుచున్నది, ప్రేమ! తోడివారల గోడూడునట్లు
సదయహృదయతను, క్రియాత్మకముగ నిరంతరముగా, సహజముగా
దాల్చినవాఁడే ధన్యజీవి!

69. మైత్రి, దయ, పరోపకారనిరతి, వలసినచో స్వార్థోపేక్ష, తలిదండ్రుల
యెడ విధేయత, నాతిచరామి యని యగ్నిసాక్షిగ నుడివినదానిని భార్య
యెడ నాచరణలో నుంచుకొనుట, ప్రతిఫల వాంఛారహితమగు వాత్సల్యమ
కష్టసహిష్ణుతతో కడవరకు నిల్చు కారుణ్య సౌశీల్యమే, ప్రేమ! మానవతకు
శిఖరి, పావనతకు పరమావధి, నిర్వంచక సౌజన్యప్రేమయే! సత్యప్రేమకు
చావులేనేలేదు! అది యనంతమై, లౌకిక పారలౌకిక సౌఖ్యమునకు బునా
యగుటచే, నిజముగా నమూల్యమే!

70. ఆప్రేమ నిబంధనబంధమే కుటుంబజీవనము! మనవారికి మనము సేవచేయ
టకు ప్రేమయే మూలము! పరస్పర సుఖప్రీతులు కారణాంతరములే కా
సహిష్ణుతయే సహజధర్మ మాప్రేమకు! తల్లిపిల్లలలో, విహగ భూచర
చర జీవవర్గములలో, దేనిలోనైన, నీప్రేమ నీశ్వరుఁడే నించి, త
తాను వలపించుకొనుచుండుట, నిత్యదృష్టమగు, నితాంత వైచిత్ర్యము!

71. నాయిల్లు, నామగఁడు, నాభార్య, నాపిల్లలు, నాయూరు, నాదేశ
నాభాష యనిపించునది యెల్లయుప్రేమయే! నా యనదగినవారికి ద్రోహ
తలపెట్టుటయే దుస్స్వార్థము! తాను, తనవారు, పరులు, బాధకు పా
పనియట్లు, సామరస్యముతో, జీవింపగల్గుటే సుస్వార్థము! సుస్వార్థ
మేరల నతిక్రమించి, యనంత విశ్వసౌఖ్య స్పందనమున, తాను నొక య
శమై, లీనమగుటయు, ప్రేమాతర్కమే!

72. వైవాహికము, సౌదర్యము, ఉత్తమ జనీనము నగు ప్రేమ, మ
సహజముగనేయున్నది! దురాశాఖడ్గమే సున్నితమగు, ప్రేమపా
తెగగొట్టుచున్నది! తనయందు బద్ధమగు భావనావేశము, పరాపజ
దుఃఖభాజనమునై, లోభమోహములై, యసంతుష్టిచే క్రోధమాత్సర
యల్పజయముచే మదమై, సుస్వార్థకామమును, దుష్కామముగ
మైచుచున్నది! తుదకు దురాశను సాధించినను, తా నేకాకియగు
నాజయము శ్మశానసౌఖ్యమేయై, తనకు, తనలోని ప్రభువు దూ
చున్నాఁడు.

73. ప్రతిమానవుఁడు, విశ్వాంశమేయగుట, విశ్వము జీవకోటిఖండముల
మండలాకృతియే యగుట, పొరుగువాత్తు కుమరక పొక్కు భా
పాపభూయిష్ఠమగు దుఃఖమేయని, తుదినే, దుర్మనస్వి యొఱుఁగగ
పరులనుండి బలాత్కరించిన బంగారమే ప్రధానమను దుర్నీతిజీవన
వొకవాడు దుశ్చరమేయగును! పదిమందికలిసి జచ్చుటయు పండు
పరస్పరాశ్రయ జీవనమే, సుజీవనము! సహజముగా, సాంఘి
అక్షితమగు, మానవజాతి శఖండప్రేమరసే యవలంబనీయము!

74. మానవజాతి యున్నంతవరకు, స్వ, పర, పరమార్థముల మూడు
యున్నవి! అవి సుఖసామరస్య సుహాసితములా? లేక హింసాత్మక
దుర్వాసితములా! యను విచక్షణమొక్కటే కావలసినది! మాఘమ
మల్లెలు సొగసులు గుల్కును! కాని, మల్లెల జీవితములు పూర్ణవిక
లైనట్లే, మానవునిజీవిత మల్పకాలమే యైనను ప్రేమచే నది పూర్ణవిక
కాగలదు!

75. ఒడికాన ప్రేమచేర్చిన సౌశీల్యమే, మానవున కావశ్యకము, గాని, య
వాల్లుల చేర్చికూర్చి, యనర్థముల, విచిత్రముగ, చిత్రించు నేర్పు
విద్య, యంత యావశ్యకము కాదందురు, వేత్తలు! భారతదేశమున

పరంపరాప్రాప్తములగు వేదములు, స్మృతులు, కథలు, తత్త్వములు, తెలివి ఊఁతపట్టులుగనుండెనే కాని, విద్యాశాలలు సాంకేతిక శాస్త్రాభ్యాసమునకే యేర్పడినవి! ఇప్పుడో భోగవాంఛలబెంచు పాఠశాలలే కాని, సౌశీల్యమునకు దోహదమిచ్చు గురుకులములు మృగ్యములైనవి! మానవాత్మను మానవ్యముగ మార్చునది దుశ్శీలవిద్యయా? సౌశీల్య వివేకమా!

76. మిత్రద్రోహమునకు బాల్యపునిద్ర, కొలఁకులలో, పక్షుల రెక్కలలో, పూలరేకులలో, మృగముల పసువులలో, పైరులు పెరుగు తీరులలో పరగు సృష్టిని పరిశీలించుకొనునదియగు, సహజధీ సౌశీల్యమునైపు వ్యాప్తి యత్నింపుడు! పరహాని కుపకరించుచు, నధికారము ప్రక్కకే మొం విద్యావైచ్యమునకు తిలాంజలి నొసంగుడు! యథార్థజీవనము సాగనిం (చచ్చినను శాంతిగలదు); ఉండి యొరులకు పెట్టని వట్టిబ్రతుకులకన్న మం కుండియు నొకనాఁడైన నతిథిలో సగబాలు పంచుకొన్న జన్మమల్పకాలమైనను సార్థకమే!

77. సత్యప్రేమకు క్షాంతికి. సౌజన్యమునకు చావులేనట్లే, సత్యమునకును మృతి లేదు! యుగములు తిరిగిపోయినను, కొండలు పిండియైనను, తారలు తీరిపోయినను, ప్రపంచ నగరములన్నియు పాడుపడినను సత్యము మారదు; మాయము కాదు! సత్యమే ఆచరణలో కరణత్రయము నంటినచో ఆరోగ్యము! సత్యారోగ్య సుజీవితములకు సన్నిహితుల మగుదుముగాక!

78, 1 మంచితనము, 2 నిష్కల్మషచిత్తము, 3 ప్రకృతిసాహచర్యము, 4 శాంతహృదయము; 5 ఉపకారపరత, 6 విధ్యుక్త ధర్మనిర్వహణపూర్వక నిత్యసంతుష్టి, 7 సౌజన్య సామరస్యముల కిక్కువయగు సాంఘికజీవితము, 8 అభ్యుదయకృషికి సన్నద్ధమగు కాయము, నను నెన్మిదియు నష్టకష్టముల నిర్మూలించును. ఆవియ సౌశీల్యాంగకములు! ప్రేమికుల కవియ యనల్ప కల్పాశ్రయములు! దేవునిసన్నిధికి తేలికగ గొంపోవు రాచబాటలు!

79. పనిచేయకుండ పైడిని పట్టవలయునను పాపపుటాశను వదలి కలుషపంథలో, కనరానిపదవుల కామించుటను త్యజించి, నిత్య సంతుష్టితో నీ కర్తవ్యము నెరవేర్పుము! ఒరులే నీకైనట్లుగా నెనరుగల్గి, నీతిని వెలయింపుము! అనవసరపు మాటలాడినకొలది మారుసేతలెచ్చును, మరియు పరభావముల వరంబడి నిలువయు తగ్గును. కాన, వలసినంతయే పలుకుట నేర్చుకొమ్ము! సోమరివి కాక, పరుల పాపములను విస్మరించుచు, పరోపకృతిని స్మరించుచు యొరుల కూరక నీగోడు వెల్లడింపక, మితభాషివి, స్వపరహితకారివి, సకాల కార్యప్రవర్తివి కమ్ము!

0. పరమప్రభువు సృష్టించి పెంచుచు, దునుముచున్న యీప్రపంచమున కొలఁది గానిది, అణుమాత్రమేని లేదు సుమా! ఇసుకరేణువుల సంకలనాట్టహాసమే కొండరూపైనట్లు, కనుమూతలకు లెక్కింపఁబడియగు క్షణములే, యనంతరాసులుగ తరలిపోయి, యుగము లనిపించుకొన్నట్లే, చిన్నచిన్న సంఘటనల ఘట్టముల కూడలియే జీవితముగా సాగి, లయకాలసముద్రములో లీనమగుచున్నది! ఒక్కొకసారియు నొకపనియే యోపికతో నొనర్పుము! అకస్మాత్తు, అదృష్ట మప్రయత్న మనునది విశ్వములో లేవు, కావుననే; ఎవరో ఎప్పుడో తలఁచినదో, చేసినదో, మనము సుప్రయత్నములచే పూరించుచుంటిమనుట, తెలిసి, గడియూడ్చుకొనుట మొదలుగా, చక్కగా మనమే సవరించుకొందము గాక!

1. పలుకురాయిలోవలె మాఱుమ్రోగి, సమసిపోక, నీ వాడు ప్రతిమాటయు నన్నిటి నావరించియున్న యాకాశములో, స్థిరముగ ముద్రితమై చిత్రగుప్తుని పుటలలోనికి చేరుచున్నది! వెనకముందు లాలోచించి సరసవాణి సరసన నీ యెలుంగును సవరించుకొననిచో పల్కులు విషాశుగములు, సర్పములు, కాగలవు! ఎదుటివారి గుణక్రియాలేశమేని నుడువు పల్కు లమృతపు సోగలై, యాపదల నార్పగలవు! పలుకు లాడ శబ్దస్ఫోటక ప్రకృతి శక్తికి ఆసనము అనుట మఱువక, వర్ణదేవతలకు ప్రీతిగా, వాక్రువ్వుము!

82. కాంచనమునకన్న విలువైనది లేదనుకొందుము! కాని మానము, కనకమునకన్న ఘనమైనది! మానమునకన్న ప్రాణము మధురాతిమధురమైనది! కాని ప్రాణమునకన్న నీ చేతలన్నిటికి భూతములు మాత్రలేని మారుసేతల పక్వమొనరించు కాలమే, బహుళ మహామూల్యమైనది సుమా!

83. సమలలో సమన్వయపఱచుకొను, నా జీవితములు, నిమిషములట్లు. శీఘ్రముగ చెదరిపోవుచున్నవే కాని, పోయినవే యజ్ఞాతమార్గమున మాసిపోయునో, వెనుదిరిగి యొక్కటియు రాలేదు! అందరిని దిగ్భ్రమింగుచు, అవ్యాహతము ననంతగమనమునగు, కాలమున కావంతయు, విశ్రాంతి లేదు కదా! ఈదిన మాదినమని నీవు చేయవలసినపనిని నిల్పియుంచితివా, నీవే, కాలమున కెరయౌదువు! కాలమే క్షణరూపమున, నెప్పుడో, దేశార్థవస్తువుల నైక్యత కల్పించునది! కాన జాగ్రత్త!

84. సద్యఃపాతములోనే, విద్యుచ్ఛక్తి యుదయించునది కాని క్రిందపడి పారిపోయిన నీళ్ళలో ప్రయోజనముపుట్టదు! జంకితివా, ఘోర లహోరాత్రములై, యెగిరిపోవును! వేచియుంటివా, నిన్నే కాలము, గజేంద్రుని పాదములను మకరివలె పట్టి లోనికీడ్చుకొనును! దుఃఖించితివా, నీ యునికిని కాలవ్యాఘ్రము గోళ్ళచే చితికిపోగలదు! కాన జాగ్రత్త!

85. భీరువుగాక, ఆలసింపక, ఆరాటమున కవకాశమివ్వక, వెనుదిరుగని యనంత కాలగతితో, నీవు నవిశ్రాంతుడవై, యధ్యైకకర్మలలో నుద్యుక్తుడవై, సాగిపొమ్ము! ప్రతిఘడియయు, నీ ఘనకీర్తి కాలవాలమగును! కాలమే ప్రకృతి పురుషుల నాటకశాలలోని వెలుగు కాన, స్థితిశూన్యాపర కాళరాత్రి రాకముందే, కాలజ్యోతి యస్తమింపకముందే, ప్రబుద్ధుడవు కమ్ము! లేక పరబ్రహ్మమునందు, నవ్యయామనస్కయోగివి కమ్ము! జాగ్రత్త!

86. పాంచభౌతిక ప్రకృతికి, వ్యక్తిభావన లంటగట్టుటకన్న నాకేమియు కర్తవ్యమే లేదని. నవ్యయువక శుభక్రియాశయ శూన్యత కిరవుగాకుము!

నీవు చేయఁదగినది యల్పమేయగుఁగాక, నిండుమనస
నిర్వహించి, యఖండమగు నవ్వలికేగుము! సహస
ములతో, సహస్రకోటి యుగధారియగు నమేయు
లేవనెత్త జూచుచున్నాఁడు! నీ వతనిపై చూపునిక్కి
చితివా, నీ సన్నపనినే యసామాన్యముగ మార్చి,
నిగా జేయగలఁడు.

87. పడినకష్టముల పాటించుకొనక, శూన్యతను సృష్టి
కన్నెత్తి చూచుచు వేసరక, నీ కబ్బినంత సత్త్వ
వీడని యుత్సాహముతో, నిశ్చలమగు నిశ్చితము
మహోత్తమ మానుష్యతతో, నుడుగక సాగిపోవ
పెంపలకపనే, పక్షులగీతములు నింగిని నిండించున
బహూకృతి, తన్మధురస్మృతియే యనుకొమ్ము.

88. పరస్పరనిందలతో, పవిత్రజీవితమును పంకిలమొన
కాసించి, కలుగు నసంతృప్తితో కుటుంబ కల
కామింపకుము. రేబవళ్ల శీతోష్ణతలను సేవగించుక
వకుము. అవకాశములను, సునిశిత వివేకముతో,
నందుకొంటివా, ఈశ్వరుఁడు నీ కమితసంపదల న

89. నీవు కట్టగల్గినదే, నీజీవితసౌధము! మంటితోనా,
యని తర్కించుచు మిన్నకుండకుము! ఎండవానల
తూలించునది, యింటిభద్రతయే కాని యింటి
పరమప్రభుని యొక్క విడిదినుండి మఱొక్కవిడి
విశ్వవిభుని వీక్షణములలో నీయొనర్చిన కృతిలోని
కాని (రాళ్ళను మన్నెయయిన) రత్నముల, వర
ముఖ్యము కాదు.

90. అందరియాత్మ లాపరమాత్మలోనివే! ఆయా యాత్మల విజ్ఞానవ్యాప్తు లాయగాధ సూత్రాత్మాంబురాశిలోని తరంగములే! అన్ని విప్లవ కాంత్రులు, నన్ని భూకంపములు, నన్ని యదృశ్యములగుచున్న పృథ్వీఖండము, లవినాశియై అనాద్యంత మూలమూర్తియగు, నతని యుచ్ఛ్వాస నిశ్వాసములే! మహామహిములై వెలసిన యవతారపురుషులందరు, నా యఖండాత్మలోని, నిజయోగ్యతానుసారి ఖండాంశములే! కాన, నవతరణోత్తరణముల యర్థము నందుకొమ్మ!

91. మనము నమ్మినను, నమ్మకపోయినను, ప్రకృతి పరిధానమును ధరించి, యహోరాత్రములకేఁడు, తనయొడిలో, మనలను లాలించుచునేయున్నాఁడు. ఆ యపరిమితార్థ పరమాంభోరాశిలోని, నీల శ్యామల జీవవీచికల కల్లోలములు, కలఁగక, నానందతీరము నొరయుచునే యున్నవి! అసంఖ్యాక జీవలోక నౌకాసహస్రములు, సహస్రముఖముల, నుపరిభాగ సుశ్వేత నిశ్శబ్ద నిబిడాంబరము దాకుచు, తేలిపోవుచునే యున్నవి! ప్రభుని త్రసరేణు పరిమాణముకూడ పోల్చిచూచిన, లేని, యీ యల్పభూవలయమున, తన గెలుపు బావుటాను పైకెత్తి పట్టుటకు, మానవుఁ డార్భటించుటచూచి, యా యనంతావకాశమయుఁ డేమని నవ్వుకొనుచున్నాఁడో!

92. అల్పావకాశ, దినదినాయుక్షీణ క్లిష్టుఁడగు మానవుఁడు సుస్వార్థాత్మాభిముఖుఁ డెప్పుడగునో, అప్పుడే విశ్వవిభుని దివ్యానతు దిఁగినవాఁ డగును! ఆత్మాభిముఖుఁడైన వాని కన్యాయప్రసక్తి యలవడదు! ఆత్మోద్ధరణ కనుకూలించు నాత్మహితావలోకనమే, యమరును! ఆత్మార్తిని బోవడంచు నదే సత్ప్రార్థనము!

93. సచ్చిదానందమే, సత్య సుందర శివ స్వరూపమగుట మానవమతి నత్యుచ్చ సత్యసుందర శివస్థాయికి జేర్చునదే మతము! కావ మతమన్న దైవమందిరములు, సర్వసామ్యాసములు, నామచిహ్నములు మాత్రమే కావు! మతి

నుత్తమానందనిష్ఠిలో నుండు చిత్రములు, గ్రంథములు, గీతములు
సాధుసజ్జనాచరణలు, నన్నియును మతమే! మానవ పశు
జీవకోటిని, సమస్తానల్పాల్ప వస్తువర్గమును, జేయేల, యావద్వి
శ్వైక ధామమని, యరసి, తదనుకూల, సుజీవనవృత్తి నాలంబిం
ప్రేమభావమున, నహర్నిశ క్రియాసమర్పణ తన్మయతతో,
వాని, ప్రార్థనమే, సకలమత సమ్మతమగు సత్ప్రార్థనము!

94. బలవంతునికే జయము, వేగగామికే గమ్యస్థాన గమనము, నా
యాత్మ సామరస్యము లభ్యమౌనట్లే తప్పటడుగులు వేయుచున్న
తునియందు భక్తిశ్రద్ధలు కలవానికే పరమార్థము దొరకును!
మన ప్రేమభక్తులగు కవులే ఋషులుగను, పవిత్ర సందేశములే
గ్రంథములుగను, వేదాంతులే జనోపాధ్యాయతండముగ
ప్రేమయు, స్వపర సుఖకారి కృషియు, నిర్వంచన ప్రవృత్తిం
సూత్రములుగ నుండగలవు! శ్రీ జీసస్ ప్రభువును, శ్రీ అరవిం
నట్టి దైవరాజ్యమునే సూచించిరి!

95. హృత్పూర్వకము, నాత్మాంతర్నిర్గతమునగు, భావాతురతయే,
వృత్తి! దానిచే నాత్మపంకజముపై, పరమాత్ముని యనంత స
శము ప్రసరించును! త్విషాంపతిచెంగట విషచ్ఛాయలే కాదు,
చీకటియు నిల్వజాలదు! ఆప్రభాత మాశ్రయించినవారిని చి
క్లేశాంధకారములు గ్రసింపజాలవు!

96. పరమాత్ముఁడు, పరంజ్యోతి, పరాత్పరుఁడు సర్వవ్యాపక గ
మయుఁడై, సత్య శివ సుందరాకృతియై యున్నాఁడు; కావు
యతనికి పరిమితివిధించు టల్పవివేకమే! సకలజీవులు నాతని క
మన యంగములన్నియు, నతని కంగములేయగుట మన బలమం
బలమే కాదా!

97. భూతకోటి, జీవకోటి, ప్రాణము, ఆత్మయు అతనిలోనే యావిర్భవించుచున్నవి. అనాదిగా సత్యముగను ఆ సత్యము లేదను రేపును సత్యమే. సత్యము శాశ్వతమైనది. ఆ సత్య సత్తే తుమ్మెదలలో, కలవింకములలో ఖడ్గాది మృగములలో, మానవునిలో, తక్కు తారకలలో ప్రవాహరూపమున, నన్నిటను పాలించుచునేయున్నది.

98. ఆ సత్యసత్తు సాన్నిధ్యముననే, సర్వమహిమలు సాగుచున్నవి. ఆయా వేళలలో, నాత్మరక్షణములలో, నవతారపురుషులలో, నాపద్వినివారణములలో, అధర్మక్షయావసర ప్రళయములలో, నాసత్తు, యకస్మాత్తుగ విజృంభించి, యంతర్హితమగుటయే మహిమ! ఆమహిమ సజ్జనులగు నాత్మవేదులకే, స్థూలాపరోక్షముగా స్ఫుటమగుచుండును. అఖండ చిత్సత్తకృతియగు, నిజాపరోక్షానుభూతి, యోపికకు సులభసాధ్యము.

99. అన్నిట నాత్మవంచన లేనివాఁడే యనఘుఁడు. నరుఁడు నశ్వరమగు తనువునకై నాయకత్వ మభిలషించి, సర్వజనులకు సమమగు, నాత్మయందు వంచనకు వంగినప్పుడే పాప ముదయించును. యథార్థవాది యాత్మవంచనకు యత్నింపఁడు కాని నారుష్యమునకు పాల్పడును. ఒరులయెడ సుముఖత కొఱవడనిచో నాత్మాభిముఖములగు, నన్ని సద్వృత్తులును పవిత్రములే!

100. పరములేమ ; భౌతికసుఖమే లక్ష్యమని, నోవ్వని నాలుక, నుడువుచునే యుండును కాని యంతరాత్మ సర్వజీవులలో సత్యపరమునే సంస్మరించుచున్నది. విశ్వాసము, సత్యపరములో. వెలయింపని మానవుఁడే లేడు! యథార్థవిశ్వాసము, యథాశక్తిని లోపము కలిగియుండియు, కార్యనిమిత్తము కప్పిపుచ్చుటయే వ్యావహారిక మిథ్యా జగత్తున కుపాధియగుచున్నది! కప్పుటచే, తనయాత్మయే కనుమఱుఁగై, సర్వమును తుదకు శూన్యమగుచున్నది.

101. సత్య సిద్ధాంతము లన్నియు, త్రికాలాబాధ్యములై, హింసాదూరములై, యాత్మనుండియే యావిర్భవించుచున్నవి. అది యట్లగుట, నేవ్యక్తినైనను ఆత్మహితుఁడో తద్వ్యతిరేకియో కాకతప్పదు! అన్యాయభోగము లభిలషింతువా, ఆత్మసేవ యబ్బనేరదు! అఖండసత్యము నాశ్రయింతువా, మొదలకు లేని భోగములు నీకు కలుగనేరవు కాని, యనంత శాంతి సామరస్య సుఖము సిద్ధించి, యుత్తమ మానవత కారోహింతువు.

102. ఏభావముతో నున్నను, 'అహం,' నిలిచియే యుండుట మానవ జీవితము! ప్రేమతోడి, యహం సత్త యొకటే, సాత్త్వికమై, సార్థకమైనది. అనంత విశ్వప్రేరణముచే ననేకులు, కళత్ర పుత్ర బంధుమిత్రాది రూపముల నిన్నలరింప, శత్రువులు కృత్రిమ సంత్రాస తంత్రములచే, వంతగూర్తురు. నారును నీరును కొంతకాలమున కంతరింప సంతత జీవాంతర్యామియగు, నవంతుఁడే యంత్యమున శరణ్యుఁడగును.

03. మానవ జీవితమానములలోని శైశవ యౌవన దశాది భేదములన్నియు, కాలాగ్నియగు సవితృమండలమునుండి భగవానుఁడు క్రిందికిజార్చిన దారపు పేకలు! వానిని, నేసి, వలయు కష్ట సుఖ వస్త్రములను దాల్చి, ముందున కన్వేషించుటయ కాక, పైకి నాలోకించితిమేని ప్రభుసన్నిధి, మనకు ప్రాప్తించును. ప్రభువు ప్రకాశము మార్గమును జూప పరమార్థముకొఱకై పయనింతుము! అఖండ జ్ఞానాకాశ భానుభానువు లనంతావకాశములో నావరించియుండ, అంత్యమువరకు నడచిపోయినను మానవజీవిత మొక యల్పాల్పఘడియలో ముగిసి, సత్త్వప్రధాన మయ్యోనేని, పరమాత్ముని యొడిలోనే, పండి పడును.

104. ప్రతిజీవికి, ఫలవంతమగు నొకశక్తి, యొకకళ, యొకవిభూతి, ప్రభు డిచ్చియే యున్నాఁడు, అది యాత్మారాములు, కష్టసహిష్ణువులు, నిత్య సంతోషులునగు సత్పురుషుల సాహచర్యములో దోహదమంది పక్వమగును.

ప్రాణేంద్రియములుకూడా ప్రభునిసొత్తే యగుటచే, మంచితనముతో మనగల్గు చున్నాము! స్వీయ కలహాకంటకితమైన సామ్రాజ్యము చీలిపోవునట్లే, చీలిన సంసారములు చెడిపోవునట్లే. విర్వాంతరాత్ముని విశుద్ధపాలన కంకితుల ముగా నుండవలసిన మానవులకు, పరస్పరాక్రోశావేశ క్రోధ పరవశుల మైతిమా, నశింతుము!

105. అవశ్యకముగ, మనము ప్రభువును మనఃపూర్వక మాత్మానందాను భూతితో, ప్రేమించి, యతని ప్రేరణము నాజ్ఞగా గ్రహించి నడచుకొనుట ధర్మము! మానవు లసురులవలె దుస్స్వార్థులును, దేవతలవలె నిస్స్వార్థ లును గాక, సుస్వార్థపరులగుటచే, నిర్వ్యాజ సత్క్రియాపరంపరయే, నిత్యవిధియై యున్నది! బుద్ధునివలెనే, ప్రాప్తముదితులై, పరమార్థమున, స్వార్థలాభమందుచు, చక్కని మానుషతతో ప్రవర్తించిననాడే, దైవ సామ్రాజ్యము సిద్ధించును! అమానుష హింసాక్రియలనువీడి, అతి ధర్మోప కృతులకై స్వాత్మశక్తులను వెచ్చించుట యుడిగి, ఆ ప్రకృతి పరమాత్మల యడుగుజాడలలో మానవకోటి యనంత శుభానందస్థితి, స్థిరత నందుకొను గాత!

106. ఒకానొకనాడు, ప్రళయావసానమున, ప్రభువు జీసస్సు పరమునితో కూడివచ్చి, భక్తుల నుద్ధరింతుననుటలో, మనతో పరమాత్ముడు సాక్షిగ నున్నాడను నిజము, తెల్లముగుచున్నది! శివ, వశిష్ఠ, వ్యాస, బుద్ధ ప్రముఖ లవతారు లందరును, పరముని మనసార ప్రేమించువారొకరిద్దరుండినను వారి యాత్మలలో ప్రత్యక్షముగ నుందురు' మనసార ప్రేమించి, సద్వృత్తి నవలంబించి, పరమునియందు విశ్వాసము దృఢముగనుంచుటయే, మానవుని విధి! తక్కినది సర్వకర్తయగు భగవానుడే, సత్సంఘ ముఖమున నిర్వ హించును!

107. వసిష్ఠాదేశముచే, విశ్వామిత్రుని బుద్ధిబలముచే, రామరాజ్యము సుప్రతిష్ఠిత

మైనట్లే, చాణక్యుని రాజ్యాంగవిశిష్టతచే చంద్రగుప్తాశోకుల, దుర్నీతిదూర ధర్మసామ్రాజ్యములు ప్రవర్తమానములయ్యెను! దుర్వ్యసనా రాహిత్యము, ధర్మరక్షణము, నిశ్చయ సత్య తత్త్వజ్ఞానము ప్రధానముగ పాటించిన శ్రీ విద్యారణ్య మాధవాచార్యులచే, హక్క రాయాదుల పాలనము పొంగులువారినది! అఖిల ప్రజాసముదయ సౌఖ్య సామరస్యావే యభినందనీయమన్న శ్రీ సమర్థ రామదాసు పథములో మహారాష్ట్ర సంయుక్త రాజ్యవ్యవస్థ సాగిపోయినది! ధర్మరక్షణము, నేకలక్ష్య నిశ్చితజ్ఞానమును లేందువనే, యవి కొంత కాలమే నిల్చి, కుంఠితములైపోయినవి!

109. విఖ్యాత తాత్త్వికుల వివిధాశయములు నాయనుభూతిలో సార్థములై మీ దాసములోని వచనపుష్పములై పరిమళించినవి! ఆయా తోటమాలురకంజలులెత్తితిని! యుగయుగములనుండి యానందానుభూతిని ఫలోన్ముఖముగా నొసగించిన యర్థము లాస్వాదనీయములే! శ్రీ మాధవ విద్యారణ్యకృత జీవన్ముక్తి వివేకము నాకవగించినటు లాధునికుల కన్వయించుటకై నాల్గేసి వాక్యము లొక్కొక్క పేరా (వచనఖండము)గా, నల్లిన, యీ యథార్థసుమమాల, పంపాతీర చక్రతీర్థ కోదండరాములకు వైజయంతివలెనే, ప్రియతమ మగుగాత!

తా:—(1) సర్వమునకు మనాది, యొకండగు భగవంతుండొక్కండేయనియు (2) ప్రకృతి మహత్త్వాహంకార పంచభూతాఖ్య నవ తత్త్వాత్మక బ్రహ్మాండమే, భగవదాకార పరిణతమగుటచే, పంచతన్మాత్ర దశేంద్రియములకూడికతో, పిండాండములో ప్రతిబింబించి, జీవదేహాకృతి దాల్చెననియు (3) విగ్రహారాధన మొదలు విశ్వాంతరాత్మధ్యానముదాక, తన వారిని తన్ను, సాపటూపగా దీన దరిద్ర పోషణమువరకు యథార్థధర్మములేయనియు (4) పరోపకృతిమొట్టో విస్వార్థము నటులే సాంసారికవ్యక్తుల కవలంబనీయము కాదనియు (5) సత్త్వరజస్తామసకాములకు వృత్తి క్రియ లన్నియు,

నివృత్తికే దారితీయుననియు (6) విశ్వజీవుల పరస్పర శుద్ధ ప్రేమానుబంధములో, భగవల్లీల యిమిడియుండుటచే, నన్ని యానందములు భగవన్మయములేయని యెఱింగి, సుఖింపగలవాఁడే ధన్యజీవియనియు (7) నాత్మవంచన లేనివేవియును నింద్యములు కావనియు, (8) నిజాత్మ వంచనయే యఘమనియు (9) దుర్మనోవాసనాక్షయ మెనసిన, నిశ్చిత సత్యాత్మజ్ఞానముతోడి, భగవంతుని యందలి యచంచలవిశ్వాసమే, జీవునకు పరమముఖ్యమనియు, గృతికర్త యభిమతము]

ఓం తత్ సత్

శ్రీరస్తు

పంపాభారతము — ఆదిప

ద్వితీయ ఖండము

గేయ భూమిక

నాంది:—

సర్వము బ్రహ్మమయంబని
యుర్వినిగల భూతజాల ముల్లసితగతిఁ
బర్వుచు దడవుఁ దేని, న
ఖర్వంబది శాంతి సుషమకై యర్థింతుఁ

"దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుష్యులోయీ !—
సౌఖ్యమంటే సమత కాదోయ్; స్వపరభాగ్యమె సౌఖ్యమోయ్

కవితాంతరంగము

చూపుల నిప్పుల జాలముల గ్రక్కుచు
ప్రాపుగల్గు భూస్వాముల మాపఁగ
కోట్లగొంతుకల, కూడును నింపఁగ
పీడపుర్వులను పృథ్వికి బాపఁగ
వికలాంగుల కొక వెల్తురు జేపఁగ
మరోప్రపంచం — మరొక్క లోకం !
తెరువుతీరముల దరలితిమంచున,
ప్రఖరోచ్ఛ్వాసఁపు బ్రస్థానంబున,
శిఖిశిఖలంటుచు జేరఁగ రమ్మని
కవు తెలుగెత్తిరి — కలియఁగరా ! కవితా ! క:
నిద్రలేప కీయొద్దడి చీఁకటినే,
ముద్రవేసె వార్థక్యము నీ యెదపై,

పాడుదువే తడియారదు గొంతెత్తి!
యాడుదువే తరితావుల తీపొత్తి!
నెత్తుటికాల్వల హత్తుకొనకయే
కనిష్ఠసౌఖ్యం, గని యందరు మను,
మనుష్యలోకం — మరో ప్రపంచము!
చల్లని సుధలను వెల్లు జల్లుదువె?
కవితను నేస్తై, నవపిత వీవై,
వాలు దెమ్మెరల సోలుచు గాలెదవే! తేలెదవే! 2

తకథిం, థిమిథిం, తథిగిణ తోం
ప్రణయినీ తనురక్తుఁడై। గణములందు విరక్తుఁడై,
ప్రకృతిభావ వివశుఁడౌ। పరమశివునీ తాండవం।
స్వరతి కెందును మూలుఁడౌ।। తరుణేందుమౌళీ తాండవం।
పరమభక్తిని బాడుచూ। సురలు దైత్యులు సోలిరా।
లెమ్ము లెమ్మిక గవితరో। వయసుతో పనిలేదిటఁ
తకథిం థిమిథిం తథిగిణితోం। తథిగిణితోం॥ 3

పరాసు విప్లవము

భారతక్షేత్రము పారదాస్యమున కూరుకు గొనుచుండా
పాడుభోగముల పారతంత్ర్యముల పరాసు దేశము
పాపము పండింది — పాపము పండింది! 4

ఉరుములు మెరుపులు కటిక మొయిళ్లఁ దటంగనివానలు
విప్లవధారా సంప్లుతిమాలలు తెల్లులద్రుళ్లీ విరిసినవి!
హాలాహలంబుల రుధిర కుల్యలును
నురవుల గ్రక్కినవీ — పర్వులు ద్రొక్కినవి! 5

ఆశాప్రతతులు పాశాబద్ధులు వీడివిడచీ

ఆ హతాశయులు ఆహ్వతాశయుఁలు భీతినివిడిచి
ధాతలు తామైరి — త్రాతలుఁ తామైరి !
ఛీక్కారింపులగు పెట్టియాదార్పులు, వెఱగుఁ గొల్పగా
సలుపని సాయపు చలితుషారములుఁ, విసుగునింపగా
భుగభుగలెగసెను — నిగనిగ పగలా — పొగలు మింటి
తూలీల గోలాల, చప్పట్లై, తప్పెట్లు
బాజాబజంత్రీలు, మేళాలు తాళాలునై
కంటుగట్టుకొని మూకలుఁబట్టిరి, బ్యాస్టీల్ !
పరాసువిప్లవ పదులును కొట్టిరి, సట్టీల్ !
ఉండెను బీడుల గుతర్కకీలలు
మండెను మూలల నశాంతిజ్వాలలు
దండిధనంబుల మిండలుఁగూలగ — ప్రేలిరి !
సుస్వాతంత్ర్యం — సౌభ్రాతృత్వం — సమానత్వం !

తల్లకాటినిమించు గిల్లొటీనున దంచి
రల్ల నెల్లర నల్లయే — పెల్లుకోగల నింకఁగా ;
తల్లక్రిందుగ దిప్పి రాజ్యము పొల్లుప్రజ పదమైనఁగా,
కొల్లలుగనయ్యె నల్లదు లాత్రి పోదయ్యె !

ఉల్లముల దౌర్జన్యపౌరము లుడుకు లెక్కగనే
ఎల్లరాత్రులె ! గల్లడిల్లగ — కల్ల కలలయ్యె।
పల్లముల కల్లోలములతో కరుణదీపము లారిపోవగ
మొల్లమెదిగిన తరుణకిల్బిష ముల్లివలె రుచియయ్యె !

జీవనాడుల చీల్చి చిచ్చిడి, పోవువారై భూరియోధులు
చావుటంకెల స్థానమెక్కగ గావుగొనిరి ధనాఢ్యులెంద
ఠావులొలుకు సుఖంపుదీవుల, నీవులిడు మహనీయులే లేర

ఆ భయానక ఫ్రాన్సువిప్లవ మగ్నిగుండము మధ్యలేచెను
దిట్టరై యొక దృష్టద్యుమ్నుఁడూ
కట్ట కష్టల విచ్చినట్టుల, నిట్టనిల్వన దెవరి నేలకు
దొట్టిగిట్టిరి వీరనాథులు, నొట్టుకూ ఫలమేది? 13

భూమిపుఁడీల్గిన క్రాముబెలు లేచెను
లూయియు జచ్చి, నెపోలియను హెచ్చెను
కదలిన చక్రికె క్రమ్మరె నరదము! విప్లవ ఫలమేమీ! 14

తాలిమి పరుల సుశీల జ్వాలలు, నీలినింగిలో పాలినవి!
ముష్టివారల యీలలలోన, కష్టాశ్లీలము లూఁదినవి
భ్రష్టజీవులా నష్టమాలలు, దుష్టములై పెనఁగుల్కినవి!
కోలుకొననీ ఖండనంబుల, కోవిద కోర్కెలు కూలినవి! 15

దుస్స్వార్థం బాయలకునప్పె; నిస్స్వార్థం బాత్మకె నొప్పి!
సుస్వార్థంబే జనతకు మెప్పా, నాశ్వాసం బతుకుల బొప్పె!
సిద్ధమిద్ధమని, మధ్యమార్గమును, బుద్ధుఁడె యొక్కెను
శుద్ధుఁ డశోకుఁడె శోభిలజేసెను సొంపుగా! 16

రక్తపాతము కలదోయీ! నక్తముండగా వలదోయీ
యుక్తిసక్తుల యోగ్యధనికుల శక్తి హైన్యము వలదోయీ!
వ్యక్తిసద్గతి బొల్లుసేయక తక్తుశీడ్చియు నూడ్చివైచియు
రక్తి సమసౌఖ్యముల నందరు రంజిలండోయీ! 17

రుధిరబిందువు లెందుజిందగ వధలు హత్యలు గ్రందినంతనె
పరులధనముల బొందినంతనె, పురుషుకల్మియు పొర్లిరాదోయీ!
కూతుగుడ్డల కొఱతలేకయె, గూడులూడని వ్యక్తిబాధ్యత
కూడనిదె, పరిణామ మొనగూడునేమోయీ? 18

వ్యక్తిసాహసమూర్త ముద్యమసక్తి యాశలు వ్యక్తులవె కావా!

యుక్తిలేపక న్యాయశాంద్ర బలాత్కారింపులె పేలా ?
స్వలాభ రహితత వేజవాంగము సమ్మతించు నెటోయీ ?
వేదశాసిత కీలకంబులు, కృత్రిమము లేవోయీ.
శ్రావిపవాజ మింపూనుకైయక్తి కమానవసఖ్యమె సంఘంలో
మనుష్యరక్తిక మానములానిన భోగము లంతరింపవోయీ;
శీమలతుష్టియె తీర్థయాత్రయా; మానవసేవయె మాన్యంలో
మాయయె జగమా, జగమా మాయయె,
మాయజగంబున మనుజత ఘనమోయీ!
మనుష్యకూటము, మనుసహకృతిగని, మనుగడకేనోయీ!
అన్నిపాటులును, అన్నముకొఱకే
అన్నమె బ్రహ్మం బన్నముగాక, నన్యమె లేమ!
అన్నముకోరుట కాత్మయె మూలం
ఆత్మాన్నములే, అలవడవలె, నోయీ!
శక్తృతచెల్లే వాడె నియంత, వశము లేని ప్రభువె నియంత
శేలలకష్టపు బంట నియంత! పిల్వాసమోయి నియంతృ,
ప్రజల నియంతల బంధనిబంధనలజము కసాయీ గజిబిజిరేపే

రష్యా సామ్యాస్వామ్యం

వాల్టేర్ దులుపని జిలలూ, రూస్సో తలపని కలలూ
చరిత్రవిఱుపులు, భరింపజాలని భారార్థికమూలూ!
కరుడుగట్టగా వరులనలుగుమా చెరువుల వే
మార్క్సు మెదడులో మెఱసినవి! విరిసినవి!
మారకలోకం మాఱుమూలల మాఱు మొఱసింది
కారక హాత్యా స్ఫోటక శక్తులు, పరుసము పెంచిందీ
మార్క్సు సిద్ధాంతం, టాల్‌స్టాయ్ సందేశం, పరుసలు దీక్ష

కాలచక్రము కదలింది ధూళిపాళి తొలగింది,
చాలాదూరం దొరిలింది నష్టతుష్టా లెందరో,
వరవరాల ఈర్ష్యా, తరతరాల క్రోధం, వల్లుకొట్టినారూ— 26
జాలివలదిక కూలనేయుడు పాలకులెల్లరనన్నారు
దేవుడు వెలుగ లేడింక, దేశమె దేవుం డన్నారు
దేశదైవమును పూజలుచేసే దేవతలము మేమన్నారు. 27
చిన్నలు పెద్దలు దిగినారు మన్నొక ఓ బలదన్నారు,
పాడి పశువులు, పసిడిపట్టులూ; పంటపొలాల్ మావేనన్నారు,
అలుమగల్యా అన్నీమావే నని విప్లవకరు లన్నారు! 28
మొట్టమొదటను, తుట్టతుదనూ, రష్యాదేశం
విజయం చేసింది! హా! మృత్యుగ్రాసం! ఖడ్గాదేశం!
రాజులు, రాణులు, ఖలులంకరునూ, దేశదిమ్మరు లైనారు! 29
దేవతలకు, ప్రజ తోడునీడలై, భావిని జూపుదు రన్నారు
అభయమె లేని మహాట్టహాసం! ప్రభువులశక్తికి మారణహాసం!
కరుణాపేతం, సన్నివేశం! కర్షక కార్మిక విప్లవావేశం!
భావము వెలుగ మాఱు నడిచితే, ప్రజలకు బలివిన్యాసం! 30
కటిల్లతా వేగముతో కూకటివ్రేళ్ళప, గూటామాత్యులు,
మాడి పుడమికి, నొరగియుజారగ, చేవ దోలగా,
లెనీన్ పురుష వృషభుడూ, "ఖణేల్," అంకెను వేశాడు. 31
బీదసాదలును, దీనజనంబులు, పెద్దల కంబడి పోలంగా
పదృష్టవంతులు, నాశ్రయమాన్యులు నా రాజ్యచక్రమును
గుదురుగ నాక్రమించి రప్పుడే, విక్రమించి రప్పుడే! 32
విప్లవలావా, సప్లయిజేయుచు, విహసితయత్యై వదే!
విజయ విలాసిని! విశృంఖలనఖప్రఖర జ్వాలాముఖియా!

కీలాక్షి దీప్తుల లాలించె నాదేవి, కాలకాలుని రుద్రబతినీ!
మాటరీతులవి, పాటుపడగానే
దూంటి నభమ్మున, గోటికి బడగెత్తె
గోటికిగూల్చిన కూటనీతి కటు కాలకూటమే ఫలమా?
వియంతరాజ్యా! క్రమించి ధనముల నయించి రితపుల
న్యాయంబేదో? అన్యాయంబేదో?
ఏనయ్యిందీ యొక్కొకబల్కు. ఆయోమయం రహస్యమదిరే
ఆజాలలో పరరాజ్యములన్నియు నొజగ్రహించుటయే
రాజవాత్సల్యలకు భాజనమై ప్రజ, బానిసలగుటయో, పాడియే!
మోజుగజెప్పిన భాషలన్నియును మృషలేనా? మృషలేనా!
రాజులగాదని రోజు పెద్దలే, రాజసమును జేపట్టగలేదా?
ప్రజలే దాసుల గుమియయి, పాటుల, బడలేదా? చెడలేద
దేశము దైవంబొకటియ యగుచో, జీవులె దేవులు కారా!
పదీ నరకులై గదురిన శవముల నెత్తుర కిదె ఫలమా! చలమా

ఒక్క వేషము నొక్క భాషయు నొక్క మతమహాచు
నొక్కయిష్టమె, నొక్కతీరిడియె, మొక్కవోవక మొనసి
చొక్కమౌ సత్యమత మదియును, శూన్యమైతే నక్కరోమె
ఒకనివలె నింకొక్కడుండడు, నొకతెవలె నింకొకతెయుండ
ప్రాకటమ్ములు సుకము శోకము లొకటిగనె గన్పట్టునా!
వారివారి తలంపుగాలదీ, జీవితంబులనూ, జీవసంపదలూ

ఇష్టమున్నను లేకబోయిన, సృష్టియు నిజమోయీ,
కష్టసుఖమ్ములు, సృష్టిజనులకు, నొక్కటె కాదోయీ,
దృష్టిద్రష్టలు దృశ్యవర్గము, నష్టములూ కావోయీ,
నీలోనీవే దేవుడవోయీ, వేఱుగ దేవుడు లేడోయీ!
పెక్కురీతుల్, పెక్కుపోకల్, పెక్కుమనసుల మమతలలో

అక్కడ అలేమో పెక్కులైనా, నీవొక్కడవేనోయీ
ఒక్కడవైన పెక్కురూపుల నొక్క విధానం. రుచి కాదోయీ 41
మాన కిష్టగతి నడుపన్నాదులు, మానవులందరి కన్నవియే
యుండగజేసిన, తిండియు జాలిన, నుండకపోని మిత్రతరభోగములు!
భూషణమదెను మాత్రోద్ధరణమె! ఆశకువలదే అంతం? 42
పొరలిపొంగి యశాంతికెరటా లురలిదేశ విదేశములనూ
ఇరవులెల్లనునిండ. నరునీ, దురితచింతలు, తరలితెరలెను,
కరము దుఃఖ నిశీథతమసోత్కరము కూవలి, లోకపథమంతా! 43
శీలాన్నాత్మల పాలనపుష్టియె, జీవన పరమావధిగా;
నోలిమహాత్ముడు, తథాగతుండూ, తేటతెల్లమున రే!
స్త్రీలును బురుషులు శీలలజొక్కిన, నడవడి చెడుపోనే!
బలాత్కృతి హత్యాప్రలోభగతులే, పాపనిమిత్తములోయీ! 44
హాయిగ నందరి కన్నము నీడయు గుడ్డలు కూడిననూ,
ఆత్మోన్నతికయి శీలాభ్యుదయము గూలంకషమైనా
పాడుపదవు లీరెండలకొఱకై ప్రాకగ వలదోయీ! 45
హింసాదేశం, హింసావేశం, రాజులదని, గోజాడుచునే
హింసాకాండను, పరాక్రమణమూ, పూనెను సామ్యం! సామ్యం!
రక్తదూషితము కాని విప్లవమె, శక్తికి, మానవరక్తికి, గుఱుతోయీ!
అనుదిన భోజనవసతులనే, అనుమానించెను స్టాలిన్
కనిష్ఠ కఠినత కనీకనకనే; అనునయించెను స్టాలిన్,
తనకబ్బినదే, ఘనభోగముగా, గారవించె, గాంధీ!
జనులెల్లరునూ, కని మెచ్చినదే జయవెట్టెను గాంధీ! 47
వేపమ్రాకు లవి చేదుఫలంబుల విడుగుట నైజంబే!
పాపపరిణతియె కాంపగు హింసకు, వరలక్ష్యము లెట్లున్నా!

సహజసామ్యమే బహుళసుఖోన్నతి బలిపును శాంతియు

భారత స్వరాజ్యోద్యమము

పరిణతవాదివి కవి వీక్షితే, దౌష్ట్యం వరణం, కాదోయి
అగ్నికిరీటపు టలజడితో జన మలపటింప వలదోయీ!
అంధపవాము నసలును మఱతువె? అక్కల చెలామణి!
అత్యాచారం మాంసాహారం బని మాన్పిరి బౌద్ధులూ!
సత్యాహింసలు సారాచారము లని విన్పెను గాంధీ!
ధృత్యున్నతితో నాతనిజాడల, కలదాల్చిరి జనులూ!
భారతసంస్కృతి వాడి సావర్కర్, తిలక్సుభాషుబోసు
వీరులు, లజపత్రాయి శ్రద్ధానందులు నెహ్రూలూ,
ధీరుల స్వజనుల ద్వేషుల జాపెడు తెరువుల జనరైరి!
హింసకు బ్రతిహింసయనుచు, శంకించిన వారెల్లరు
దుష్టప్రభువుల నష్టపఱుచు కృషి స్పష్టముచేసిరి, కాని,
శిష్టుల విమతుల గష్టపెట్టుటకు, నిష్ఠమె పడరైరి!
గాంధీతాతకు జైజోడించీ, పారతంత్ర్యం బాపనెంచి
సుభాషు దర్జా సింహగర్జనలు! — సింహగర్జనలు!
విభేదభారతి శ్రుతికందినదీ — శ్రుతికందిందీ!
ప్రభాతఫేరీ, పరదేశములో, చలిలింది!
ఝాన్సీరాణీ చాకచక్యమును, శాంతియుతోటి, ధైర్యసా:
స్మరణకు వచ్చినదీ! తరుణము వచ్చినదీ
సుభాషుభోసే, సవ్యసాచియై, సంగరసింహంబైనాడూ!
దేశము వెలుపల సుభాషుబోసూ, దేశములోపల కృపలానీ,
చెరసాల మోసల చిక్కి సుక్కి, గురవు లజాద్ పటేలు
త్రికావ్యాదయమున గాంధీశక్తియు, బ్రజ్వలితంబయ్యిండి!

మన వరదాతా! గాంధీజీ! — మన పరధాతా! శ్రీ బోసూ!
చేయు చెయ్దముల బ్రిటిషు సింహము, భీతిని జెందిందీ!
సుభాషుడన్నను స్వరాజ్యలక్ష్మిని! గాంధీ తెచ్చెఁ స్వరాజ్యలక్ష్మిని!
సమయానకు నతుసలగూ సాంత్వన సూక్తుల కెరయాచూ,
చీలిరి పెద్దలు — చీలెను దేశం — ఇక్బలు కామిత మింకేనూ!
పాకీస్థానం — భారతఖండము — ఖండితమయ్యిందీ! 57
"కలగన్న స్వరాజ్యం," గాంధీ, యిదికా దిదికా దన్నాఁడు!
"ఆర్థులకే అధికారం, కులాలగోడే వలదన్నాఁడు!
గాంధీచరితలు, కడు పవిత్రములు, గాలిలోనికే పోయెనా? 58
ఆశ్రితులకు నెయ్యివారికి నాదరువిస్తే తప్పేమంటారు!
నరులెందరో పడి పస్తులజస్తే, తప్పేమంటారు!
తిరిపె గాండ్రకూ, నాస్తియంటే, తప్పేమంటారు!
దీనులకూ, బల హీనులకూ, దిక్కగు రాజ్యంబనె, గాంధీ! 59
నీలిచేపలా నెట్టుటకొఱకే గాలము వేసేదీ!
చల్లలమ్మగ జాలుటకొఱకే, కల్లాలాడేదీ!
కొల్లగపదవులు గోల్కొనుకొఱకే, యిల్లిల్లూ దిరిగేదీ! 60
గాంధివేదమును వల్లెవేసియటె, కదిలితి మేమంటారు।
రైతుబిడ్డలా రసికవరులకే, రాజ్యం భోజ్యం బంటారు!
కూలీ కర్షక వికలాంగులకూ, మేలూ తీలేమంటారు!
కాలదేశముల కన్మొఱంగనిది, గాంధీ ధ్యేయం బంటారు! 61
అందల మెక్కే దరుద్దైపోతే, తొందర బోయీ లెందుకంటు?
బీదసాదలే బ్రదుకకపోతే, అఖండభారత మెందుకంట?
పొలములు పైరులు పండకపోతే, దున్నేకూలీ లెందుకంట? 62
అన్నముకోరి, యఱ్ఱులుజాపే, దీనదరిద్రుల్, వికలాంగకోటికి

సుగతిని జూపండోయీ ; సుకవుల గూర్పండోయీ
వైరుపచ్చలూ, పోడియు, సాధ్యత, పడసినవారికి,
అల్పభాగ్యులకు, విద్యాధనులకు, యువలినమతులకు,
రాజ్యాంగభృతుల్, రమణీయములని, రైతులు, నట
ఉద్యోగము లూడిన, నగడగువారల, నూరక మనుడు
విపులోద్యమములు, వీధిబాలురకు, వీడుట మేలంటార
ప్రాజెక్టుల సత్తేజము లొనరగ భజింపుడనియెను శ్రీ నె
వాజవులూరా పదవులనే, భుజింతుమందురె, ఇదితరులూ
రాజులవలె ధనమబ్బిన ధూర్తుల గూడలకే, యూడిగమ
అందరు కొందఱు దీనదరిద్రులు, సారాసార విచారు
ప్రారబ్ధములో రాజకీయములు, పారంబగుదాక,
ఆరంభమునన కారమునూటుచు, దూటుట వలదోయీ
ఆజాదు మేధా, గాంధి మాహాత్మ్యం,
తిలక్కు త్యాగం, సుభాషు ధైర్యం,
అరవింద యోగం, పారయగమనుడూ! వారరయుచున
భారతీయతనూ, మనము జారవిడువగ గాదు!
దుష్టశిక్షణ శిష్టరక్షణ, దొరయు టుడుగగరాదు!
భారతీయ శాంతివిధానమె, భారతీయుల ప్రబల నిధాన

కర్తవ్యమేమి?

మాయలోకమని వ్రాయగలే దెవరూ! "మాయదులోకం
మాయయు సత్యమె, మాయసత్యముల మర్మము మనమే
దోయిలిరెయ్యగ్గ్, సామరస్యమునె, తీరము గనుమోయీ
సత్య, రసాత్మక, పారవశ్యమే కావ్యం! సేవ్యం।
వృత్త్యపదేశర, నీరస వాచోజృంభణ, కావ్యంబౌనే?

శాశ్వత రసకృతి సామరస్యమే, సత్కవిత్వమగుగాదే? 70
సమసమృద్ధిగల శాంతిసురూపమె, హర్షుని వితరణమూ!
సమసమృద్ధి హితశాంతి విలీనతె, విక్రమార్కు మహిమా!
శాంతి సంప్లవక్రాంతి విభూతియె, గుప్త మహీపుల దార్ఢ్యమూ! 71
మహితవిప్లవ మమతకు ఫలమూ, పరిణతి మధురిమయే!
అహితవర్తన లంతర్హితమై, అందరుబోధ్యములగుటే!
అశోకసమ్రాట్, బాజీపీష్వా, ఆలపించి రీ యుజ్వలగీతా! 72
కోపపుకత్తులు, పార్టీకేకలు, ధూపములును వలదోయీ!
పాపపువంతలు, లోకపు ప్రాపుల నూకి జెఱుచునోయీ!
లోకకల్యాణం! లోక సుజీవిక, నీ వాలోకింపగదోయీ! 73
ఏపార్టీ లెట్లుపెరిగినా, ఏపాటో, జనహితమై
ప్రాపును, దాపును, రూపును, పేరును, ప్రజ గనవలెనోయీ!
దీపంబాత్మకు జూపుచు జీవనశాంతిని జేఁపుటయే, కర్తవ్యం! 74
వివిధమతంబులు విభిన్నపద్ధతు లీభారతిలో గలవోయీ!
సుకరమంచు, పరమతరీతిని, నిరువురాండ్రనే చేకొనిరి!
వికలంబయ్యెను శాసనసంస్కృతి — శాసిత సంస్కృతి వలదోయీ!
భాసిత యశులగు ప్రభు కృష్ణాదుల పాపులు గాదనెనూ?
శాసనసభలకు సంస్కరణాలకు, గాంధీ!, బంధము వద్దనెనూ!
వాసిగ, జనతయె వాంఛించినచో, మాఱును సంఘము రూపంతా!
ఏసుగతులో, మన కీహితంబులో, యేర్పడునవియు, తమంతా! 76
రైతు రాజులును, బ్రభువులుతామై, పొరయగవలె, సుండీ,
బ్రాఁతిగ దీనులు, బీదసాదులూ, బాగ బ్రతుకవలె, సుండీ
నేతల కది సాధ్యమదే, నీతిగ, బ్రజ కాచరణము సుండీ,
గుగ్గిళ్లుతింటివా బసవన్నా, ఉంటే — అ ఊ — డూడూడూ! 77

వల్లెయనుచు భూదానము లిచ్చిరి, కోడెలిత్తురే మనసా ?
పల్లెదరిదుప్పిలు సాగుజేసియు, బాగుపడిందెవరే మనసా ?
ఇల్లిలుసొచ్చి బోళజేసిన, కులములుపోవునె మనసా !
పల్లలితంబగు సౌమనస్యమూ, సామరస్యమేదీ, మనసా ?
పలుగాకి పనులూ, పాప్పిలుమాలికలు, వాదములేల మనస
స్వలాభదృష్టియు, స్వల్పచింతనలు, సమసిననియె, మనస
కులమతములు పేర్చు క్రుళ్ళుపోకలను, కూలద్రోసిరే మన·
వలసిన శీలాస్పదములు లేకయె, వచ్చునె మేలూ, మనస
కవులు శిల్పులును, పాట్లీపాత్రుల కుదువగ రాదోయీ ।
కాదని దుర్గణ కూటముజేరిన కవులు జాణలే, కాదోయీ !
శుభకర్తృత్వం, సహజస్వేచ్ఛా, వైవిధ్యసామ్యం, భావుక
విమలాచరణం, విశుద్ధశాంతియు, జ్ఞానికి గావలెనోయీ !

సృష్ట్యాది దక్కను పీఠభూమి

ఆకసమంటే లోకబింబములు, నాకారములందంకూరములై
ఏకోన్ముఖముగ నగ్నిజ్వాలా, నిహ్నుతంబులై, నింగి దూ
వాయువులెల్లెడ వీచినవీ, పాయలపాయల జీల్చినవీ !
దిక్కువిదిక్కుల దేలెనవే, ప్రక్కప్రక్కలా ప్రేలెనవే ?
ఎక్కడిశెక్కడో క్రాలెనవే, పెక్కులు లోకము లెక్క
అనంతకాలపు టాదికాలం ! నలువయంపిన తొలి "శాంపిల
వినూతనంబులు, కరుగు లోకములు, ఘనీభవించెను చల్లగా
మాప్రికులు, కరులూ, మనిషికోతులూ, తొట్టతొల్తనే, తొం
పాప్రికనవ్వియును భూములా ; భూములు వానిని సాకనూ
చేరువ మింటిని గూరగరాక ; వెల్తురు తీవలు దూరగరాక,
తారలనంటే కారువృక్షముల, దట్టపుటడవులు దారినవి !

నదీనదంబులు గుదురులబడకే, సదాపాఱుచునె జారినవి !
అదే! అనాద్యమేయకాలం! తృణానుసారిగ తూలే పోయినదీ! 83
నీలాంతరిక్షం వాలు బయళ్ళూ!
కీలాంకితంబులు, దీవులు, గుహాలూ!
అచుంబితంబులు తీవలు పూలూ!
ప్రచురిత మా ప్రపంచ నరులకు,
విచక్షణయేదో? విహితంబేదో? 84
మన స్వాతంత్ర్యమె, మనుజజాతి కెటు
పునాదియయ్యెను! పుం స్త్రీ లలరిరో!
మానవభాసం బఖండదేశం
బూనిన దెప్పుడో; ఆత్మవికాసం?
పూనె నెప్పుడో, కూలము లంబుధులూ? 85
వైశ్రవణానుజుఁడైన రావణున
కాశ్రయమైనవి, దక్కను లంకలు;
మోదము లెచ్చియు జనత యలరగా
ప్రాదుర్భవించియు నాదిమ దక్కను
వైదికులకు నాస్వాదితమయ్యె అటు నిల్చిరి ఋషులూ. 86

పంపాతీరము

ఆదిసృష్టిలో సృష్టికి నాదిని
సృష్టి మరుత్తులు, నాదము లూఁదినవీ!
నాదోదితయై, బోధరూపిణిగ
పంపాతట కళ, పంపగ భాసిలెనూ,
పంపాదేవిని, బ్రహ్మాత్మజగా, గనిరీ; 87
తుమ్మెద లేగెడు తెన్నుల నడచుచు

కమ్మని వలపుల గ్రుమ్మరించుచును
నెమ్మది నడకల, బంపయు పాడగ ;
స్వేచ్ఛాగానలయోచ్చగీతములు
ఊఁగెడు దెమ్మెర డోలలాపడి, తేలినవీ ; సోలినవీ !
నింపాదిగ దా బంపాతీరము, సొంపులు బెంపంగా,
తంపా భక్తియు దరిదాఁటి తూలుచు, మండై మెయినిండా,
చలువ కలువలును, శశిధరు బిల్చిరి, చెలిచెల్వము పండా,
పంపాదేవి, నిలింపులగూడియు, నింపెను శివసేవా !
మాయనిపలుకుల, గాయము సోలుచు
తీయని తలఁపుల, మాయని తలఁపుల
సాయుధుఁడై మరుఁడోయని యార్వగ
డాయుమృగాక్షిని మఱువఁ డుమాపతి,
నాయకుఁడై తన పంపనూ, పంపనూ ;
ఆమె తపమునకు, నామె రక్తికిని,
ఆమె హాయలునకు, నామనియగుచూ,
సోమశేఖరుఁడె, యామెత లిడుచూ,
ప్రేమనుగన్నడె, గోముగ, బంధకునూ ;
ప్రేమదామ సుమపాశ, బద్ధులై రిర్వురునూ ;
పంపాపతియూ, పంపను బాయఁడు
పంపాతట మిల, పెంపు వహించెను,
పంపయె హాంపీ ! హాంపియె తుంగా !
సొంపగు పంపయు, శంపాలతవలె
నింపెను, గీర్తుల, నిట్టలమగు, కాంతి !
చరితాంబుదములు గొఱలెను పంపా పగఱై !

ఆ హరిశ్చంద్రుఁ డిట కరుణించెను తాస్సై ।
జానకి జాని వసించె నయ్యెడనె, ప్రాస్సై ।
శాతవాహనులు పాఁతిరి రాజ్యపుజెండా ।
ప్రాఁత తెనుంగను వాణి యాడెనఁట చెంతా । 93
వరదాయకుఁడై పరమ శివుండే
నరపుల బ్రోచెను, సరసను గాఁవుండీ
వరసింహారాజ్యము, నరపతి సీమయు
వరుస నొక్కటిగ వఱలెను బంపాతీరములో. 94

శ్రీ విద్యారణ్యోదయము

ఆ ఝంఝామారుతంబా విభిన్న భారతం
ఆ ముసల్మాన్ గీరతం! విచ్చుకత్తుల్ విరిసినవి!
హెచ్చువేటిమి బెరసినదీ! పోరులు కురిసినవి!
అంతా ఘోరం బాత్రియు ఘోరం! అంతా ఘోరం! 95
విమల విరూపాక్షార్చన కచ్చట
నమరి నిలింపులు గుంపులు గొనగా
ఆ పంపాపతి, శాపానుగ్రహ
దీప్రుని, దాపసి బిలిపించెన్ ।
ప్రాపగు ధర్మము మాపె నీపుడమి,
నాన్సై వాణీవీణుఁడు మాధవుఁడే! మాధవుఁడే 96
పంపాఘట్టం — పంపాతీరం!
పంపారమణీ మణిహారం!
తుంగాంబు తరంగ విహారం!
సంగమ రాజ్యవిచారం! 97
అవతరించినాడూ! సహకరించినాడూ!

పులకరించినాడూ! నిలువరించినాడూ!
సామ్రాజ్యస్థాపన సవనకర్త యతఁడే!
కలఁతఁద్రెంచినాడూ! కన్నొమ్మఱంగినాడూ!
విద్యారణ్యుఁడు! — వీరయోగి యతఁడే!
ధూమకేతువుల తొలఁగఁగ గొట్టెను
పామరు లెందఱో పరమవీరులైరీ।
భస్మమాహాత్మ్యమో! పాఱుని మహిమయో।
పంపాతీరం! ధీరవిహారం! శూర కాసారం!
విపులశౌర్యముల విమతుల వెన్నంటీ,
విక్రమరాజ్యము సక్రమపఱిచెను మాధవుఁడు।
రెపరెపలాడెను, కిటిరాడ్ధ్వజములు! శాంతియు గొఱలెను
కొదవలులేనీ! అదుకులులేనీ!
శరదిందు రాత్రుల సరవిని, బ్రదుకయ్యె!
కుందవ కుందుదీర్పగా, మందమనీషులు మందుక లేరైరి.

అంతకుమునుపై చాణక్యుఁడొకఁడే!
అంతకువెనుకై సమర్థుఁడొకఁడే!
భగ్నజీవికల నగ్నాకృతులూ అగ్గిమండే అవములగునని
యుత్తమపాలన మూర్తిని బఱిపిరి
ఉద్దినారికిని, విద్యారణ్యుఁడె! విద్యారణ్యుండే!
కొండకోటలే రెండుశతాబ్దులు, మెండురిపులకూ
మిండలగుచు గాఁపుండినవీ! ప్రాపుండినవీ।
దండియైన బ్రహ్మాండతేజమది, విద్యారణ్యులదే!
విద్యారణ్యులదే!
అనవధిసాగరం బనంతాంబరము!

ఆ సామ్రాజ్యం బలరెనోహో!
ఆ శాంతకలాపం బమరెనోహో!
ఎంత గభీరమొ? ఎంత సుందరమొ?
ఎట్టిమహోదయ మెట్టి శుభోదయమో? 104
వ్యత్యయపథముల, భాగ్యజీవికలు!
నిత్య వసంత వినూత్నోత్సవములు!
సత్యవేదముల, సమభి వ్యాఖ్యలు
వర్ధిలె నెల్లెడ, వర్ధిలె పల్లియులోయీ!
వేషాన్వేషణ వైషమ్యములే ఈషణాత్రయములేవూ!
దోషము లీషణంబులూ లేవూ! 105
సర్వసంపదలు సామరస్యములె! శాంతిసుఖ సుధాసారములై!
సత్ప్రజాభ్యుదయ సంసారములై!
తేలు బీదల యల్కయె లేదు! తీలుదుష్టుల యశాంతిరాదు!
అన్నముచాలని యనదలె కాదు! కవితలనొల్లని మూఢులెలేరు. 106
దుర్వాసన దోషము! దురాశా ఘోషము!
క్షయించినంతనె, స్వారాజ్యంబనెనూ!
ఆత్మ నిశ్చితంబగు మననూ! ననర్థవాసన బాసినచో!
శ్రీ విద్యారణ్యుఁడదే, జీవన్మోక్షుంబనెనూ! 107
ఇమ్మ రసములకు, నెత్తమ్ముల పుటలూ, చెమ్మగిలంగా
కమ్మని హృదిలో, తలఁపు వలపులూ, ఘుమఘుమ్మల యంగా!
తియ్యవిల్తునీ, నెయ్యరి, వసంతుఁ డియ్యకొనంగా!
మృదుమధు కవితామృత మెదిగింపుము! శ్రీ విద్యారణ్యా! 108

ఓం తత్ సత్

శ్రీరస్తు

పంపా భారతము — ఆది

తృతీయ ఖండము

ఆంధ్రేతిహాస లహరి

నాంది:—

విశ్వజ్ఞాన మయమ్మై
శాశ్వతమణువౌ మహత్త్వ సత్త్వమ్మది;
నాశ్వాస ఫలజ్యోతి సు
విశ్వాసుల కెల్ల నెడద విందొనరించుఁ.

శ్రీకర వసంతఋతు సుందరీమనోజ్ఞ
గాన సృతియన పాంథుల వీనుదోయి
పై సుధావృష్టి గురియుచు ప్రసవరక్త
కాంతి సుందర పల్లవాత్యంతలసిత

చూత తరువుల నెక్కి చంచువుల నెత్తి
లతలఁ బాడుచుచు, నెఱక లల్లార్చు చుదిఁ
సమ్మదమ్మున గాంధర్వశాస్త్రఫణితి
కోయిలలు పాడె నపుడు 'కూ' 'కూ' యటఁ

ఆంధ్రివాణిని బాల్యాన నరసిరెవరొ?
ఆదిలో నామె చెలువొంచు నలరి రెవరొ!
ఆశ్వయుజమాన వాస రాహ్లాదచంద్రి
కాసితా శాంతముల నిశాకందరముల.

తనివిదీరి చకోరము ల్ద్రాఁగుచుండ
పూలఁగూర్చిన వెలి పట్టుపుట్టమనఁగ
నుడుగణంబుల తళుకుల నెడములేక
వెలయు విన్వీధిపైని చూడ్కులను బఱపి. 4

నడచె నామెయు జింతలు గడలుకొనఁగ
అల్లనల్లన దూరంబునందునుండి
యరుగుదెంచెను మృగముల యలుకు డింత
వెంటనే సింహగర్జనల్ వినఁగఁబడియె. 5

మదగజంబుల ఘీంకృతుల్ మలయఁజొచ్చె
పులుల నిర్ఘోషరావము ల్వొలయఁదొడఁగె
అంత నంతయు నిశ్శబ్దమై యడంగె
నెంతొ వింతయై సత్యంబు నెఱుకపడమి. 6

ముందునకుఁ బోయె నుస్వప్నమో నిజంబో
తెలియ దామెయు నుద్విగ్న ధీప్రవృత్తి
ఎట్టయెదుట శ్మశానంబు నెదుర మండు
భీకర హుతాశనజ్వాల లేకరీతి 7

గాఁగ నాల్కలు చాచుచుఁ గ్రాలుచుండు
వెలుఁగు మంట కభిముఖుఁడై విప్రుఁడొకఁడు
గూరుచుండి కరంబులఁ గోమలమగు
తాళపత్రపు గ్రంథంబు తనివిదీర 8

కలకల నినాద మాధురీకలన సెలఁగ
వివిధమృగములు మోరల వెలికిఁజాచి
కన్నులను నీరుగార్చుచుఁ గనుచునుండ

చదువు చప్పుడప్పుడు పుట లోఁదవ్వు, శ్లోక
భారమున నేమొ మంటలఁ బారవేసె!
తొయ్యలియుఁజూడ నామె కందోయియందు
మెఱసిపోయెను మంటల మిలమిలలును
తెల్లవాఱిన దిశఁ దోఁచు తెలుపురుచులు.

అరుణగిరి దోఁచు నాయరుణార్క కాంతి
రవి రుచిఁ జెందు మంచుబిందువుల ఘృణులు
పొలసు పొలమున వ్రాలు గ్రద్దలఁ బెడంగు
వేడి మలమల మాడించు వేడివెలుఁగు.

వేఁటకై వచ్చి నిల్చిన వీరవరులు
వారి శితఖడ్గధారల సారకాంతి
క్రూర భషకాలి నఖలిప్త రుధిరదీప్తి,
ఝురుల, తరు శిఖరంబుల గిరుల దరుల

నరస బంగారుపూతల నొరయు సాంధ్య
సూర్య నిర్యత్కరావళి సొబగుఁదనము,
ఇట్లు తొమ్మిది దివసము లేగె నంత
శాతవాహన బిరుదంపు సార్వభౌముఁ

డొకఁడు సనుదెంచి "కవివర! యొసఁగుడు కృతి
నాకు" నని కేలుమోడ్చిన "నాదు గ్రంథ
మిప్పు డాలింపఁ గల్గెనే యిచ్చ" యనుచు
లేఁత నవుమొగ మింతయై, యాతపస్వి

యిచ్చె నృపునకు మిగిలిన యేకకాండ
మైన విద్యాధర చరిత్ర; యాశనంబు

నుండి సనుదెంచె వైమానికోత్తముండు
నతి తపోలబ్ధ కవితా కళాన్వితుండు. 15
వర విమానము నెక్క నా పరమకవిని
నోరగా జూచి యాంధ్రియు నొదిగినిల్వ
"అడలకమ్మా నిన్ను బోత్రితు రవనిపతులు
నేను గలిపిన పైశాచి నియతి నాంధ్ర 16
మనగఁ బోల్చి నైర్మల్యంబునందుఁ దన్వి"
అనుచు నుడివి బృహత్కథా వినుత రచన
చేసిన కవీంద్రుఁ డేగె నిజేచ్ఛ దివికి.
ఇంతలో "వచ్చిరదె వచ్చి రిదియె యవను" 17
లనుచు, గములు దీర్చిన ప్రజ ల్జనిరి భీతి
పోకు పోకు డటంచు సప్పుడ హాయంబు
పైని నెక్కిన జెట్టి పెంపారఁ బలికె
మూర్ఛనొందఁగ నున్నట్టి ముగుద కివియు 18
వీనులకు సుధాసేచన విధముఁ దాల్చె
"జయము గౌతమీనందన! శాతకర్ణ!"
యనుచు మూగిరి వీరు లాహ్లాదమునను
పాలికలను లోన నాభీల భూరిసైని 19
క, బలకాయ నికాయ, రక్తస్రవంతి
వెడల, విజయియై నారాజు విక్రమార్క
బిరుదమును దాల్చె, శకమొండు వఱలె భువిని
అతని కీర్తిసౌరభము నిరంతరముగ 20
నందియిచ్చెడు మలయ సదాగతి యన

"నాశిక"యును, "శ్రీకాకుళ" నగరరాజ
మును వసించెడు తావులై మొనయ నతివ
శాతకర్ణులు పట్టెడు శ్వేతరోచి
విస్ఫురచ్ఛత్ర సచ్ఛాయ వెలుగుచుండె
గౌతమీపుత్ర విక్రమార్క ప్రభుండు
పాలనముసేయ నతని యొడ్డోలగమున
ప్రాకృత మహాకవుల్ గొల్చి యాలపించు,
కావ్యగీతంబులను వినగాంచె నామె
రాజకవి హాలుఁ డొనరించె రసముఁగూర్చి
సప్తశతియను శృంగారసార సుకృతి
కాని యామె మాటల మెప్పుగా బూనఁడయ్యె.

సర్వవైభవ ప్రాభవ సరణి మనిన
గొంతకాలంబునకుఁ గాంత చింతమెయిని
కనులకుఁ గానఁబడకుండ జనియె నెటకొ
ఆమె నెమకుచు నరిగి యొయ్యారమెసఁగ
కంటి నొకచక్కి కీర్తుల మింటినంటు
దంట లిక్ష్వాకురాజుల దండనుండ ;
వారు నోడల గై సేసి చారుయాత్ర
లనిపి రామెఁ దూర్పున దీవులను వసింప.

అమ్మహారాజు లిక్ష్వాకు లంతరింప
జావయును సుమాత్రయు వీడిపోవ మరలి
యాంధ్రదేశాన దన పట్టు నరసె నామె.
అట్టియెడ శాతవాహను లుట్టివడిన

యమ్మహారాజవాడిలో నమరి తెల్గు
చోడవీరు లామెను బిల్చి తోడగూడి
యింపు నుడికారముల పెంపు నింపి యాడి
శాసన శిలాసనముల నర్చనలజేసి 27

రాంధ్రచోడుల శౌర్యాగ్ని యారిపోవ
నాంధ్రవాణియు దశదిశలందు దిరిగి
యెటులొ, మఱుగయ్యె పల్లవు లెటులొ జారి
రంత, నామె నన్వేషించు చరిగి యరిగి 28

నిజ పరాక్రమ నిర్జితానింద్య శౌర్య
ధుర్య హర్షుండు, పులికేశి దొరతనంబు
సొంపుఁ జొప్పింపఁ జొచ్చితి ; సుందరి నట
నిండువై భవమున మించి నెఱయుదాని 29

గాంచితిని, వింటి పారశీక ప్రభుండు
పంచినట్టి సందేశంబు పరులు వచ్చి
పొగడుచుండగ సహాజమా సాగరు, తీవి
నెఱపుచుండె మహాంధ్రరాజ్ఞీలలామ. 30

కుబ్జ విష్ణువర్ధనరాజు గూర్మిఁ బిలువ
నల్ల నల్లన నడతెంచె నంచవోలె
రాజరాజ నరేంద్రుండు పూజఁజేయ
నామె గని రాణ్మహేంద్రపురాంతరమున 31

బ్రాహ్మణవరుండు శబ్దప్రపంచవేది
నన్నయార్యుండు సంప్రార్థనా మృదూక్తి
నిట్టులను 'భారతగ్రంథ మేను వినుతు

లలితముగ నాంధ్రసామ్రాజ్య లక్ష్మి!' య
'వల్లె' యని సమ్మతించె నవ్వామనేత్ర.
ఆమె యటవీ విహారంబు నోమునపుడు
దేవతలు బిల్వ నన్నయ దివికి నరిగె;
సోమయాగంబుచే యశస్స్ఫీతుఁడైన
తిక్కనామాత్యుఁ డామెకు, దక్కకథను
స్వాదుశబ్దార్థవైచిత్రి వరల ప్రౌఢ
గానమొనరించె సందర్భగరిమ మెఱిగి
నాచనయు, మారనయు, కేతనయు, కవీంద్రు
లతని నుడికారముల కాత్మ నక్కజపడ,
కాకతీయాంధ్రవీరుండు గణపతీశుఁ
డాదరింపఁ బ్రతాపుండు నధికభక్తి
నొక్కశతకంబుఁ గాన్కగా నొసఁగ నెసఁగి
యుండెఁ గొన్నాళ్లు దన్వీమహోత్సవమున.
అశని నిర్ఘోష భీమఘనారవముల
విలయకాల పతద్వర్ష సలిలధార
తత్క్షణోద్వేగ కరతటి త్స్ఫాళ ధళ్ళ్య
ములను మఱుగయ్యె దేశ మంబుద వృతంబు
అవని యెల్లను నిండి మహమ్మదీయ
సైన్య రింఛోళి దక్షిణాశాస్థలంబు
నాక్రమింపఁగ వచ్చుచు నంతరమున
పురుల జానపదమ్ములఁ బాలమువెల్ల
నాత్మలాభార్థమై దోఁచి రాత్రివనధి

ముంచి రనయులొంచు ప్రజాసమూహములను
యవనవీరుల దాడికి నగ్గిఁగుమిలి
కాకతీయ ప్రతాపంబు గరగిపోయె 37

రాజ్యకాంక్షుల కాకతిప్రభుల మఱచి
రాచవారలు రెడ్లు దుర్వార శౌర్య
వనధులగుచును విమతపర్వతము లాపి
శంభుదాసుని, శ్రీనాథు సత్కవితల
రచ్చకెక్కించి రంత భాగ్యోచ్చులగుచు 38

నస్తమించెడు రవి, తమంబడచునట్లు
తన్ను నెవ్వరుఁ బ్రోవమిఁ దాల్మిలేక
పరువిడియె త్రస్తయై భామ పరుగులిడుచు
నేను నామెను వెన్నంటి యేగి యేగి 39

తుంగభద్రా సరిత్తుంగ భంగ శీక
రప్రకర పరిచ్ఛన్న తీరప్రదేశ
మంద పవనాత్తసీమ నానందకంద
ళిత హృదబ్జుండనై కంటి లేమ నామె— 40

II కాకతీయేశు సంగ్రామ రంగమున
బోకార్చి యవనులు పోరిఁ బోరి రాఁగ
కృష్ణనాయకుచేతఁ గృత్యంబు లెఱిఁగి
జిష్ణులై యాంధ్రు లార్జించిరి యశము
కాని నిల్కడలేమి, దీనతఁ గనిరి. 41

ఆనెగొందినిఁ జేరి యాహవంబులను
బోనాడి తురకల బుక్కసోదరులు

మానితబుద్ధియా మాధవాచార్యు
నానతిఁ దలఁదాల్చి యరిభేదులైరి.
ఆనృపుల్ గట్టి రగ సుప్రతోళి
కాంచితంబైన విద్యానగరంబు
నించె మానియు ప్రజానిచయంబుచేత !
హరిహర సోదరుల్ హరిహరాకృతుల
పరవీర హరణంబు భక్తరక్షణము
వెలయింప, దర్వాత, విబుధాగ్రగణ్యు
లొలసి సేవింపంగ లలిత చరిత్రుఁ
డగు దేవరాయల యౌదార్యకీర్తి
నిగిడె దిక్కుల, సుధీ నిర్ణిద్రుఁడైన
శ్రీనాథ కవిరాజు చెందె నయ్యెడ, న
నూన జాంబూనద నూతాన్నాభిషేక
గౌరవం బంతట, గమనీయ యగుచు,
హరినూపుర ఘల్లలాంచితయగుచు
నాంధ్ర సామ్రాజ్య మహారాజ్ఞి, పరపు
రంధ్రు లూడిగ మనురక్తి సల్పంగ
తురకల వెనుకకు దొరిలించి మించె !
చరితార్థుఁడగు సాళ్వ సమ్రాట్టు శక్తి,
తుళువ నృసింహుని తోరంపుఁ గీర్తి,
నలువుగ నరి తమో నాశకంబగుచు,
ప్రాభాత రుచివోలెఁ బరిణతిగాంచె.
అఖిల తరమూర్తి నరుదారుచుండు

ఎర నృసింహుని విక్రమస్ఫూర్తి
చారు సూర్యోదయ సమయ సంజ్వలిత
రక్తాంబరమువోలె రమణీయమయ్యె. 48

అతుల మేధావంతుఁడైన తిమ్మరుసు
హితుఁడయి యాంధ్ర రాజ్యేందు బింబాస్య
కొనరించె రక్షణ ముద్యత్సదుద్య
ము, నయుఁడౌ కృష్ణుని, మహనీయచరితు 49

రాజ్య ధౌరేయుగా రమణఁ గావించె
పూజ్య మహాకవు ల్పొందిరి ముదము.
కుదయాద్రి భేదించె నోజఁ దర్పమున
నదయుఁడై పాత్రుల నాజి మర్దించె. 50

కొండవీటిని రిపుకోటి స్రుక్కించె
దండితారాతి యుద్దండ శౌర్యుండు
రాజరాజగు కృష్ణరాయ భూమిపుఁడు,
లాజ లంగనలు చల్లంగఁ దిమ్మరుసు 51

తోఁ గూడి భద్రదంతులు తన్నుగొల్వ
రాయచూ రనెడు దుర్గము జుట్టె సేన,
రాయలు వేసె శౌర్యమున ముట్టడిని
సుల్తాను గర్వంబు సురిగిపోవంగ. 52

విజయపురేశుఁడై వెలయు సుల్తాను
భటుల, నత్యుద్ధత పరిపంథి చయముఁ,
బరిమార్చి విజయంబుఁ బడసె రాయండు
చటుల మార్తాండ ప్రచండ శౌర్యుండు! 53

వర్ణాశ్రమాచార వరధర్మ వితతి
పూర్ణంబుగాఁ బ్రజాభ్యుదయ హేతువయి
యలరారఁ దొడఁగె, మహా ధనికులగు
బుడతకీచులు తన్ను బొగడి, వర్తకము
సేయ నంగీకృతిఁ జెంది, రాయలకు
మణిమయాలంకార మహితోపదలను
బ్రీతి నర్పించిరి భీతిఁ బోవిడిచి.
వాణిజ్యమెందును రాణ నొప్పారె.
బ్రకృతి వర్గం బెల్ల పడసిరి సుఖము.
కృష్ణా స్రవంతీ సుకేదారసీమ,
నవ్యతుంగార్ద్ర్రి, రేనాటిలో భూమి,
నిరత కావేరీధునీ సిక్త మహియు,
వైఘూజలాంచిత వర తరువనులు,
కనులపండువు సేసెఁ, గ్రాలె సస్యములు,
సద్విబుధాశీర్వచ స్సమర్థతయు,
నిగమ మంత్రోద్ఘోష నిష్ఠలు క్రతువు,
లెల్లెడ వర్ధిల్లి మెసకమెసంగ,
భద్రదంతావళ ప్రకరంబు నడువ,
అమల లక్షణయుత హయకోటి నడువ,
కవులు గాయకులు, స్వచ్ఛందనాంకితులు
సామంతరాజు లుత్సాహ సద్గోష్ఠి
నెసలారుచును ముందు కేగుచునుండ,
నొకచేత ఖడ్గంబు నొకకేల పూల

మాలను బట్టి యుమాసతివోలె 59
నొకకరం బభయంబు నొసఁగుచునుండ,
మత్త సింధురముపై మండపాంతరము
నందు' స్వర్ణాస్తరణంబుపైఁ, జేర్మి
నుపవిష్టయై, మంత్రి యొదిగి నిల్వంగ, 60
కృష్ణ మహీజాని కేల తెల్లని గొడ్గు
పూని, సంభ్రమముమై పొలిచి, నిల్వంగ,
నాంధ్రి సామ్రాజ్య మహాలక్ష్మి, వచ్చి
నవరాత్రవేదిక – రత్నాలమీఁద, 61
సింహాసనమున నాసీనయై నిల్చె.
పెద్దనార్యుండు సంప్రీతిమై నుడివె,
అంబరచుంబి నగాగ్ర సర్ఝ
రీ లుఠద్భంగాలి రీతి, శబ్దములు 62
శ్రవణ మోదావహ శయ్య నొప్పార,
నాంధ్ర యశోగీత లందఱు వినఁగ;
శాంతి సమీరుండు చల్లగ వీచె,
తరుణచూతము రాజు, తమ కంఠమెత్తి 63
మఱచిపోవని యట్లు, మఱిమఱి రాగ
మాలపించిరి కోకిలా రవుల్ కవులు!
వసి వాడనట్టి సత్పారిజాతముల, 64
మల్లికావాసిత మంజుకుంజముల,
ప్రసవమ్ములఁ బొల్చు వల్లికావళుల,
నైసర్గిక విలాస నవ లతాంతముల,

మకరందమును గ్రోలి, మత్తిల్లు నళుల
ఝుమ్మ్రుఝుమ్మ్రను రొద సొంపు గల్పించె.
ఎదుర నాపగయందు నీదు చొండ్రొరులు
ననురాగ భరముమై యనఁగి పెవంగి
మందయానములతో మలయు, మరాళ
మిథునముల్ ప్రకృతిని మిగులఁ గ్రై సేసె.
ఒండొరు నోళ్ళకు నొయ్యారముగను
మధుర మధుస్రవ మా కంద ఫలము
లందియిచ్చుచుఁ బ్రేమ యగ్గలంబగుడు
గదియు జిల్కల కలకల నినాదములు
తుంగభద్రా సముత్తుంగ తరంగ
పతన జన్య మృదంగ పాటనధ్వనులు
కలసి తౌర్యత్రిక గరిమ సూపంగ,
నంతయుఁ గనుచుఁ "జిన్నాతిరమ్మల" మఁ
నిరుదెసల్ జేర్చి, మహీజాని యొప్ప,
కర్పూర తాంబూల ఘన కరండముల
కరములఁ దాల్చి ప్రక్కనునిల్చి శ్రితులు
తెలనాకు మడుపు లందిచ్చుచు నుండ,
కాదంబరీ పాన కలిత మదాత్త
తరుణ సుందరివోలె ధన్య నేనంచు,
నర్ధ నిమీలితంబైన కందోయి,
అతి పరిమళ మిళితాబ్జ స్రగాలి
వ్రాల, పాన్పుననుండు, ప్రాభవోద్రిక్త

నాంధ్ర సామ్రాజ్య మహామాతఁ గంటి!
సార్థకతఁ గాంచె జన్మంబుననుచు
సకల నదీనద సంగతం బగుచు 71

సార సంపత్స్ఫార సౌందర్యంబు నగుచు
వెలయు నాకృతితోడ వెలసి యావేళ
భరత భూదేవి శుభప్రాప్తి రస్త
టంచు దీవెన లీయ నాలకించితిని! 72

కాలంబు గిరగిర గాంచుచుండగనె
యెన్నియో చుట్లిడి యెగిరియే పోయె!
కృష్ణరాయలు జేరె కీర్తికాయుఁడయి
దివ్యత్సుధర్మపై దీర్ఘంగ గొల్వ. 73

అల సదాశివు పేర నవనియంతయును
పాలింపగాఁ జొచ్చె, ప్రభు మంత్రశక్తి
యుక్తుఁడై రామరా జొక కొంతకాల
మట్టె తురకల నొంచె నధిక దర్పమున. 74

మాధవార్యునిదీప్తి మఱుగు కాలేదు
కృష్ణరాజేంద్రుని కీర్తి యిప్పటికి
దఱుగకున్నది, మాన్యతముఁడు తిమ్మరుసు
మతి విశేషంబులు మఱచిపోలేదు!— 75

III ఉభయకవి సుహృత్తు నుక్తి యౌచిత్యంబు
సహజపండితు రస సంపదయును
సింధు భంగములగు శ్రీనాథు సూక్తులు
పెద్దనార్యు సత్కవిత్వ ఫక్కి 76

ముక్కు తిమ్మనకవి ముద్దుఁబల్కుల తేట
పిన్నవీరన మధుబిందు పాక
మరితి చాది చిత్ర మంకించు చందంబు
శ్లేష శబ్దములను జేర్చి గూర్చి
భట్టుమూర్తిగాన పరతఁ జొక్కింపంగ
నెంచె కాని మాత యెఱుకఁదప్పె!
సూరనార్యుఁ డదియుఁ జూచి కల్పించెను
నూత్నకథను జొన్పి, నూత్నశయ్య.
పిల్లవాని మధురపేశల కల్పనా
లసిత పదములంచు లలన గొంత
సేపు వినియు, మఱపుఁజెందె కళాపూర్ణు
గాథ, యంత గల్గెఁ గలకలంబు.
మొగముద్రిప్పి చూచె మోహారంబున కొగ్గి
'తల్లికోట' యొద్దఁ దనయులెల్ల
రామరాజుక్రింద రణధీరులై మించి
యవనసేనఁ గొల్లలాడు టెల్ల.
ఒక్కటిగ ముహమ్మ దోర్వీపతులు, పోర,
రామరాట్శిరం బురస్థలంబు
వీడె ఖడ్గధార; విచ్చె హిందూసేన,
జయముఁ గనిరి మ్లేచ్ఛజనత యనిరి.
చేరె దివ్యదీప్తి, జేగీయమానమై
మాత దాక్షిణాత్య మహికిఁ దరలి.
చేమకూరి కవియుఁ జింత దీర్చుచునుండ
తత్త్వములను బాడె త్యాగరాజు!

అప్పు డెటకేఁగినాఁడ నాంధ్రలక్ష్మి యనంత
రూప విభవ యనుచు, రూఢికెక్కు
నాంధ్రదేశగత మహాజన హృదయంబె
యామె వాసభూమి యనుచు, నేను— 83

IV మ్లేచ్ఛసేనలు పంపపై మిడిసిపడఁగ
బాలకు ల్నిదురింప నుయ్యాల లూఁచు
భామ లెందఱు తత్తరలై పరువులిడిరొ?
తల్లులను వీడి యెందఱు తల్లడిలుచు 84

నేడ్చిరో బాలకులు రిపులెద్ధియొ కొట్ట?
విభుల బిగియారు కౌఁగిండ్ల విడువలేక
స్రుక్కి వసివాడి పరుగిడి సోలి యరుల
చేతులకు జిక్కి మానంబు జేద్వడంగ 8

పంక్తికంధర గ్రస్త రంభావిధాన
దీనలై ప్రాణములొ్వని దానఁజేసి
కార్చిరో నీరు తరుణులు కనుగొలుకుల
నెడలి గండంబుపై జాఱ నెంద ఱపుడు? 86

ఫెటిఫెటిల్లను ధ్వనుల నాభీల కీల
లెల్ల వలఁకుల ముట్టిన నేది తెరువు
గాన కెందఱు మందిరాంగణములంద
మ్రిందిరో పుత్రపౌత్రులు మాడఁ గనుచు? 87

ఎన్నిదినముల నుండియో యేర్చినట్టి
రత్నరాసులఁ జూచి వర్తకులు విడువ
నేర కట్టులె తురకల ఘోర కాఁడ

నంబునకు మ్రగ్గి రెంద రనాథలగుచు ?
ఏమి యనుకొన్న వచ్చెడి దేమి ఫలము ?
కళకు తురకల వేడికిఁ గరఁగి విజయ
నగర తుహినోపలము జేరె సహ్య తుంగ
భంగ తుంగభద్రా సరిత్పథమునందు !
హాయి ! హాయి ! శ్రీకృష్ణరాయాధికార
గరిమ బెరిగిన విద్యానగర వరంబు
వింత భావంబులకుఁ దావు వెదకఁజేసి
యడలు గుడుల గోడల తిట్ట యయ్యెనయ్యొ !
ఉత్కలాధీశు నిర్జింప నుద్గమించు
నేన్గులకుఁ బట్టులైనట్టి వీ గృహములె ?
వల్గు ముఖ్య విచిత్ర ధావన విశేష
జాల మెఱిఁగిన మావులశాల లివియె ?

మంత్రి తిమ్మరుసుఁ గూడి మంతనమున
దండనాథుల వేర్వేఱఁ గలచి యరయు
రాయల రహస్య సౌధాంతరంబు లివియె ?
ప్రకృతి వర్గంబు పౌర సభ్యప్రకరము
తోడఁ గూడి వసింప సంతోష చిహ్న
తాస్య వనరుహుఁడై పను లడిగికొనుచుఁ
గొలువుదీర్చెడు కృష్ణరాయల ప్రియంపు
సభయు, త్రిభువన విజయాంక సభయు నివియొ ?

అనుచుఁ బాడుపడిన మందిరాంగణముల,
అందమెల్లఁ జెడిన గృహాళిందములను,

భిక్షుమని కంటఁబడెడు గబ్బిలపు పిండు
లంటియుండెడి, రాడ్భవనాంతరముల, 94

చుట్టు గళ్ళికల్లను నిండి చొఱఁగరాక
కంటకావృతంబయి చంద్రకాంత శిలల
నిర్మితంబగు నుత్తుంగ నిలయ హర్మ్య
వాటికలఁ గాంచి యడిగితిఁ బ్రశ్నలెన్నొ ! 95

ఇసుక తిన్నెల లోపలి యిండ్ల నెంచి
రాతి నొకటఁ జెక్కిన సువిగ్రహము లెంచి
స్తంభములఁ బొల్చు మూర్తుల సరణి నెంచి
యాంధ్రశిల్పుల యౌన్నత్య మాత్మఁ గంటి ! 96

మహతిఁగొని నారదుం డేగు మార్గమందు
వచ్చుచుఁ గాన మొనరించు టచ్చుపడగ,
చెలఁగి వీరవరులు కురుక్షేత్రమందు
నిలిచి బవరంబు సల్పుట నిజముగాఁగ, 97

రాసకేళీ విలాసంబు రాజిలంగ
ప్రాణములతోడఁ జిత్రింపఁ బడసినట్టి
శిల్పి నెంతని పొగడి హర్షింపగలము ?
ప్రభువరేణ్యుల నేమని ప్రస్తుతింప ? 98

పతిత రక్షాప్రవణు విరూపాక్షుఁ గాంచి
మైథిలీ స్నానపూత మంభస్తటంబు
జానకీ రామలక్ష్మణుల్ సరసఁగూడి
వెలయు చక్రతీర్థపుఁ బ్రాంతములనుఁ జూచి, 99

ఋశ్యమూకాద్రి శిఖరాన, నింత నిల్చి

ప్రథమ కృతికృత్య హేవాకి, హామలూరు
తనయు, స్మృతిపథంబునఁ గొంత తడవి తెలిసి
కనుల బాష్పంబు లురల వెక్కుచును మరలి,
యరుగు నుత్తుంగ తుంగభద్రాపగ గని,
తల్లికోట పోరాటలో నెల్ల రాంధ్ర
జనులకుఁ వంచనముఁ జేయఁజనునె? యనుచు
సిగ్గుచెందినదో యన నగ్గలించు
వక్రగమనంబుగల నదీవనితఁ జూచి,

అలఘు ఫేనహాసముల, నీహార బిందు
శీకరాసార గాఢ నిష్ఠీవనముల
నుత్పతన్మీన రుచి నయనోత్పలముల
చారుతర తరంగ రవ ధిక్కారములను

చూచువారికి నభ్రంబు సూపునట్టి
యమల పులినాత్త తుంగభద్రాపగాంబ
యొడ్డును దరించి, యవ్వల నున్నయట్టి
యంజనాదేవి గుహ జూచి, సంజెవేళ

రమ్య పంపాసమాఖ్య సరస్సు జేరి
రసమునవల లక్ష్మికిని హారతులనెత్తి,
తత్త్వవేది పురందరదాసుఁ గొల్చి
పొల్చితిని నే గభీర ప్రబుద్ధమతిని.

V భానూదయమ్మై పగలు బయలుగా
చక్రవాకి పతి సరస భజించును,
మాకందములఁ మలయుచు నుండును

చలదళి వృతములు పుంస్కోకిలములు 105
కాసారములఁ గనువిం దొనరగ
రమణీయములగు రాజహంసములు!
నీలాంబుదములు చాలై మొఱయగ
నీలకంఠములు నెఱపెడుఁ గేకల! 106

చల్లనివెన్నెల శశికళ జల్లగ
చాతకంబులును సంతుష్టినిగను!
పరమమునీంద్రుల పాలిటి బ్రహ్మము
నోంకారమునం దొలుకుచు నుండును! 107

నవ యౌవనమున నవయు గృశాంగికి
మోహామెసంగు సముద్రము చాడ్పున!
మానవాభ్యుదయ మహనీయోహల
సత్కృతి యుల్లము సంతోషించుఁ. 108

ఆ ది ప ర్వాం త మం గ ళ ము:-

ఆకాశంబును నిట్టిదట్టిదని మాట్లాడంగగానట్టులే,
రాకాజృంభిత మబ్ధిరూపు దెలుపఁ రానట్లె, విద్వాంసులుఁ
మూకీభావమునొంది మెచ్చిరెవనిఁ, మూర్ధాభిషిక్తు ల్మనో
వాకంబుల్ బఠియించి, రాయతిని ధీవార్థిఁ, బ్రశంసించెదఁ 1

సాధుశ్రోత్రియులుఁ గవుల్ సుజనులుఁ సంతోషముఁజెంద, సు
త్సేధశ్రేయము భారతీయమతి సత్సిద్ధాంత మాచారముల్
బోధంబైనవి మాత్ర మీకృతిగతిఁ బూరించె - క్షంతవ్యుఁడౌ
బోదార్కేందు కవీంద్రుఁడుఁ - సుమతులుఁ బోషింపుఁ డీకావ్యముఁ.

ఓం తత్ సత్

శ్రీ రస్తు

పంపాభారతము — సభాపర్వము

మున్నుడి

తాను, తనకంటె నితరము నను రెండు విధములయిన విభేదమే మ
వుని ప్రతిచర్యకును మూలభూతమయి యొప్పుచున్నది. వ్యక్తి, తన యనుభ
ననుసరించి, కోర్కెలను పొందుటకు తనకంటె నితరమయిన దాని నుపయో
ంచుకొనుచుండును. వాఙ్మయము కొందఱికి జీవనాధారము. కొందఱి
కీర్తి సంపాదనకు హేతువు, మఱి కొందఱికి ఆత్మీయమయిన రాగద్వేషము
తెలిపఱచుకొనుట కవకాశము. ఇట్లే భిన్నములయిన యుద్దేశములకు ప్రయో
జనములకు రచయితలు ప్రవర్తించుచుందురు.

శ్రీ వేంకట నారాయణరావుగారికి, ఆత్మీయమయిన, యనుభూతి
నిర్మలమయిన సత్య స్వరూపముతో, తెలిపఱచుటయే, రచనా ప్రయోజ
మని నాకు తోచుచున్నది. వీరి రచన లట్లే తెలసినవి. కేవల రసమయ
మయిన వీరి నాటక సంస్కారము విమర్శనాత్మకముగా, చరిత్ర వివర
పూర్వకముగా నాంధ్ర వాఙ్మయ చరిత్ర సంగ్రహరూపమున తెలువడిన
అక్కడీ వ్యక్తి. కవి యనేది! అశోక సమ్రాట్చరిత్రమున, నీయన దృష్టి
లోకానుభవమున, అంతరంగిక దృష్టివలన, భిన్నానుభూతి సమన్వయము
సుస్పష్టమయి పరిణతమయినది. అశోకచరిత్రము, దివ్యమైన స్వరూపము
తెలువఱిచి, ఆ తేజోమూర్తిని లోకుల కందించినది.

నేటి యీ పంపాభారతము ఒక విచిత్రమయిన గ్రంథము. ఇది విజయ
నగర సామ్రాజ్య చరిత్ర. ఇందును శ్రీ విద్యారణ్యమహర్షి స్వరూప చిత్ర
ములో, కవిగారు, కృతకృత్యులగుటకు హేతువు — వారి ఆత్మసాక్షాత్కార
శ్రీ విద్యారణ్యాదులతో వీరికి తాత్కాలికాభేదము — "నేహనానాస్తి కించన"

"జీవో బ్రహ్మైవ నాపరః," "ఐతదాత్మ్య మిదం సర్వమ్" ఇత్యాది శ్రుతి వాక్యముల భావము, వీరిలో పరినిష్ఠిత మగుటవలననే కలిగిన దీపని.

ఇక కావ్య బహిరంగ రూపము — నేడు దేశచరిత్రను చంపూకావ్యముగా వ్రాయ యత్నించుట — ఇది కేవలము నూతనముగాదు. మన పురాణములలోనిదే — కాని విస్మృతమయినది. చారిత్రక పురుషులను గ్రహించి, యీరీతి రచనచేయుట యొక క్రొత్తయని చాలమంది యనుకొనుచున్నారు. ఇది పాత క్రొత్త — అనగా — ప్రాతదానిని మఱల బయటికి దీయుటయే! అట్టివానిలో, శివభారతము, ఆంధ్రపురాణము, అశోకచరిత్ర — పరిచితములే! ఈ పంపాభారతము నాచాయయే.

ఇందు కావ్యధర్మము, దేశచరిత్ర, సత్యశోధన, వేదాంత విజ్ఞానము కలిసి మెలసి యున్నవి. "నానృషిః కురుతే కావ్యమ్" — అని పెద్దలుచెప్పిరి. శ్రీ నారాయణరావుగా రట్టి కావ్యములు వ్రాసినారు అని నేననుచున్నాను — లోక మీ యుత్తమగ్రంథము నుపయోగించుకొందురు గాక!

శ్రీ విద్వాన్ జి.జె. సోమయాజి, M.A.
(Head of the Department of Telugu
Andhra University.)

వాల్తేరు
3_3_59



శ్రీ ర స్తు

శ్రీ స్స

ఈ గ్రంథ ముద్రణమునకు ద.

కమ్మ రైతు ర

శ్రీ రేణుమాకులపల్లె-

పెద్దరావ

శ్రీ పంపాతీర కోదం

ఆయురారోగ్య జయ

యశ్రాంతము బ్రో

శ్రీరస్తు

పంపాభారతము — సభాపర్వము

ఆదిఖండము

శ్రీ మాధవాచార్యుల బాల్యము

నాంది:-

తునెకానిది, మొట్టమొదల్
గొనములు మూడేచకుండ, గుట్టుగ దనలో
గను నెది, విషయాతున్నము,
ననఘుంబది, జోతి, యిచ్చు నవ్యయసుఖముల్.

భైరవిరాగము - ఏకతాళము - గేయము (తేటిపాట)

పల్లవి:-

మగలు తెలుంగు లపారధీరులని మాటికిమాటికి
పాడు ఝుంఝుం తేటి! పాడు ఝుంఝుం,

పదము:-

కవిసెను చీకటి! దవిలె నుపద్రవ నివహాము! మ్లేచ్ఛులె
పారు తేటీ! దవ్వు పారు తేటీ
తూరుపుదిక్కున నీరదగర్భము, దూరిన శంపను
చూడు తేటీ - పైన చూడు తేటీ
వర్షము గురిసెను - హార్షము లొదవెను ధర్షితు లరులును
చాటు తేటీ - జయము చాటు తేటీ
అదె విద్యారణ్యము తుదిమొద లగణ్యము భారతపు పుణ్యము
పల్కు తేటీ - గీత పల్కు తేటీ ॥మ॥

వేదరక్షా విమత వాదిశిక్షా విజయవాడ నక్షత్రం
చేరు తేటీ - యతిని చేసు తేటీ
విజయపు నగరము గజప భీకరము కాశిన కర్తో
తీడు తేటీ - మీసాల్ తీడు తేటీ
నిగమ వ్యాఖ్యానము సుగమ సామ్రాజ్యము విగ
వేడు తేటీ - శక్తి వేడు తేటీ
సద్యోపాపహారము విద్యాశాంతి భరిత విద్యార్ణ
మీటు తేటీ - వీణ మీటు తేటీ ||

బ్రహ్మేంద్ర యతి వృత్తాంతము

"దుంధెవాడి"లో జన్మించె, ధూర్త కర్మ
ఘుండు, విష్ణుపంతనెడు బాలుండు, నతని
ద్వాదశాబ్ద వయస్కుని, తల్లిదండ్రు
లిరువురుఁ బాసి చన వటు విరవు లేక

దేశ దేశముల్ మూడేండ్లు దిమ్మదిరిగి
లేమియను చిమ్మచీకటి, నేమి విఱుగు
బండివలె, నిరాశాహతి బగిలి, నిట్టి
కాశిలో విశ్వనాథ నివేశము కడ.

అచట జ్ఞానేంద్ర యతిరాజు సంఘమిముగ నె
య్యాశ్రయంబుగ బ్రహ్మవిద్యాసముండు
వడుగు, నిత్యంబు వేదాంగపారజలధి
దోఁగి, సచ్ఛాస్త్ర పారంగతుండునయ్యె.

యతివరుండును బ్రహ్మవిద్యాత్మ దీక్ష
నొసగ, బ్రహ్మేంద్రుఁడను పేర నెసఁగి
విష్ణుపంతు, సర్వత్ర పూజ్యుఁడై, పడసె కీర్తి
నవల సుక్షేత్ర తీర్థంబు లన్ని యరసె. 6

తుట్టతుద కాతఁ డాత్మసంతుష్టి నెనసి
పరశురాముండు మున్ను తపంబుసల్పె
నెచ్చటచ్చోట పదిరెండునేండ్లు దీక్ష
దొరయ, సుధ్యానయోగంబుతో దలిర్చె. 7

పరశురామాఖ్య సుక్షేత్ర పదమునందు
మఠము నాశ్రమమున్ జనమాన్యమయ్యె
అదియు "చిపలూను" చెంగట బొదలె గాన
శిష్యులైరి కొంకణ జనశ్రేష్ఠులెల్ల. 8

ఛత్రపతి సాహు మొదలుగా సకలఘనులు
యతికి సువిధేయ సర్దారు లైరి; హస్తి
కనక మాణిక్యముల్ మస్తుగాగ నిచ్చి;
వరయతి పురాతనాలయోద్ధరణ పరుఁడు
ఋణములిడె మిగులెల్ల సత్క్రియలకొఱకు. 9

కోటికి విద్యారణ్యుడు
హాటకమిడె ధర్మరాట్క్రియావసరములన్
మేటి విరూపాక్షుయశము
మీటించెను, భరతభూమి, మేలిమి గనగన్. 10

లక్షలకు ఋణమొసంగియు
నక్షయముగ బాజివిభుని నయ్యోపనులన్

దక్షునిగ జేసి యతియు, సు
భిక్షముగా మహియు మనఁగ బ్రియమొదవిం

మాధవువలె బ్రహ్మేంద్రుఁడు
వేదోక్తతత్త్వవితతిఁ బోధి యొనర్ప౯
సాధితములయ్యె జయములు
శ్రీ ధర్మాదులును సుజనసేవ్యము లయ్యె౯.

గృహస్థుఁడగు మాధవాచార్యుని భావనలు — నిత్య

అద్ది పరశురామక్షేత్రమందు నిగమ
వ్యాఖ్యలను వించు గౌతుక స్వాంతులగుచు
పరమ మతి, మాధవార్య యభావనపు రీతి
యెట్టిదను వటువులకు, బ్రహ్మేంద్ర యతియు
కథకు మాదిరి, యిట్లు వక్కాణ సమర్థ.
ఎలవయసునను మహిమకు నెల్లయగుచు
ప్రకృతిమయుఁడగు విభుని ప్రవృత్తి నెనసి
యొనరు, మాధవాచార్యుని యొక్కరోజు
చర్య యాధారముగ, గథాసరణి సాగ
నపుడు మొదలిడె, బ్రహ్మేంద్రయతియు, నిట
ఒక్క వేకువ మక్కువ నోరసి, తమ్ముఁ
డగ్రజుని వెంబడింపగ నాకులకయి
యరుగువేళ మాధవుఁ డధ్వమందు నాడిన
పరిసర ప్రకృతిని దృష్టి బరపి యిట్లు.

ఇదె యరుదెంచె మాధవుఁడు, నీ సమయాన నవీనశోభ దన్
బొదువ, వసంతలక్ష్మి, పువుమొగ్గల జుట్టునజుట్టి, సౌరభా
స్పద సువికాస హాస, విలసన్నవ పల్లవ వల్లరీ ఫల.
ప్రద బహుదోహదక్రియకు బాల్పడె! పాటున కింతులే నిధుల్. 16

కరమును బాటుపడ్డ వనకాంతకు నించుక సేదదీర్పఁగన్,
వర పరివాదినీ నినద వాఙ్మధురార్ద్ర కషాయ కాకలీ
స్వర విచల "తుహూ" నవరస స్ఫురణామల కంఠమెత్తి యో
పరభృతమా! రసాల మృదుపాదపశాఖల లేజివుళ్ళపై
చరణముమోపి కోమలము జల్లుము రాగసుధా ప్రపూరమున్. 17

అధమ ధనాఢ్యులై, గుడువ నన్నము, గట్టఁగ గుడ్డ చాలమిన్
ప్రథిత కులీనులున్ నిను గరంబును వెంగలిగా గణింతురే
విధియు విరామ మించుకయు వేఁడవు కోకిల! పాడుచుంటి వీ
సుధ ముదమార గ్రోల గనుచుండెడు భోగులు కొందరే కదా! 18

పొలముల గుప్ప రాగితృణమున్ నెరబూఁచిన శయ్యలన్ నిరా
కులమతి, నెట్టజెట్టగమి, కూరుకు చేద్పఁడగా, సహర్ముఖ
స్ఖలితములైన తారల, నిశాసతిజేరఁగ దోలు, నీ ప్రభా
త లలిత కాంతులకు తళ్తళ సాగుచు లేచి జారగన్. 19

ఎండలు మెండుగాగ పగలే యధికంబుగ నుండజొచ్చె పె
ల్లుండుటయే స్వభావముగ: మాఘ్యము వెన్కకుబోయె, దీవలన్
నిండుగ సాగజేసి తననీడ గణింపక బూఁచె మల్లె, యు
ద్దండ సువర్ణదీధితుల దార్కొనె సంపెగపూవు లామనిన్. 20

రాసులుగాక నేలబడి రంగులనీనెడు గుల్కరాలలో
పాసిన పూలగుత్తులవె పాపపుఁలేవడి గ్రుంగి శీలముల్

మాసిన బీదవారివలె మవ్వపు వన్నెల గోలుపోయె, సం
త్రాసము జెంది లేళ్ళగమి దప్పికి నీరముచెంత గ్రాలెడున్. 2
వికృతి వెలార్పకన్ నెమరువేయుచు, గొండొక చెట్టునీడ బ
చ్చిక నెలవుల్ బయళ్ళ, నృపశేఖరులట్ల పరుండి సోగకం
డ్ల కొనలతోడ దోమల నదల్చు నవే బసవన్న, లావులున్
నికటత బాయు దూడలను నెవ్వగ మోరలనెత్తి బిల్చెడున్. 2

కలికి తురాయి నెన్నుదుట గ్రాలగ గట్టును దోల్చు పక్షి, ఘు
ర్ఘలఁ దినగోరి, ముక్కుకొనకోపు టులిన్ టుకుటుక్కటంచు, బో
టులనిడ, గొఱ్ఱెకాపరి, యెటో సులతాంత లతావితాన మా
కలముల గ్రిందవేయగ, నజావలి నమ్మితిమంచు బల్కెడున్! 2

ఇంద్రధనుస్సదే! కను మహీన విభిన్నరుచి ప్రణాళికా
సౌందర్యము! తెల్లనామొయిలు చక్కియనంటె, మనోజ్ఞనృత్య ని
స్తంద్రు, సుమాసమన్వితుని సంస్మృతిఁ బేర్చి, వియద్గతంబులీ
యైంద్రియక ప్రపంచ జనితాద్భుత దృశ్యము లీశులీలలౌ ! 2

శ్యామల శాద్వలస్థలి, గ్రేళ్ళువాఱుచు
లేళ్ళపిల్లలు నాట్యలీల జూప
ప్రసవ భామల కేళ్రివ, భసలముల్ ముదితులై
ఝుమ్మని వలపుల సొగసు బాడ
మంతనమ్ములకు, శకుంత కాంతలు వల్ల
భుల బిల్చుచున్ బ్రీతి పొల్పుదెల్ప
పల్చని కిసలయపాళి కేల్మోడ్పుల,
గున్నమామిడి చేరఁ గుంపు గొల్వ

దక్షిణ, మరుత్కిశోరు లుదార డోల
లెక్కియాఁగగ, చలువల కిరవు నెఱయ
ప్రకృతియు, వసంతు నుద్యానవాటిలోన
ప్రకట సంసారిణి గతి సంభ్రమము జాటె. 25

కాలము జాఱుకొద్ది, మమకారములున్ దిగజాఱు, గన్నఱల్
బాలుడిపోవగా బ్రకృతి బాష్పము లారు, కనీనకవ్రజం
బోలి సమస్త కష్టముల నోర్మిమెయిన్ భరియింపజేయు, ధీ
శాలియగున్ మనుష్యుఁడు కృశత్వము బెంపును నీవె కాలమా! 26

అల్లాడన్ బనియేమి? కర్మలవి వ్యత్యాసంబొ, క్లిష్టంబొ, సం
పల్లాభంబొ, వెలార్చుచుండె, నెపుడున్ - పాపంబొ, పుణ్యంబొ?
యుల్లం బచ్చెరువంద, జిత్రఫలమేదో యబ్బు! పంకంబునన్
ఫుల్లాంభోజము, భోగిలో విషము నుద్భూతంబులౌ చందమై. 27

మానక కర్మదేశముల మల్పుల బుట్టు ఫలంబు లన్నిటన్
లీనవు కాలరూపిణివి! లెక్కకు మిక్కిలి వంతపుండ్లపై
నీ నవకోమలాంఘ్రులు గనీసము మోసినజాలు! ఔషధం
బై, ననలెత్తి క్రొత్తవగు నర్థములన్ మది యూఱడిల్లెడున్. 28

అక్షయ, యీయెడన్ జరుగు, హాయన మేమి యరిష్టమానొ? ర
క్తాక్షినె యోరుగ ల్పతన కష్టము మూఁడెను: రౌద్రినుండి యే
దో క్షయవార్త యాంధ్రతలి దోఁచుచునే మది జిచ్చువెట్టె నీ
శిక్షణ మేగతిన్ దొరయు? చెప్పగ నేరికిసాధ్యమయ్యెడున్. 29

వేదవిధానము ల్సమసె - విప్రకుటుంబము లార్తిచెందగా
వేదపథంబు మృగ్యమయి విద్వపు లాటవి జెన్నుఱంగ; ద

న్నాదృతి నుద్ధరింపుఁడని భారతమంతయు గుయ్యిడన్ శుభో
త్పాదక కోవిదుం డెవఁడు దక్షుఁడో? ధర్మము, నా మో బ్రో

ఆ మహామదు బిన్ తుఘులఖుఁ,
డేమార్గము దొరికి కూవాఁడో? యేయేస్పృహ తే
బాముల బడువారో! కటా
తామసమును వీడి హరుఁడు దయఁజూడఁడో కో.

కచో వృష్టియు! నొక్కెడన్ దరుణసూర్యుం డుబుడచ్చ
ందకటా! నీలభుజంగ మొక్కటి విహంగాండంబులన్ నే
కటాటోప ఫణాగ్రమున్ పయికిఁ గ్రవ్వింపన్ శకుంతాం
కలారావము హెచ్చె! హా!! మృగయుఁడున్ వేసెన్ నసన్
స్తకమే వ్రీలిపడంగ! వింతలవురా! సర్వంసహాసృశ్యపు

ఈ పులినంబునం దుదయమే పెరుగమ్మగబోగు నొతి, నే
దో పరమాప్త భావరస మూరెడి పల్లెల పాటలన్ నుసు
సొంపిక బట్టి పాడి రదె సోయగఘం జనరాంద్రపు, గొల్లెనల్
దాపుల జేరి పెన్నెమటతగ్గి లలాటపు జుక్క లారగన్.

ఇళ్ళకుబోవ గర్షకులు నెద్దులపై నొగలంటియున్న పె
న్మళ్ళను విప్పఁజూచిరి, నభోమణి శృంగము నెక్కెసిల్చె! ని
స్త్రళ్ళకు మజ్జియాకు లిఁక జాలును తమ్ముఁడ! లెమ్మ గుళ్ళ
కిళ్ళను మూతు రర్చకులు; క్రిందికిరమ్మని చేయిపీచుచున్.

సన్నని దేహ ముచ్చభుజ శాంతవిలోకనముల్ విశాల వ
క్షోన్నతి, దీర్ఘబాహువులు, నుత్తమ హేమరుచిప్రసన్నతే
చెన్నుదలిర్చు భూమిసుర శేఖరుఁ డాతఁడు పాంపిచేయువన్
గ్రొన్ననలెత్తు తోఁపుకడ గ్రొవ్విన గుజ్జువటంబు చాయలో.

చెట్టుపయినున్న తమ్ముని జీరి; పుడమి
జెదరిసట్టి పత్రింబుల జేర్చి, కుప్ప
లైన, తోడిమలఁ జంటించి, యానునట్లు
పఱచి, సంచినుంచి, వటాంఘ్రిపమును మ్రొక్కి. 36

"భోగినాథా! యదేమి? నీవును దరస్మి
తాననుండ వైతి" వటన్న "మాధవమహర్షి
యుద్యమపు రొట్టెయును, ననాహూయమాన
లాభమౌ నేతిలోబడి శోభఁజెందు". 37

అనఁగ నాలించి, యీషద్విహాస భాసు
రాస్యుఁడై, మాధవుఁడు దేనినాశ్రయించి
పల్కెనిట్లు? మహర్షినే? పడుచువాఁడ!
కొంటెవైతివి చాలింపు మింటినంట! 38

అనుచు సదలించి యేగెడు నన్న యడుగు
జాడ జనుచుండు ననుజుండు, "సరిగ నపుడె
మహమదీయుల దాడిని స్మరణఁదార్చు
నీకు విహగావనంబు కంటికిని బడదె?
ఎచటి మృగయుండో? ఫణి నేలనేయలేదె? 39

ఏతమన బైకి క్రిందికి నెక్కిదిగెడు
నీ కనుబొమల్ గుదుటఁబడి నిల్వలేదె?
శ్రుతులు దాత్కాలికంబులు, సూనృతార్థ
విస్ఫురణ లంచు మున్నీవ వినుపలేదె?" 40

మెల్లగా నిట్లు నుడివిన వల్లెయనుచు
"కవిత జెప్పఁగ వలఁతివైతివి, కుమార!"

యని రయాన, విరూపాక్షు నాలయంబు
దరిసి, లోనికి జనిన మాధవుఁడు, సాయనుండు
నందించు, శుభాశీంబుకుండికఁ గొని.
కరయుగంబును బాదముల్ ప్రక్షాళితముల,
ప్రోక్షించె యంచున దడిఁజార్చి యీశు
సన్నిధిఁ జొచ్చి యర్చకుల్ సారెచూపు
హారతుల జొక్కి తీర్థ తుష్టాంగుఁ డగుచు.
"అమ్మహితుఁడె, పాతిక, వయస్సయ్యు, లోక
బాంధవుండు ! సజ్జన మనః ప్రాణవిభుడు
మాధవ మహర్షి ! యోగ సమాశ్రయకాయుఁ"
డనుచు నగ్గించు జూపఱ సరసి నేమ
మడుగుచుఁ స్వీయగృహమును కంతఁ జనియె.
పంద్రెండునూర్లు నిర్వదిమూడు వర్షముల్
శాలివాహన నృపు శకమునందు
శుభకృత్తులో దొలిచూలు శ్రీమతి మాయ
ణాఖ్య దంపతులకు నాత్మజుండు
వనజాతభవునంశ వర నిగమాగమ
వేది మాధవసూరి వృషభుఁ డుదితుఁ
డతని తమ్ములు సాయనాచార్యుఁడును, భోగ
నాథుఁడు జ్ఞాన సనాథులగుచు
గొలువ ధర్మోద్ధరణ శక్తి కలితుఁ డాత
డుర్వినుతుఁడు, విద్యారణ్యయోగి ! యోగ

భాగి! శీలానురాగి! శుభప్రజావ
నేద్ధ భాగ్యైకభోగి ప్రసిద్ధుఁడయ్యె. 44

దీక్ష, గురుత్రయంబుకడ దివ్యమనీషయు, వేదశాస్త్ర సం
శిక్షిత పాండితీ విభవ శిష్టతయుఁ గని, యారితేరగా,
నక్షయ నామ వర్షమున కబ్దము లిర్వదియైదు జారె, స
త్య క్షమలుఁ దపోనిరతి త్యాగము లాతనిరూపు గైకొనెఁ. 45

అనురూపము, ననుకూలత
యనయం బ్రతిమభక్తి యనురక్తియు నిం
చినయువతి, వీతిహోత్రయు
దన యిల్లాలుగ నతండు, ధన్యతబొనరెఁ. 46

వేలును లక్షలై జనులు వింధ్యముక్రింద వసించువారు, ను
ద్వేల భయార్తి దక్షిణపుదిక్కె శరణ్యముగాఁగ వచ్చి, యీ
శాలయ పార్శ్వముఁ దొఱఁగి యాశ్రితవత్సలు మాధవాజ్ఞ చేఁ
గ్రాలి, నికేతనంబులను, గట్టిరి, హంపి పురోపభూములఁ. 47

బాజీరాయఁడు బ్రహ్మేంద్రయతిని దర్శించుట.

అని బ్రహ్మేంద్రుఁడు, వేదభాష్యరుచిర వ్యాఖ్యానసూక్తిఁ దమిఁ
విను, శిష్యార్భక పంక్తితో బలుకు నవ్వేళఁ, బృహద్వాజి వీ
పున, జీనుఁ గదలాడ, గ్రిందడిగుచుఁ, భూదేవుడుఁ మంత్రియుఁ
ఘనసేనానియునైన, బాజిపతియుఁ, గైమోడ్పులఁ డగ్గఱఁ. 48
శ్రితునిఁ, వీరవరేణ్యసన్నుతుని, బాజీరాయనిఁ జూచి, సాం
ప్రిత సంప్రశ్న పురస్సరంబు, జిరుచాపఁ గూర్చొనంజేసి, స
త్కృతిఁగల్పించి, ముగించె ఋగ్వివృతి, వాగీశాది దేవాత్త సు

ప్రతి, బ్రహ్మేంద్రుఁడు; శాంతిపారతతియున్ వర్తిల్లె...
వచ్చిన రాజ భృత్యులును, బౌరులు, సంస్తుతులున్ ...
నుచ్చ సువర్ణపీఠిపయి నున్నతదండము జేతఁబూని, ...
నొచ్చములేక నెల్లర సహోదరులట్లు పిలిచి యాత్మ ...
జెచ్చెర వడ్డనల్మిగియజేసి యనంతర మా యతీంద్రు...

హస్తోదకముల సుకృతి
న్యస్తములన్ గొనియు, మాధవాది నుతిసుధా
విస్తృతి, బాలనుగోరి, స
మస్తుల భుజియింపుఁడనుచు నుగుడన్ ను...

కలమాన్నంబును, మాహిషంబుదధి, ...
ల్లలితం బామ్రపు ముద్దపప్పు, రసముల్ ...
రెలు, మిన్నప్పళ మూరుగాయ, వడియాల్, ...
బలరన్ భోక్తలు నుల్లసిల్లిరి, మహాభాగ్యంబుగా ...

నల్లేరువరు గెంతో నాణెంపు రుచి గొంట్ ...:
నల్లపు బచ్చడి యంతేనీటు?
విగద మావులనేయి! సొగసైన విస్తళ్ళ
ఎద జల్లనన్ జేయు హిమజలములు
మఱి చాలునన బలుమారులు వడ్డించు
ఛాత్ర జనాలు విశ్వాసపరులు
ఫరియన్నమున్ మాకు వలదంచు జేమొడ్డ
నోరులకు రొట్టెలు సరటికూర !
యనుచు వేత్వేఱ నగ్గించి రందరతిథు
లంత భోజన యజ్ఞంబు నంత్యమయ్యె.

పహానివరుఁడు, గోక్షీరముల్ మాత్ర మాని
పస్తుఁదీర్చె నఖండతపస్వి యతఁడు!. 53

శ్రీరామనవమి పారణ
మారాధన పూర్ణమై, సమారాధనలున్
బూరితములయ్యె భూసుర
వారంబులు, నితర భక్తవర్గము పొగడన్. 54

అంతట నపరాహ్ణమునన్
జెంతనె కూర్చుండి, బాజి, చిమణాజి యుతుం,
డెంతయు నమ్రతఁగల వృ
త్తాంతంబును జెప్పి, యతియుఁ దత్పరత వినన్. 55

పర్షియకున్ రాజగు, "నా
దిర్షా" సైన్యముల బంపె, దెరువుల గొట్టన్,
ఘర్షణలకు సిద్ధుఁడట, య
మర్షముతో, భారతీయ మతనిష్ఠులపై.

పరులు, ఫరంగీలును, దు
ర్భర బాధలబెట్టి, జనుల, స్వమతాన, బలా
త్కరణంబునఁ జేర్చిరి, ఫా
దిరుల మతావేశ దుష్ట దీక్షకు లోనై. 57

గోవా, డయ్యూ, బసాయిల్
నావల కేంద్రకముల బూని నానార్థంబుల్
ప్రోవులుగ దోఁచి రంబుధి
దోవలలో బుడతకీచు దొర లుక్కరులై. 58

వేయియు నూర్లేడును, ము
ప్పైయెన్మిది యేండ్లు గ్రీస్తు ప్రభుని శకములోఁ
బోయెనని, బుడుతకీచులు
సోయగముగ, బంధువులను సోక్కుచు నటుపై

దాయలవలె, నెల్లరుఁ
గూయిడగఁ గూలదోలి, కొల్లగొనిరి, దో
పాయతులు, నిశాచరులుఁ
జేయరు, దుండగము లట్టి చెడు కర్జములఁ.

అన్యమతులని కారాగృహంబు లందు
భర్తలను ముందు బంధించి పాపులగుచు
భోగినులఁజేయ, గర్ష కనాగయూస
లెందఱినో దొంగలించిరి, సుందరులను.

చెప్పవాల్పక దెల్లవా రొప్పుకొనని
యువిదలఁ నిల్పి పైటల, నోరకీడ్చి
యెదలపై, గను మీటుదు రుదిత మోహ
తమము నౌచిత్యరీతుల దప్పఁజేయ.

కన్నుమూయక, వేఁగుచు కాంతులకగు
శీతశార్వరిఁ గాచెడు రోఁతలేల
యిటులనని పసుచులకు దుష్పటుల గప్పి
రాత్రిల బలాత్కరింత్రి గరాసులగుచు.

అలమట బడియు, మానంబు నాస్తిహోవ
వేనవే లాక్రందిశీకులు, వెడలివచ్చి

రార్త్తకథ లిట్టివనుచు నోరార జెప్ప
కొనరు సిగ్గు, సంకటము పెంపున, మునీంద్ర! 64

దొరలు కొందరు మేనిపై దూఁకునపుడు
సురిఁగెడు తురుంభము పూలసోన గురియ
నుఱికి, యొఱనుండి యసిఁ బీకి, వరుస నల్వు
రరుల జెండాడె, చండిక యనఁగ బొల్చి,
యొక కృషీవలాంగన యనియుఁ వచింతు౯. 65

చెఱల బెట్టియు గులముల జెఱుపబూని
పలల మన్నంబు నోళ్ళ లోపలికి దుఱిగి
పస్తుపడ, దప్తలోహాల వాతలేసి
సంజ్వలిత వహ్ని గొందఱ జంపి రంద్రు.
దుర్భరంబులు కష్టాలు దుష్టపీడ
లంటియే యుండె నక్కట హైందవులకు
ఐకమత్యాన పురుష కారాఢ్యు లగుచు
భారతీయులు గా జనుల్ బ్రదుకుటెపుడో ! 6.

అనుచు, జేవురించిన మోము, కనుల మిడుగు
ఱులను జెరగ, దేశికు కెలన బల్కు-
బాజిరాయని వచనము ల్పరమసత్య
ములుగ, దలయూఁచు, చిమణాజి, యలిగె, కలఁగె. 68

బ్ర హ్మేం ద్ర య తి హి తో క్తి.

మునియు నాలించి, మ్లేచ్ఛులు బుడుతకీచు
లొక్క తెఱఁగు, భారతజను లొక్క తెఱఁగు

మతములఁ భాషలఁ స్వజీవితము లందు
ననుచు మున్నాఁడనే పోరుసవసరముల ? 69

కయ్యమునకు నెయ్యమునకు
వియ్యమునకు సమతవలయు ! విధిలేని యెడఁ
డయ్యెక, నెదిరి బలంబుల
నయ్యె లోపంబు లరసి, యణపఁగవలయుఁ. 70

ఊరక బరహింసకు నై
పోరగరా దాత్మభంగముల, ముప్పులలో
వీరులు బవరము లాడిరె
యారాధ్యులు, ధర్మరక్షణావేశముచే. 71

భూతహితంబుగా నడువ బుణ్యము లబ్బెడు, చెల్లియుండియుఁ
భూతవిపత్తు దీర్పమియు భూతవిరోధము సేత, పాపపుఁ
గోతులద్రోయు, ధర్మముల కూడలియుఁ దయయే ! పరస్పర
ప్రీతులు, భక్తిశ్రద్ధలును, ప్రేమ, దయాప్రసరంబులే యగుఁ. 72

దయయదిలేక, శాత్రవుల దారలబట్టుట బానిసీలగా
భయవికలాత్ములఁ దురము బాల్పడిన ట్టిరులఁ గ్రహించుటల్
నయగతి యంచు నమ్మెడు జనమ్ములు బైపడ భండనమ్ములఁ
ప్రియగతి గాదొకో కృప ! పరాజయకారి పరార్థ నీతియుఁ. 73

విమతారాతుల నిశ్శే
షముగఁ దునుముటయె లెస్స, సమరతలమునఁ
సమ కాఠిన్యము వలయును
శమముఁ ధర్మమును జెల్లు స్వమతీయులలో. 74

నుద్ధరింపనగు, బాఘులతో బ్రియమాడవచ్చు, దు
ం నోర్వనా ! నకట జంపగవచ్చిన వాని మాటకున్
రాట పథ్యమొకొ, భావుకమే పరిపంధి రక్షణ
, నీకు ? పన్నగముఁబజ్జ వసింపగ జేయబోలునే ? 75

విధ్వంసియైన గోరీ
నధ్వాన్నపు ధర్మమెన్ని, హతశేషునిగా
పృథ్వీరాజని విడిచియు
వధ్యన్వితుఁడయి, వినాశవశుఁడున్ గాఁడే ? 76

విమతులె ప్రజ యయ్యెడిచో
సమతనె పాలింపవలయు ; సత్యా హింసా
క్రమమె మహోత్తమ మయ్యును
దమియించునె న్యాయ్య మరులదర్పము నాజిన్. 77

పలువుర కహితం బగునది
సలలితధర్మంబు సరణి సాధితమైనన్
విలయమె ఫలము ! అధర్మమె
కలుగున్, ధర్మంబు భూతకల్యాణ మిలన్. [illegible]

దుష్టుల జంపుటవలనన్
నష్టం బెందును గలుగునె ? నల్లుల నళులన్
సృష్టియని విడిచిపుత్తురె
కష్టరహిత వసతి వలయు గాపురమునకున్. 79

చెప్పితిని మున్నె యెన్నియొ
యొప్పుల బెడచెవినిబెట్టి యూరక, ఢిల్లీ

త్రుప్పు దొలిపియు, నిజామున్
ముప్పునఁ ద్రిప్పగల దఱిపి పోరుడుగుదువే ?

ఈదున్ జోడును దోడునీడలయి, మీఁగే పోరిలో ని
గోడున్ గూడి రిపుప్రకాండములు, నుగ్గున్ నూకలై
వేఁడన్ వచ్చిన యంతమాత్రి కుటిలున్ వీడంగ బోన్ని
వ్వాఁడే పిమ్మట దాడివేసిన, ఫునర్వ్యాసంగమున్
వికల స్వోత్కర్షయుతం
బకుటిలమా కరుణసూపి, యరిరాడ్గణమున్
జకితుల జేయని నీవెర
వకటా ! సంకెలయె పిదప స్వావని కనుచున్.

అన్నయు దమ్ముఁడు, నిర్వ్యారు
నున్నయ పథరీతి దెలిసియున్ గితవులపై
మన్నన సూఫుట దగదని
విన్ననువున జెప్ప నొప్పి వినుచుండంగన్.

మునియు రహస్య విషయముల
కనువగు యోజనల నుడివి యంతట బాజీ
యనుజుఁడు చిమణాజియు దన్
గని విద్యారణ్యమాని కథ యెందులకై.

దడవితి రని ప్రశ్నింపఁగ
నుడివితి వేదార్థ వివరణోద్యమి ఘనునిన్
వడుగులకున్ దెలియ నతని
యడుగుల జాడలనె నీతి నాడితి మునుపున్.

రాజసికులు వీరాగ్రణు
లోర్జ స్వార్థంబువిడువ రుద్ధతి దమలో
నాజుల గల్పింతు రనియె
సాజంబగు రాజ్యరచన సాగించుటకై. 86

హరిహరునకె బట్టం
బిరవై యుండంగ బెట్టిరే, తమ్ములచే
పరసీమల గెల్పించియు
వరగతి వారలనె రాజ్యపతులుగ జేసెన్. 87

విద్యారణ్యాజ్ఞయె, యన
వద్యంబుగ నమ్మి వారు, హరిహర సామ్రా
జ్యోద్యమ సాధకులగుచున్
సద్యస్సుఖమూని, ధర్మసంరక్షకులై. 88

నెగడియును, మాతృభూమికి
వగ పుడిగించిరి ! తదీయ పథ మనుకృతమై
ప్రగతిని జూపు ; శిరోమణి
సుగతిన్ బాజీశు గొల్వజూచిరి పతుల్. 89

పునహా, ఛత్రపతి "సాహు"చే బూతమగుడు
ఘూర్జరంబున "దామాజి" కోలుకొనియె,
"హోల్కర్" రిందోరులో సుఖమొసర, నాగ
పురమునందు "రఘోజియు" బిరుదువడసె
గ్వాలియరునందు "సింధియా" క్రాలుచుండె. 90
వీర లేవురు బతులు నుదారు లగుచు
బాజిరాయని కూతగా బరగి ప్రగతి

శీల కార్యప్రణాళిక కాలవాల
మైరి! దీనిమూలము మాధవార్యసీతి!

అని బ్రహ్మేంద్రుడు వల్క సంతసముతో నార్యా! యుక
బును దాఁపై పడునంత దాక పిలుగన్ బ్రోతాన్స హాయుక
య్యానఘుం డేమియొనర్చె సంపకడ? విద్యారణ్యుడే డెక్క
తని యాజ్ఞాచిత ధర్మ మేగతి సమృద్ధంబయ్యె? దెల్పన్

వినుతికి నెక్కినవగు, స
జ్జన చారిత్రములు లోక సౌజన్యాకర
స్వాన వీణలు, శ్రేయములన్
నినుచు ననుకరింప విజయ నిశ్శ్రేణులుగా.

ని, చినమంత్రి వేఁడగ మహామతి మాధవియు నల్లియాం
పనుజుల వీడుకొల్పె సభ దాద్మృతి; సన్యాస నొక్కనా
క్తినిరతుఁడౌచు నాశ్రమము క్రేవ నటన్ విరూపాక్ష చేర
దిన తులసీవనంబునకు జేరువ నొక్క కుటీరవాటికన్.

ఆత్మృత చిమణాజి, వినన్
చేతనులు ధరింప సత్వసిద్ధిద సుగుణ
ప్రోతము, గిరిశ గృహీతము
పూతమునగు పంపచరిత మునియున్ దెలిపెన్.

పంపామాహాత్మ్యమును, బ్రహ్మేంద్రుడును ముముక్ష

పంప మహాతపంబు, బెనుపన్ స్మృదుఁ డెంతయు సంతసి
వింపుగ ధాత పెంపున నహీనరతిన్ భజియించి నేను పా
పింపఁగనో యటంచు మురిపింపగ, గన్నులువిచ్చి, సర్వ

బెంపుగనన్ బినాకి పదపీఠమునన్ దలవెట్టి యిట్లనెన్. 96

వరద ! భవత్కృపాకృతియె పాచె నితాంత దురంతచింతలన్
వరుఁడవు నిన్నె కోరితి గవాంపతి నందియు నెట్లొ యట్టులే
వరవుగ నన్ గ్రహింపు మురుభక్తిని నీ కుపచారము ల్సదా
నెఱపుదు నీకుఱంగట ; గణింతు నిదే శతకోటిగా మదిన్. 97

అనియాడిన నవ్వి, దయా
వనధి "విరూపాక్షు నన్ను వర్ణించితి వీ
వు నదే నామముతో నిట
మునిసేవల నందువాఁడ ముగుదా! యిదియున్. 98

దక్షిణ కైలాసంబుగ
నక్షీణ తపోవిభూతు లమరించుచు, ది
వ్యక్షేత్రంబయి పొలుచున్
మోక్షదుఁడై రఘువరుండు ముందిటువచ్చున్. 9

అనియు, మహేశ్వరుఁ డచ్చోటు
నెనసిన లింగాంతరంబు నెద్దిన మొదలా
యనిమిషులును మానవులున్
దనిసిరి, పంపావిభుండు దనరె వరదుఁడై. 100

అది "కృత" మా యనంతరము నంజనకున్ జనియించె వీర్యసం
పద బొలుపారి భావివిధి, పావని, త్రేతను, రామదూతయై
ముదిమిని, వంగియున్, శబరి మోదముతో రఘునాథురాకకై
పాడ యెదురుండగా, నెదురు జూచుచు వేచి వసించె నచ్చటన్ 101

మర్కటేశు నర్కజు గాచి మైత్రినేచి
వాసిగనె రాముఁడు మతంగవాసి యగుచు

మాల్యవంతాద్రికడ హనుమంతుఁడిచ్చె
ధరణిజాత చూడామణి, దాశరథికి. 102

పంపబేరనె తుంగయు బరగు కతన
పంపయని పిల్చె వాల్మీకి ! పరమకవియు !
పంపయుఁ దుంగభద్రకు బ్రిక్కనిల్చె
రమయు నాచేరువనె కాపురంబు బెంచె. 103

కలితరణ గుణాలంకా
రులు మాన్యులు శాతవాహ రూఢాన్వయు లా
తలమున జన్మించిరి, జయ
ములఁ దుంగ మొదలిడి గంగముంచిరి, ప్రభుతన్. 104

వారు మహారాజులగుట
దీరె "మహారాజవాడి" తెన్నున పేరై
వారల పిదప జళుక్యులు
మారిరటనె, రాష్ట్రకూట మహీపులు గెలువన్. 105

పథికులు కుంతలదేశా
వధియని యటనిల్చుచుండ, పంపాపతి, స
త్య ధురంధరుఁడై ప్రోచెను,
మధువనములు నచటవెలసె మహితము లగుచున్. 106

బిజ్జలుని యనుజు పౌత్రుఁడు
సజ్జనహితుఁడు నరసింగ సమరార్జునుఁడున్
గజ్జెల గట్టెను జయరమ
కజ్జగతి నృసింహరాష్ట్ర మనఁగన్ జెల్లెన్. 107

ఆ నరసింహునిని వంశ మ
నూన దశాబ్దంబు లేలె నష్టాదశముల్
జానుగ బ్రతాపరాయలు
దానూనెను బాలనము నుదార యశుండై. 108

ఓం తత్ సత్

[వరా:- (1) సదాశివరాయల కాలములో నెల్లూరువరకు మార్జవాడి యనుపే
రుండెననియు, నది శాతవాహనచక్రవర్తుల కాలమున రాయలసీమ
నామమగు మహారాజవాడి అనుటకు రూపాంతరమనియు, (2) మాధవ నిః
వమును రచించినది మాధవ మంత్రియే కాని మాధవాచార్యుడు కాదనియు
(3) మహమ్మదు బిన్ తుఘ్లఖును, ఆనెగొందినుండి వెనుదిరిగి పోవునప్పు
ఆర్వీటి సోమదేవరా జోడించి దెబ్బతీయగా పిచ్చిపట్టి దేవగిరికి డిల్లీజను
మార్పించెననియు (చూ – శ్రీ వీరభద్రరావుగారి అళియ రామరాయలు ;
(4) బిజ్జలుని సోదరుఁడగు విజయధ్వజుఁడు కట్టినదియే విద్యాపురిగా కొత్తగా
వృద్ధిచేయబడినను బుక్కరాయల కాలమునుండి విజయనగరమనియే వ్యవహ
రింప బడెననియు, (5) కంచిలోని సర్వజ్ఞ విష్ణువే విద్యాతీర్థులైరనియు
శ్రీ వేదాంతదేశికులు, విద్యారణ్య సతీర్థ్యులలో నొకరనియు చరిత్రకారులు
నిర్ధరించిరి. ఈ యంశము లటనట ననుసంధించుకొనవలెను.]

శ్రీరస్తు

పంపా భారతము — సభాపర్వము

ద్వితీయ ఖండము

జంబుకేశ్వర రాజ్యాస్తమయము.

నాంది:-

వరదాయకము, వరేణ్యము
నిరులంతయు దెగిస తుది నక్షీణద్యుతితో
స్థిరము, బరమ్మును, గలి సం
తరణమునగు జోతియిచ్చు తత్పద సుఖముఁ.

అసదృశ శక్తి మహైశ్వర్య సౌందర్య
బింబయౌ పంపాంబఁ బ్రీతిగాంచి,
నిటల నేత్రానల పటలోర్ధ్వ నటన నై
భవు కృపానిధి విరూపాక్షు నెన్ని,
చామీకరేక్షణు చారు విద్యుత్కాంతి
మహితు వీరుని హనుమంతు నమ్మి,
విశ్వసంత్రాత విభీషణాభయదాత
యైన శ్రీరాముని యందఁ జొచ్చి,

కలియుగంబున వైదికకర్మ నమసి
ధర్మ ముత్సన్నమై పోవు తరుణమందు
నుదితుఁడైన మాధవమహర్షి, యుద్యమంబు
లేవఁదీసెను, వేదముల్ చేవదేరయ.

విద్యారణ్యము నీశ వాస మహిమన్ వేద్యంబు, పంపాతటం
బుద్యద్రాజ్య జయప్రభాసహిత శౌర్యోత్సేధ సంపత్తిచే
నాద్యంబున్, నిగమాగమ ప్రతతికిన్ వ్యాఖ్యానముల్ బూన్చు స
ద్విద్యావంతుల బుట్టినిల్లును, జగత్ప్రఖ్యాత తీర్థంబునై. 2

అతఁడును శుక్లవాసరము లందు నొకానొకపూట, గెంపుసం
జె తరిని, పంపయొడ్డున, హృషీకము లార్పి, శివాష్టమూర్తులన్
వెతకి మదిన్ గుదించునెడ, వేఱుగ వేఱుగ నాకసంబు సం
దతుకులుగాఁగ దెల్లవగునబ్దము లాకృతులన్ వహియింపఁజూచుచున్.

ఎనుబదినాల్గు లక్షలు మహిన్ గలయట్టివి జీవరాసు లిం
బున తమరూపరేఖల నభోతలిలో దలక్రిందులై పడన్
ముని కనుగొల్కులన్ గొలఁకుమూర్తులు తామయి తాండవింప వి
ష్ణువున మింట గుంటఁగనె నవ్యము లాత్మని చిద్విలాసముల్. 4

క్షణికములయ్యు, స్పష్టముగఁ జారు శరీర నిరూపణంబులన్
గణనకు మేఘమాలికల ఖండము లెక్కి, తమంత మాయుచో
నణఁగె నఖండ మేకమయి, యంతట జుట్టునుజుట్టు విన్ననన్
మునుగుట లెత్తి దోఁచుటలు, ముమ్మర మాసురవర్త్మ మెట్టిదో!

గగనంబునుండి శంకరుఁ
డగజాతన్ గూడి వృషభ మవరోహింపన్
డిగి యొక యద్భుత తేజము
నొగి దన్నున్ బొదివినట్టు లూహకుఁ దట్టెన్. 6

ఎన గనఁగాని చిత్తము నహీనత నొక్కెడ నిల్పుచో, సుధీ
ఘను మదినిండ, నిండె, నవికార జగద్వపువామహేశుఁ డిం

పున సరసీజ మిందుఁడును బొల్చెను మొల్చెను గంగలోన నీ
వును గనుమంచు బార్వతికి బొల్పుగ దెల్పు సతీసమేతుఁడున్.
సుస్మితవక్త్రి భర్తఁగనుచున్ నిలుచుండిన వీతిహోత్రికున్
విస్మిత కాతఁ డిట్టులనె విశ్వవిభున్ శివు సంస్మృతిన్ "నిమ
గ్నోస్మి" యనంగఁజేసితిని కోరికలూరగ, నింద్రియాభిరా
మస్మరణాంచితుండు యజమానికి నైజమొకో కవిత్వ వా
క్కస్మ దనిత్యభావసల నంటెనఁ గూడునె చిద్ఘనస్థితుల్ ? 8

అన విని యామెయు నాకున్
ఘనతరము, మనోలయంబు గఱపుఁడు, యోగా
గ్రి నిచిత చిత్తగ మీతో
ననుపమ దాంపత్య సిద్ధి నడరఁగవలదే ?
అని వినతిసేయు నర్ధాం
గిని గని వల్లెయని చెప్పె గీతార్థము ; ను
న్మని నాత్మన్ గను తెరువున్;
మననము గతి; మాని ప్రణయమానిత మతియై. 10

అంతట గొంతసేపునకె, యామిని శక్తిగ, విశ్వమాత్మగా
స్వాంతము దిద్దె మాని; వికసన్నవలోకము గన్నెరీతి నా
చెంతనె తీసె మేల్మసుగు; చీఁకటి విచ్చె శశాంకురాక ; ని
శ్చింతమెయిన్ నిశాలలన చేరెను వెన్నెలతల్లి పేరొడిన్. 11

అనుదినమును నిట్లిరువురు
వినుత సదాచార రక్తి వెలసిరి, కాలం
బును దేశము నీశాకృతు
లని కొల్చుచు నాత్మచింతనారూఢమతుల్. 12

వ్రతి నాతని మాధవుఁడని
వితతముగన్ బిల్చిరింట విద్వజ్జనులున్
స్తుతమతి, విద్యారణ్యుం
డతుల ప్రతిభాఢ్యుఁ డనుచు నగ్గించి రౌరల్. 13

ఎట్టి ముహూర్త మాబిరుదు నెంచి వచించిరొకో ? తదాహ్వయం
బట్టులె మాధవుండు యతియైన యనంతరమున్ సురూఢమై
పట్టుగ నిల్చె నాతఁడును భావనుఁడై గృహమేధియై జనం
బొట్టుగ సన్నుతింప మహిమోత్తర జీవితుఁడై సుధర్మియై. 14

సుకృతి యయి, విరూపాక్షుని
నికటమునన్ వేదధర్మ నియతాత్ముండై
సకుటుంబి, భారతీయత
నకలంకము వృద్ధి జేయ యత్నించె గడున్. 15

సుక్షేత్రము పంపయు, త
ద్రక్షణ మవసరమటంచు దక్షణమే, సం
రక్షక సేనల బెంచెను
కుక్షింభరులన్ సమీక్ష కోవిద తతిగా. 16

ఓరుగల్లును నాశ మొనరించి "తుఘ్లకు"
గట్టె హైందవులకు జుట్టుపన్ను,
మధ్యభారతము సామంతుల బ్రజలను
బాలింప "బాహదూర్" బ్రభుని జేసె,
హక్క-బుక్కాహ్వయు లలజడి నోరుగల్
విడిచి, దక్షిణసీమ బుడికి బుడికి

(నయనిధులని రామనాథ ప్రతాపరా
యలు బిడ్డల నొసంగి యాదరింప
నానెగొందిని నిల్చిరాభూపుఁడును రణా
వని వీరమృతినొంద, సతనికొడు
జంబుకేశ్వర రాయల సన్నిధాన
మందు, సేనానులుగ నుండి రంతలోన
బాహుదీన్, తుఘులఖు తోడ, బగఁ
యుద్ధమున నోడి, భీతిచే నూరుబాసి.
జంబుకేశ్వరు కడకేగి శరణువేడ
నతని మాధవుఁ డడ్డంబు లాఁడ, నాశ్రి
తావన ప్రీతి, నృపనీతి నవలబెట్టి
బాహుదీనున కభయంబు ప్రాపు నిచ్చె
నది యుపద్రవ హేతువై యడలు నడరె.
ఇట్టి రాజకీయ స్థితి యుట్టిపడఁగ
మాధవుండును, పెనుజింత మదిఁ గలంప
నిదుర రామి, సగము రేయినే ప్రశాంత
యోజనన్ బూని భావి కన్యాస గతికి.
చిత్ర మొకనీడ తనచెంత జేరినట్లు
స్ఫూర్తియైన నచ్చెరువున సోలి చుట్టు
జూచునెడ నీలిసుషమల నాఁచికొన్న
యొక్క యవ్యక్త వ్యక్తియు, ప్రక్క కెదిగ
బ్రహ్మరాక్షసుఁడేమొ ! నన్ బట్టువాఁడె ?
యకట యని యుదాత్తమతి నూరకనె యుం

“మాధవార్యా ! పరివ్రాజ పదవి నిలనుఁ
బావనముజేయ కిట్లు వాపోవనేల ? 21

అంబ భువనేశ్వరీ పదాబ్జంబుఁ బడసి
రాజ సిద్ధుండవై యతిరాట్పదంబు
జెందె దీ వెప్పుడని వేచి వందురుచును
నుందు నేను నీపనులకు నూఁతనౌదు”. 22

అనిన విని ముని నీ వెవరనుచు నడుగ
“నేను సింగరభట్టార్యుఁ డీ కుజన్మ
యడఁగ నీసేవఁజేయుచు నడరి పిదప
సద్గతిన్ జెంది ముందుకు సాగువాఁడ”,
ననుచు నతఁడు, భవిష్యత్తు నంతదెల్పె. 23

సింగరభట్టు మాటలకు శేముషి ప్రోడది పల్లవింపగన్
బొంగియు, దక్షిణాపథము బూర్తిగ జుట్టియె, తాను దేవి పా
దాంగుళి సంటబోలునని యాడి, చనెన్; వఱువాత నుత్థుఁడై
స్వాంగనతో సుదంతము నిజాశయమున్ వచియించె నాఁతఁడున్.

ఆలుమగలాది దర్భశయాను గొల్చి
సేతు రత్నాకరంబుల జేరి యచట
సఘు నిబర్హణ సుస్నాన మాచరించి
యల్ల రామేశ్వరు భజించి యంత దిరిగి
కన్నెకొమరి సేవించి రుత్కంఠతోడ. 25

తోరపు భక్తిమార్గమున దోఁచు సురాలయముల్ స్పృశించి, కా
వేరి పవిత్రనీరముల వేగ నిమజ్జన మాచరించి, యా

చారముతోఁ హరిఁ గొలిచి, యాప్తమతిఁ నిగవ
జేరి, తదీయ సత్కృతి విశిష్టవచస్తతి కెచ్చు మెచ

అరుణగిరినాథు బరికించి, యవల గంచి
కరిగి, వేదవిద్వాంసుల కరుణబడసి,
అమ్మ కామాక్షి కెరగియు, నంత నేగి
శ్రీనివాసుని సన్నిధి సేవఁజేసి.

దంపతు లిర్వురుఁ బహుముదంబున నిల్లును జేరి తవ
బెంపుదలిర్పగా గనుచు, బేర్మిని సంస్కృతి పాశమిూ
అంపిరి షడ్రిపు ప్రభుత; చాలిరి దివ్యతపః ప్రభాత్తు
యంపఁగ దిక్కుదిక్కులకు నార్తిజనావన కీర్తికాంతః

పతి భువనేశ్వరీ సుపద పల్లవముల్ భజియించుచుఁ,
గ్రతపము నూని నైష్ఠికత, రాజిలుచుండఁగ; వీతిప
వ్రత నియమానుసార మనురక్తి సుధోక్త్యుపచారము
గతి గతిపోలె, జేయుచును గ్రాలె మనోవిభు జీవనా

యాత్రలు యత్నముల్ పొదివి, హాయన మొక్కటి య
ర్యాత్ర శుభప్రమేయ నికర స్ఫురణార్చనలఁ బొనర్చు
గాత్రము కార్శ్యముఁ బూరయగా వెలుగెక్కిన వత్స
రాత్రిపువాఁగులుఁ బలె, నుదగ్రిరయంబున బ్రొ
దేవియు దర్శనంబిడ దదేమని దంపతు లొక్కటౌ మ
భావన నాలయంబున నభంగుర యోగసుసంగులైరి;
ావితయాచు నంబయును, బద్మ వరాభయ శూలః
వఁగ సిద్ధమై, యెదుట గన్నుల పండువుగాఁగ నిల్చి

ఇరువురు భక్తి సమ్రులయి యీశ్వరినిఁ నుతియింప, నామెయుఁ
"స్థిరతర యోగభోగములు జేకురు మీకిఁక గాని, ధర్మ సం
గర విజయాత్త రాజ్యహిత గౌరవ మింకొకజన్మ" కంచు, స
త్వరముగ జెప్పి ప్రాకృతిక తత్త్వమునందు నదృశ్యయై చనఁ. 32

ఒకరి మొగంబు నొక్కరు సుఖోద్గతి జూచుచు, చర్చబేర్చి, వే
ఱొక జని యెన్నడబ్బు మఱియొప్పదె ధర్మజయంబు, భూమిపై
ముకరములోని బంగరఫుమూటయెకా ! నరభోగభాగ్యముల్ ?
ప్రకటముగాని వాక్కునకుఁ బొల్పడజేసెను మమ్ము దేవియుఁ. 33

అనుకొనుచున్న దంపతుల యాత్మ హఠాత్తుగ బోధితంబనం
గను, సవిషాదమౌ కనులఁ గ్రిమ్మెను బాష్పము లంత, మాధవుం
డనుసయ భావసక్తుఁడు, మహామతి, ప్రేయసిగాంచి "నెచ్చెలీ !
మనకు విచారవృత్తులను మానము లేవియు వద్దు లెమ్మికఁ. 34

నున్న కడానిమేనున, గనుంగవ పద్మములట్లు మొల్చి, నఁ
దన్ను నఖండమీ ప్రణవతత్త్వ సుధాస్మృతి ! నిండుమోదముల్
గాన్పులు ! నీదు కంకణ వికస్వర సుస్వర మాధురీ ఝురుల్
విన్పడ నర్మమాడునెడ వెత్తియె వుట్టదు జన్మ వాహినిఁ
మున్నును నేడు, నీకడను, పుణ్యగుణారణి ! రాణి ! హృన్మణీ. 35

నీవును లేని జీవితము నీరముబుగ్గయె, ధర్మరాజ్య సం
ప్లావనమంచు నీకును ప్రవాసము, నాకు యతిత్వమేల ! శో
కావిలమార్గ మెట్లును సుఖానహమై చన దింతె చాలు, నీ
వేవనటఁ భరింపకుము, వెళ్ళుద మింటికి" నంచు బల్కినఁ. 36

ఎంతటిభాగ్రింతి నీకు సఖ ! యిప్పటిభోగము లెండమావులే !
కాంతువె వార్ధకంబున సుఖంబుల వీనిని ? నాకుగానె లో

కాంతము దాక బర్వెడు మహాసుకృతంబు ద్యజించ
స్వాంతము నింక జొన్పుము జగద్భవుకోద్యమ సత్ర
చిలుకల సౌరు శారికల చెన్ను పరస్పరభోగభాగ్య
దోలుకఁగ నిర్వరుఁ సుఖకృతుల్గని మున్కియు లౌ
కులు దమ ధర్మభోగములఁ గోల్కొని నగ్గలఁ జూ
గలిమియుకాదె ! ప్రాకృతిక కంఠము దాటుచెయో
జ్వాలు, బరమాత్మ నీలగళు పాదము, చిన్మయ శ
నలనృఘసచ్చరిత్ర మవినాశి రఘూత్తము జీవితంబు
త్కలపతులౌ మహర్షుల యకుంఠిత విశ్వ శుభప్రవే
దలపుము ! మాతయుఁ గరిసతఁ వచియింపదు ! ని
బలుకఁగలేదె భావి ? నీఁక భద్రపథంబున సంస్మరిం
జెలి జెలువుండు నిద్దరము జేరియె, వేతము దేవియా

ఆరని సద్వివేకమున నామెయు నీగతి జెప్పితేచె, మఁ
జీర ఝుళం ఝుళారవము జిందగ ; సయ్యెడ మా
మీరియుతుండు రామపతి మించెడు ధామముజొచ్చి
జేరిచి, వీతిహోత్ర తనచేగొని వెన్కొన, పచ్చె నిం

ముప్పదివర్షము ల్వయసు ! బుద్ధుఁడు మాధవుఁడవె
దప్పని వీతిహోత్రికల దల్లియు నాజ్ఞనొసంగె ; సత
జొప్పడి, యోగవహ్ని మనసుఁ దనువుఁ వెసఁగాల్చి
మెప్పుగనుండు, ధార్మిక సమిద్వర యజ్ఞము బూర్తిగ
చప్పటి పాదమూఁదుచు, సహా ! భువనేశ్వరియందుఁ

రాల్చుచు నశ్రుధారల నురంబున దన్వని బూని, శ్రీ
వాల్చి, సతీశరీర భర భవ్యుని సాంబుని బోలి యాతే

వ్రేల్చెద నోళ్ళు నేననుచు వేగము లేవగబోవ, నయ్యెడన్
బొల్చెను సింగరార్యు వపువున్ సవిధంబున నీలినీడయై. 42

లెమ్మమహర్షి! సంస్కృతి మలీమసరేఖలు మాసె, జీవితం
బిమ్మగ నిద్దపున్ వెలుగు లెక్కిన ఋక్షపథంబుఁబోలె! నీ
యమ్మయు నంబయందు మహిమాయతి నిల్వ, భవత్కృతంబు స
ర్వమ్మును బూర్తియయ్యెడు! నవశ్యము భావికి నజ్జవేయ, గా
ర్యమ్ములు బెక్కులుండె నిఁక నాగకుఁడంచు వచింపఁ దేరుచున్. 43

వెలఁదిన్ గంధచితుల్ చెలంగ, మునియున్ వేల్చెన్ మహాభక్తి స
ల్లలితాశ్మాంక వితర్ది చక్కి, మధురాలాపంబులన్ బూన్చుచున్
కలవింకంబులు దోడనాడ, గొరవంకల్ కోకిలల్ కూడి త
త్కులకాంతా గుణకీర్తి బాడునిపుడున్, నిత్యోత్సవ స్ఫూర్తులన్.

సారములున్ బవిత్రములు, సాధ్వుల సచ్చరితంబులెల్ల! సం
సారములెందు దీర్ణములు, సద్వనితోల్లసితంబులైన! నా
చార విహార ధర్మరుచిరంబులు, సత్కృతికోటి, వారివా
ధీరగుణంబులన్ మహిని దీప్తములయ్యె! సతీమతల్లులే
ఘోర, కుసాంఘికోపహతి, గోల్కొని, పూఁచు సుధాసువల్లరుల్. 45

ఆలే, సుఖములప్రోవై
పాలించును భర్తృ భాగ్యపదవిని, గుణవి
త్శాలినియే, భవబంధము
గూలన్ బతిగూర్చి మోక్షకూలము జేర్చున్. 46

వనటన్ గ్రుంగక నిల్చె మాధవుఁడు! తద్వార్తాలి శృంగేరిలో
నన, సర్వజ్ఞత విష్ణువై పరగు విద్యాతీర్థుఁడున్, వచ్చి యి

చ్చెను సన్న్యాసము, సోదరుల్గొలువ, నచ్ఛిన్న ప్రభావ
డనవద్యుండయి, వెల్గె నాతఁడును, విద్యారణ్య దివ్యా

శాలివాహనశకగతి గాడ్పిలు, పదియు
రెండునూ ర్లేబదియుమూడు నిండు, వత్స
రంబున, నధర్మహాతిని, భారతము గూల్చు
నతి విపత్కాలమది ! తుపానునట్లు కలఁచె !

శుద్ధస ప్తమి ఘటికల నిద్ధచరిత
మదియు వెన్నెలవెల్లియై యలరుననఁగ
ఘనుఁడు నపుడు ప్రజోత్ప త్తి కా ర్తికము
నందున, నలంకరించె, యత్యాశ్రమంబు.

గొప్పదనంబు వహించెడు
నప్పురుషులజాడ యిట్టిదన నాతనికిఁ
ముప్పదియేడుల యౌవన
మొప్పెను సౌశీల్య సౌరభోల్లసితంబై.

విద్యారణ్య తపఃప్రభావ ముజ్వలమై, విజ్ఞాన సువ్యాప్తికిఁ
ఖద్యోత ప్రచుర ప్రభానికరమై, కల్యాణవేదార్థ భా
స్వద్యోజ్యోతి కళావిలాసభరమై సర్వంసహాశాంతి సం
పాద్యాధారము, భాగ్యయోగపరమై ప్రాపొంది పెంపా

ఓరుగ ల్దేవగిరి రాజు లోడిపోవ
దక్షిణాపథ రాజ్యముల్ తఱిఁగి విరిగి
తుఘ్లఖుని దాడి వాఁడి తుత్తునియలగుట
లప్పటికె యారువర్షంబులయ్యె నంత.

తన "మేనల్లుఁ గృతఘ్ను నిన్ వెనుకకున్ దండించి పోనీక, చే
తనగున్ నాకని కుంతలేశుఁడొకఁడే, దర్పాతిరేకున్, నన్
గినియన్ జేయునె? జంబుకేశ గజమున్ గీవెట్టగా జేయుఁ డీ
రని సైన్యంబుల బంపె తుఘ్లఖుఁడు దుర్ధర్షాగ్రహోదగ్రుఁడై. 53

ఎద్దడి యెడారిలో లేచి యేచి వీచు
నిసుక తెరల తుపానులై యెల్లదిశల
దర్రిచ్చెదు, పఠానుసేన పతాక తీవి
పల్లె పల్లెల రాపాడి, పర్వి పర్వి. 54
నేల యీనినదో యనజాలి, క్రాళ
ధూమయుతము, కాదంబిని, బ్రామినట్టు
లానెగొందిని వరదయ్యె, యలముకొనియె!
జంబుకేశు నదృష్టంబు సన్నగిల్లె! 55

అంతకుమున్న, కంప్లిపయి, నార్భటి దూకిన ముస్లిమర్భులన్
గొంతకు గొంత యార్పి రణకోవిదుఁడై విహరించి, కుమ్మర
ప్రాంతమునన్ దివిన్ జనె నపారబలుండగు తండ్రి, యట్టు ల
త్యంత ధృతిన్ గుమారుఁడును స్వాశ్రితవత్సలుఁ డేగ పోరికిన్.

బాహుదీనుని బల్లాలు పాలి కన్ని,
యార్ష నయవిధి, సూక్ష్మార్థ మరసికొనక,
పగరకొలికె రణాన, శలభముగ బడిన
పృథ్వి రాజునుబోలి, జంబుకుఁడు, గుంత
లాధిపుండు, మహోత్కంఠ నాజి కుతికె. 57

తన పెనుసేన, వీరవరతండము, వెంబడి నడగాగ, దాఁ
కెను బడబాగ్ని చందమయి, కీలలగ్రక్కు దృగుత్కరంబుతో

జెనకుచు, గుంతలేశుఁడు నసిన్ ద్వరఁ దూయుచు, శత్రుసేన, య
క్కున నిరుపాయులై తెగియు ఘూర్ణిలు నర్ణవమై యెదుర్కొనన్.
కాల ఘనాఘనావళుల గర్భము జీల్చుచు బైకిఁదోఁచు ను
ద్వేల తటిత్ప్రతానమన దేలుచు ద్రుళ్ళుచు నానెగొంది రా
జేలికగాగలట్టి భటు లేచి పఠాను పటాలముల్, మహా
భీలత నింక బైకొని రభీక్ష్ణ పరాక్రమ దుర్నిరీక్ష్యులై. 59

తరఁగల పాయలై, చెదరదన్ని యదాటున దూఁటిపోవు ని
ర్ఝరిణిని బోలుచున్, యవన రాడ్భట వార్ధిఁ దిరోహితంబుగా
విరిసిన సేనతో, విపుల వీరవిహారము సల్పి, రాజు, భా
స్కరు దరిజేరె ; యావననిశాచరవాహిని ముంచె గంపిలిన్. 60

కంప్లీ కుంతల సుయశ
స్సంప్లావిత చరమ భూపచంద్రుఁడు స్వమతా
పాంప్లవ మతఁడున్ మునుఁగఁగ
గంప్లీ భాగ్యరమ మఱపు కాటిని జేరెన్. 61

ఆనెగొందియు గంప్లియు ననుఁగు విడుదు
లగుచు వెలసిన కుంతల గగన హంస,
రాజును జయించి, యార్వుర బ్రముఖుల గొని
యవనసేనాని తుఘ్లఖు నరయఁ బంపె. 62

ఋపయి, ముందుసాగి, విభు నల్లుని జేర్చివ హొయ్సలాఖ్య నా
ఏలుని గూల్చివత్తమన, గొబ్బున ద్వారసముద్రమున్ జయిం
టకునె, దారిబట్టె రరిశూరులు ; బల్లలుఁ డంతలోనె యు
-ట భయమంది కాన్కలిడి గ్రక్కున దోలెను బాహుదీనుసిన్
ఋవగు తొంటిదాడికె వికారత గ్రమ్మిన పట్టమెన్నుచున్. 63

కూళ బాహుదీను దొఱఁగి బల్లాలరాయఁ
డులికి శరణొంద, సేనాని యుద్ధముడిగి
ద్వారసంద్రము ముట్టడి బాసి, వాసి
గనుచు సూడిదలెత్తించి వెనుక కేగె. 64

కంప్లి సర్దారు లార్వుర గట్టి బాహు
దీను, బేడీలతో జుట్టి దేవగిరికి
ఘనుఁడు సేనాని సుల్తానుకడకు బంపె
తుఘ్లఖుఁడు సుంత, శాంతించి దురము నిల్పె. 65

మల్లికునాయబు బిల్చియు
నుల్లాసముతోడ దక్షిణోర్వికి జని నీ
వెల్లెడ జంద్రధ్వజమును
జెల్లింపుము ప్రతినిధిగను స్థిరతన్ బ్రభుతన్. 66

తనకును నచ్చినట్లు, సులతా నిటు లానతి నిచ్చి యార్వురన్
గాని చెరసాల నుంపుడని కుత్సితు నల్లుని జంపబంపి, తె
చ్చిన మణి హేమ మౌక్తిక విశిష్టధనంబులు గోశశాలలో
బెనగొన జేర్పబంచి, తను, విష్టిజనంబులు వెన్నడింపఁగన్. 67

ఢిల్లీచేరియు, చైనా
కల్లోలములోన నున్నగతి విని, జయసం
వేల్లితుఁడు, తుఘ్లఖుండు, స
ముల్లాసముతోడ, దాడి నొగ్గదలంచెన్. 68

కాని యదియు నసాధ్యమౌ కర్జమగుట
మంచుగుబ్బలి బలి, ముసల్మానులైరి ;
సోమదేవుఁడు సరిహద్దు సోకకుండ

డిల్లినుండి దేవగిరికి తేర కఖిల
జనుల దఱుమంగ నెందరో చచ్చిపడిరి.

గజనీ ముహమ్మదు కరణి గుళ్ళను దోఁచు
జతనంబు లేవేని సలుపబోడు,
బాల్బనుసుల్తాను పగిది, స్వాత్మోత్కృష్ట
చండశాసనవృత్తి కండగాఁడు,
అల్లాయుదీనుని యడుగుజాడల బర
రాజకాంతలపొందు, గోజుగసఁడు
నాజరుద్దీను విజ్ఞానమ్ము మతసహి
ష్ణుత, వివేకము వీడు చొప్పుగూడఁ

డయిన, తుఘ్లఖుఁ డన్ని కార్యములు దా
సాధనము సేయుపొంకె నే సామరస్య
మును దలంపఁడు, నున్మాదమును వెలార్చి
తోలు నాణెమ్ములఁ బంచి దోఁచె ధనవ
క్రౌర్యమునకు బాల్పఱచె నూరకయ బ్రజ

మల్లికునాయబుఁ గదలి మానిత కుంతల ముఖ్యసీమలఁ
బెల్లునవాబు శాసనము బేర్చుచు నూర్చుచు నొక్కవే
రోల్లసితంబు పాలనము రూఢమొనర్చెనుగాని దేశమ
దెల్లెడలఁ స్వతంత్రగతి యేర్పఱుపఁ బ్రజ తిర్గుబాటుఁ
గొల్లగ, శత్రువారముల గూల్చిరి, వేల్చిరి, జీవితమ్ము

దీనిని సుల్తానునకుఁ
బూనిక జేయదగు కార్యమ్ముఁ మల్లికుఁ డ

న్యూనత దెల్పియు నాతని
యానతికై వేచియుండె, యవనేశ్వరుఁడున్. 72

చెరబెట్టిన యార్వురను, వి
వరముల నుడువంగ నడిగి వారికి దనకున్
వరవులుగ, కఱద గొల్పియు
కఱకు నిబంధనల జుట్టె కరదములొసఁగన్. 73

ఆమెయి నాగ కార్వురమహామతులన్ దనబంట్లుగాఁగ ని
స్లాము మతంబు జేకొనిమె సాగుడు దక్షిణ మంచు, "నల్ల", మి
మ్మోమునటంచు నాజ్ఞనిడి, ముందు మసీదున "సున్ని" సంస్కృతిన్
బ్రాముఁగ జేసి, కొత్తదవు రాజ్యము కోశము నింపుబెంపఁగన్. 74

తగు వెరవుల నుడివియు, దను
ఫుగ బంధనము లుడిగించి, ప్రాక్స్థితిలో "నో
రుగలు" పురిని మీా రున్నతు
లుగ నుంటిరికాన నిప్పు డూర్జితమతులై. 75

కంపిలిలో బ్రతినిధులై
నింపుఁడు కోశంబు, శిస్తు నేర్పుగ గొనుచున్
బంపుఁడు కప్పములను, నా
పంపుల బాటింపుఁడనుచు బంపె నిరువురన్. 76

వారలె హరిహర బుక్కా
ఖ్యారాధ్యులు, విజయనగరి కల్లుంద్రుడు, గుణో
దారులు, పృథ్వీదారులు,
సారతర పరాక్రమాఢ్య సౌజన్యనిధుల్. 77

డిల్లిన్ వీడి, ప్రయాగ డాసి, యచటన్ దేదీప్య గంగానదిన్
తల్లిన్ గొల్చియు, దీర్థమాడి యగజాధారున్ శివున్ మ్రొక్కులు
జెల్లన్ జూడఁగ గోరి, కాశి జను టాశింపంగ న్యాయంబుగా
దిల్లున్ జేరుద మీ మతాంతరవిధం బేరీతి మాయంగనో.

మాధవ విద్యారణ్యుల
బోధారవమున్ జెవులబడు పుణ్యంబబ్బున్
బాధలు వడనేల యిటన్
సాధింతము దీక్ష, పంపసవిధమునందే.

అని యెద నెన్ని దేవగిరి యధ్వమునన్, బయనంబు జేసి, ముం
దున కరుగంగ నోరుగలు దూరమునన్ గనుపింప, బూర్వపున్
మనుకువ జన్మభూమికయి మానని తీయము బాయలేక, గ్ర
న్నన ననుజుండు, నన్నయు, మనఃపరితాప మహాగ్నిఁ గ్రాగుచుం

చచ్చిన మాతపే రెదను, సంస్మృతిఁ బొక్కిన, పిల్లలేడ్చు న
ట్లుచ్చపు జింత బేర్చి ; పరిధనాగ్రమునన్ బడి శీర్ణయాచు, న
త్యుచ్చ దశాంక లేశమును నూఁదని దాగత భర్తృకన్ బురిన్
బొచ్చెముగూడి చొచ్చి, తనువున్ బిగబట్టమి కూలి రొక్కెడన్

పటుతర శోకకుల్యలను బై పయి బొర్లెడివాని ఔప్పలన్
గుటగుట నాపియాపి, మఱి, కొంతశమించిన, లేచి, భావనఁ
కటువుగ దాఁచి, స్వీయగృహాకంఠములన్ బగరున్కి జూచి, ఁ
త్కటముగ బెగ్గడిల్లుచు, విధాతృకృతంబుల కంగలార్చుచున్.

ఆ స్వయంభూ శివుం డభిషేకముల బ్రీతి
మానెనే ? జంగాల మాటెలేదె ?

త్యార్చనాయత్త మత్యంత రమ్య కుం
కుమరాశి, పద్మాక్షి కొఁసరలేదె ?
కేశవ దివ్యాంఘ్రి కీర్తన జొక్కు వై
ష్ణవ గోష్ఠి దవులు సజ్జనత లేదె ?
ప్రథితోర్ణ నాభమ్ము వల బల్లిపారలన
నేయు మగ్గాలు సంధింపలేదె ?

ఆ మహామాత్యుఁడు ! శివదేవయ్య నడచు
రాజవీధి, మన్నను, గుల్కరాళ్ళు నెనసె !
విశ్వ శృతుల విద్యానాథ కవీశుఁడాడు
నెడములో, తేళ్ళు, పాలీఁడు లిరవుకొనియె ! 83

నాస్తియే వైదిక నినాద ? మాస్తికులకు
తలలు దాఁచుకోఁగల ధరాతలమె లేదె ?
యలఘుమతులగు సోమన్న అన్నమయ్య
తిక్కయజ్వయు మెట్టిన, తీర్థమహిని ? 84

అనుచు వాపోయి, యటనట నాగి మరల
ముందునకు నేగువార లాక్రందనముల
బోలము వెల్వడు కాందిశీకులను గలసి
పురమునంతట బరికింప నరిగి యరిగి. 85

ను మన్ను ప్రోవయి యురఃక్షత ముబ్బినయట్లు దిబ్బగా
ను పూజ్యమైనదిదె రాజనివాసము ! రాచగద్దెయుఁ
మ డిందియుండె ! కడునిష్ఠుర మర్కట యంచు నార్చుచుఁ
మిబాసి యెట్టయెద ధట్టని తట్టిరి చేతులూఁపుచుఁ. 86

హరిహరుఁ డార్తభక్తిని, నృపాంగణభూమిని వ్రాలి,
దొరకినయంత, ఒంచె తుదిదూర్చుచు, గంటువేయు న
ద్దరి నొకతళ్ళుక్క కంటకోసదారున, గన్పడ, నైదు ౹శ
దరమిడి, మృత్తునెత్త, నటదాగిన పచ్చయొకండు చికి

పరికించి యదియు, రాజే
శ్వరు సింహాసనము ఛత్రి పార్శ్వమునన్, బా
పిరి వోవు, కాంతు లెసగియు,
నరుదారిన పదకమనుచు నారసి యంతన్.

రాజద్రాజ శిరోమణి ప్రభలతో బ్రాపించు నీరాజ స
భోజన్ ద్వచ్ఛరణద్వయిన్ విభుత సంయోజింప దీపించి
ర్వ్యాజప్రేమ. సుధాశయుల్, వరకవీంద్రాగ్రేసరుల్ న
భ్రాజద్ధీర విహారివై వెలసి రుద్రాధ్యత్యమున్ జూపి,
రాజిన్ బొల్చిన నీకు నీడెవరు ! రుద్రా ! శీలభద్రా ! ౹

అంచు బ్రతాపరుద్రు గుణరాజిని దర్పము గౌరవంబు న
గ్గించెడు నన్నశైఖరి, నొకించుక నాపియు, బచ్చడాచి,
కంచిత’ చక్రవర్తిపద మబ్బెడు నిక్కువ మాలసింపకన్
కంచె, నరాతి కుంచితము, గ్రక్కున దాటుట లెస్స లెః

అనియు బిల్చియు బుక్కరాయండు వేగ
నచట మూఁగెడు జను లేమి యరయకుండ
తురక సర్దారులే యనుతెరగు దార్చి
చరణముల నీడ్చుకొనుచు సత్వరమ వెడలి.

మఱపునకురాని జనన సీమన్, బ్రియంబు
లైన వాడలు, వాఁగులు, కాననములు

దాటిరట గాచి యార్చిన నీటిఁబోలి
మానసములు, దారిబడి, నిమ్మళములయ్యె. 92

తామయి స్వేచ్ఛన్ బడసిన
పామరులను గూడి, దుడుకుపడక, నిజ
స్థేమాంకములగు ధామము
లామనిలో, నానెగొంది నందుకొని రొగిన్. 93

కడిది క్లేశంబుచే నొడల్, కాంతి నేద,
పొడుగు గడ్డంబు, వెంట్రుకల్, పొదుఫ్రుగూడ
మినుకు గుంతల బోలుచు గనులు దోలుక
నిల్లుచేరిన బడుగుల, దల్లి జూచె. 94

మఱపుదేరని మమతల మదియు దోడువ
యేదో, యవ్యక్త వాత్సల్య మీడ్చుచుండ
కూరుచుండంగ బెట్టియు, నూరకరయు
నమ్మ నమ్మాయనంగ దానంత దెలిసె. 95

పొట్టతీపున డగ్గరి, పొదివి, కుఱ్ఱ
లార ! బ్రతికివచ్చితిరటె ! ఆలి తాలి
బొట్టుపుణ్య మగణ్యంబు ! ప్రోచె, గురుఁడు
మాధవుఁడు ; చచ్చిన ట్టిరు మనితి రనుచు
నేడువగ, నాండ్రు జవరాండ్రు గూడిరప్పుడు. 96

జివ్వన కుత్తుకల్వెడలి చిందెడు తల్లులయెల్గు విన్బడన్
బువ్వలు మెక్కమాని పసిమూఁక కిశోరులు జుట్టు జుట్ట, నా
యవ్వయు, భార్యలున్ గదిసి యచ్చట బ్రోవగుచో, ముదశ్రువుల్
నెవ్వగ తీరుటల్ తెలుప, నేరుగజారెను కన్నుగొల్కులన్. 97

రాజేంద్రుఁ డాతండ్రి రామనాథాఖ్య ప్ర
తాపరాయల మృతి దల్లడిల్లి
జంబుకేశ్వరుఁడన్న స్వర్గంబుఁజొచ్చిన
దద్దఱి, యరిబాధ దప్పదాఁగి
పతిపీరు లెడబాసి భృతకులై చెరఁబడ
బ్రదుకు, నీరముమీఁది వ్రాఁత కుదికి
రాచతీవులు మానరాక గుల్లగు నిల్లు
వీడక లోలోన గోడు గుడిచి

యార్త చాతక వితతికి నమృతరశ్మి
మాన్య మాధవాచార్యుఁ డుమ్మలిక బాపి
"యన్న దమ్ములు వచ్చి ధర్మైకరాజ్య
మునకు బట్టభద్రులగుదు" రనిన, వీరు
నార్తిజావరైరని, తల్లి యడలువడియె.

దూరదేశాగతులు, పతుల్, వేఱువేఱ
సందర ననునయించుచు, గుందుదీర,
పైకి నెగఁబ్రాకు పిల్లల బట్టియెత్తి
బుగ్గలంటుచు, నిల్చిరి, ప్రోల్తులకడ.
చుట్టుపట్లమ్మలక్కలు, జుట్టునంత
కొక్కెమొగి, దుపానును నిల్వ, జిక్కుఁబెడలి
కోలమది యొద్దుఁజేర, నుద్వేల మాన
భావ శాంతిని, నిశ్శబ్ద వార్థి, వరలు
చందమును, వార లారసిరి, డెందములను.

తడయకఁ వేగ జేతికి బడఁతు లిచ్చు
నంబు కలశంబు లంబరా లంది యొడలు
గడిగి, బోనంబు, జననియు గుడువఁ డనిన
మొనరి, రాజ్యపు టల్లుండ్రు దనిసిరపుడు. 101

భోజన మాచరించి తగవుఁ నగవుఁ విలసిల్ల, వీడ్యముల్
తోఁజుగ బిడ్డలిందమన దోయిలి యొగ్గుచు బేరమాడుచుఁ
వాజవ నెఱ్ఱకాంతుల నివాళు లెసంగెడిదాక, ద్రచ్చుచుఁ
రాజులు నన్నదమ్ములు విరాజిలి రాదినమంత యిమ్ముగన్. 102

మరుసటిరోజు నిత్యవిధి మానక వే వఱువాత లేచి య
క్కఱగలవార లెల్లరకు గ్రక్కున వార్తలదెల్పి యానతుల్
దఱకునటుల్ వెసఁ జనవితానములఁ దఱిగొల్పి, వీథులఁ
పఱగడలందు దప్పెటల, బారికె గుంపుల జాట బంపినఁ. 103

వారనితమి, లోకులు, నో
రార, సభాహ్వా వివరంబు లన్నియు విని యా
మేరఁ, దెలియు కుతూహల
మూర, మహోత్కంఠ వేచి రూరూరులలో. 104

పల్లెల బట్టణంబులను బౌరులు బౌరులు దీరి పాలనం
బల్ల నృపాలు నల్లురకు నవ్యథమై కదిసెఁ ముసల్మనుల్
ఢిల్లికి బోదు రిప్పటి కడింది యుపద్రవమారె కాలపుఁ
వెల్లియు, జాడజొచ్చెనని, వేడుకగూడిరి, కంప్లి బీడునఁ. 105

హరిహరుఁడును, మున్నె, నవా
బిరవుగ దను బిల్చి చేతికిచ్చిన లేఖఁ

బరువడి 'మల్లికు' నాయబు
కరముల నిడి, సన్నదుగ జోకాటము, సూ
ఉచితములగు గౌరవముల
రచియించియు, సాగనంప, రంజిలి 'మల్లిక'
ప్రచురములగు, ధనరాసుల
కచితముగ బ్రభుని జేర్ప గైకొని యేగె.
కంపిలిని, మహాసభలో
నింపుగ గ్రామాధికృతులు, నిద్ధులు వృద్ధుల్
పెంపుగను, బాళెగాండ్రు, ని
లింపులవలె గుమిగనైరి, లియ్యము లెసగ

ఓం తత్ సత్

శ్రీరస్తు

పంపా భారతము — సభాపర్వము

తృతీయ ఖండము

హరిహరాదుల అభ్యుదయము
విద్యారణ్యులచే విద్యానగర నిర్మాణము

నాంది:-

రేపును మాపును, నే దే
వీపాదంబులను గొల్చి విశ్వామిత్రుం
డేపున రాముని కీర్తికి
బ్రాపయ్యె; బలాఖ్యశక్తి పాలించు మముర్.
విని సుల్తానుని, శ్రీముఖ
మును, జనులొక్కటిగ జర్చ మొనసిరి, పిదపన్
ఘనుఁడగు బళ్ళారి విభుం
డును, సభపక్షంబు నూని, తూర్ణ మిటులనెన్. 1

ఆ ముసల్మానుల యాజ్ఞలోబడి రాజ్య
పాలన సల్పుఁగజాలు టొకటి
స్వాతంత్ర్యదీప్తి భృశంబు బెంప స్వరాజ్య
గతి, ప్రీతి మోపున గాంచు టొకటి
స్వమతీయ వైదికాచార సంపన్నత
నెరవడి సువ్యాప్తి బఱపు టొకటి
వీరోచిత పథాన విక్రమ మైకమ
త్యముల సామ్రాజ్యంబు దార్చు టొకటి

వీనిలో నేది ప్రజలకు విహితమగునో
నిర్ధరించుట కర్జంబు ! దుర్ధరోగ్ర
రిపు మత్తాట్టహాసంబు, భూమిపుల గ
నూంచముట్టుగ వారలు నూంకలైరి.

రాజులు నేల ? దాస్యమున గ్రాగుచు నెప్పుడు
తోజని లాభసాటి తఱిం దూంచు తరాజులు ! త
గోజుగ మోయు వాజులు ! నకుంఠిత శౌర్యము, వ
బోజ దలంపలేని కడుమొప్పెల కూళరివాజు లియె

మనకుం దైవనముండు ! యోగిగణ సమ్మాన్యుం
కొని, పంపాపతి యాజ్ఞలో నడువుం డేకోంచంబో
లనిశంబుం, బరతంత్రభావనల, మీ రధ్యాస్న మై
త్మ నియోజింపుఁడు, ధీరమార్గమని, విద్యారణ్యుం
ఆచంద్రార్కము గాగ నిచ్చెను, శుభవ్యాసంగు బం
ప్రాచీనంబగు కాలమందు, ఋజుచర్యం, శ్రీ వ
జే, చిత్తంబున హత్తు భక్తిమెయి, నర్చింపంగ
భూచక్రంబున, దక్షిణాపథము ; దత్పూజోపయో
మీ చేవల్ దగుచేతలం దొరయ నిర్మింపుండు స్వా

మాసిత విద్యారణ్యుల
యానతియు సమంజసంబు, నారయుం డీరల్
కానుక లిడ నతం డర్ధ మ
నూనము వెచ్చించి, పెంచె నూతనసేనల్.

అద్యతనంబున, మన కన
వద్యంబు, మహర్షియాజ్ఞ ! వర్తిలవలదే ?

విద్యారణ్యు చరణముల్
సద్యఃపాపౌఘహరణ చణములు గావే ? 7

అనుచుఁ గర్జిలు నాయకోక్తుల మనం బానందముఁ బొంది, "వె
న్కొని రండీరలు నెల్లరుఁ గలసి యన్యోన్యంబు నైక్యంబు సా
ధనకుఁ వచ్చు తెలుంగు యోగివరు చెంతఁ జేరిక న్గొంద" యం
చునె, యెత్తెత్తియు హక్కరాయలనఁగఁ జోద్యంబునఁ సభ్యులు

"జో" నని రదివిని! ప్రజల
న్యాసంబుగ నేకభావ మూహించిరి ; భూ
జానులు, భ్రాతలు, యతిమణి
యానతికిఁ, శీర్షమొగ్గి రాయత్తమతిఁ. ౮

మాధవుఁడే యేడుగడయు
మాధవసఖుఁడైన శివుఁడె మనదైవం బా
మాధవ విద్యారణ్యుఁడె
సాధించుఁ రాజ్యపదము, స్వారాజ్యంబుఁ. 10

ఆఱవ ఘస్ర మక్షతదియాఖ్యమునాడు సభాముఖంబునఁ
దీరుపునొందు సందియ ముదీర్ణ విచార పురస్సరంబుగఁ
నేరుగవోయి సద్గురు మనీష శరణ్యము జొచ్చివత్త మిం
కూరక నేల చర్చలని యుండిరి రాజులు పారిషద్యులుఁ. 11

కాలము, దేశము, బ్రస్తుత,
మాలం బిసుమంతలేక యరయుచు, హితకా
ర్యాలంబనంబు, గొనుటయె
యాలుడియని, హక్కడుఁ గృహాభిముఖుండై. 12

ఆరని వేరమ్మిఁ దురకలందర దొందరవెట్టి ; స్వీయ మా
చారము నంటఁబాయి, యవిచారత, నన్యమతంబు లాఱడిఁ
దూఱుల పాలుజేసి యది తోరపుఁ బుణ్యము గాఁగ నెంతు రె
వ్వారలు, దేవుఁడొక్కఁ డను భావము నేరరు వేఱుపేరులన్.

జలమును, పానియు దణ్ణియు
దెలుపును నీరముల నట్లె దేవవిలాసా
కలితములు, పవిత్రాహ్వయ
ములు, వానిఫలమ్ము లోలి మొనయు నొకటియై.

నామస్మరతియె, ధ్యానము
నామంబే లోకమున, జనవ్యవహారో
ద్దామ విభూతికి దావల
మేమని వేఱుగ గణింతు రిరులన్ బడుచున్.

దసరా మహోత్సవ దశరాత్రిపూజలు
బక్రీదుపండుగలోని వీరనాట్య
మల్లాయనుచు నిల్చినలయుటయును, హరి
వాసరంబుల నుపవాస మునికి
రంజానునెల ధనుర్మాసమ్ము నుభయుల
ప్రత్యూష పూర్వముల్ పారణములు
శుక్రవారముల శ్రీసూక్త విధానముల్
ప్రత్యేకము నమాజు పద్ధతులును

రెండుమతముల సమధర్మరీతి వెలసె,
పోరులును వేరములు లేక పొరుగులందు

నన్నదమ్ములవలె నేల నణగిమణగి
యొండొరుల కుపకారులై యుండరాదొ ? 16

అల హలాల్ చేసి పలలంబు నారగించు
టదియు, వేలిమిఁ బశువునే యాహరించు
చొప్పు నొకటె కాదె ? కలి నశుద్ధమనుచు
నార్యు లాపిరి బుద్ధాజ్ఞ యజ్ఞములను ! 17

అల సూఫీలును భక్తితత్పరత, మాంసాహారము ల్మాని, ని
శ్చలతఁ సర్వజగద్ధితప్రసరు, విశ్వాకారునిఁ జేతనా
ఖిలవర్ధిష్ణు విహారసారుని, బరుఁ గీలించి చేతస్సులఁ
దలపోయఁ నిజజీవితంబుల గడుఁ ధన్యాత్ములై క్రాలరే ? 18

దారులో హాశ్మ చిహ్నంబు లేరికైన
గలవుకావె ? శిలామసీదులను వాంఛ
శిష్టపూజాసుపుష్ట మూర్త్యేష్ట మరయ
సమమ ! చిత్తహస్తిని బట్ట, సాధనమగు
వదియె ! జెండాలు, బ్రతిమలవలెనె కాదె ? 19

కాబా, వేంకట గిరులం
దే బాలిశులైనగాని, యెగ్గు పనులలో
దూబలునై వర్తింతురె
ప్రాబల్యా, ఖొరాను, దైవవాక్యాలె కావే ? 20

బయలే యాలయ మర్కుఁడుఁ శశియు దీపంబుల్, మహౌదార్యపుఁ
దయయే యర్చన, సత్యమే తపము, నుద్యద్భక్తియే యార్జితం
బయి, సత్యస్ఫురణానుయోగ మమృతంబై యొప్ప నొప్పారు, ని
ర్భయులౌ జ్ఞానులుగాని, తక్కొరులు, దైవసూక్తులఁ గాంతురే?

అని తనలో దర్కించుచు,
ననఘుండును, దనకుగూర్చు నాశ్రవుఁడగు, సా
యనను, గృహస్థు, బురోహితు
ననుకూలత బలము జేఫు, నాలంబముగా.

డెందమున విచారించియు,
ముందర దన తల్లియొద్ద, మూదలసేయన్
బొందిః యానని స్వగృహా
ళిందంబును జొచ్చి కృతి ఫలించెడు సరవిన్.

అమ్మకు గలరూప్రును, దా
నిమ్మగ యోజించు చాలు, నీలువు, దెలుపన్
సమ్మత మర్థుల కెదియో
ముమ్మర మదికాదు, వీధ్ర ముస్నగు ననియెన్.

నీవ్రిము నీడనుండి, కడు నేర్పున దల్లికి నన్న చెప్పుచో
నావ్రజ కానుజున్, సుసఖవర్గము నోర్మికబ్రోచు సాయనున్,
దీవ్రిత దెత్తు నేనని పదింబదిగా నను, బుక్కరాయఁడా
పై, వ్రజనంబుజేసి, కొనివచ్చెను వెన్కనె విప్రముఖ్యునిన్.

వర పంపనుండి, వచ్చిన
హారుఁడీవని, వాకిట నెదురరిగి, యనుజులున్
హరిహారుఁడు, నతని కెరగిరి
నురసలు, శిరములును, నేల నురళింపంగన్.

"శుభమస్త"ని, సాయనుఁడున్
రభసమునన్, వారినరసి, పత్రిమనుండగుచున్

విభుఁడిదు, మణికుట్టిమ, స
న్నిభ మూర్ణాస్తరముపైన, నిహితుండయ్యెన్. 27

అనువదిలేక, బందిగొన, నాపదలోఁబడి, ఢిల్లిఁజేరి, రా
జును, దము బిల్చునంతకు, నిజాయతిఁ బేర్చుచు, దప్పులేమియున్
బెనఁకువ జూపుచున్, రిపులు బెల్లుగ దన్నుఁగను గారవింపగా
దనరియు, నెప్పుడున్ విమత తత్త్వము, సత్త్వము, గోపనీయమై
యొనర, నటించి, యాయికపు యోక్తములన్ విడునట్లుగొల్చుటల్

స్వాంతమునొవ్వ హక్క డనుజన్మునిగూడి వచించి, వెండియున్
గుంతలదేశ మంతట నకుంఠిత శౌర్యవిదగ్ధులై, ప్రజల్
సుంతయు భీతిలేక తమచూడ్కులు మాధవు నంఘ్రిలందె, యా
శాంతములన్ దదాజ్ఞలను సాంగముసేయుటయందె నిల్పి, య
త్యంతము దిగ్గుబాట్ల సులతాను దపింపఁగ, బన్ను మానుటల్.

మల్లికునాయబు, లేఖల
ఢిల్లిఁ గలవరపడి, తన్ని దేష్ట, తుఘులఖుం
డుల్లము, చెడియుండుటయును,
మొల్లము, దమపుణ్యాలతయు, మొగదొడ్డుటయున్. 30

అడుసున దిగబడి యెడదీయరాకుండి,
యెటులొ పైకెత్తిన యేఁతమనఁగ
చెఱువెండి, తూముమన్నరలి, పూడియు, వాన
కాలువ, తెఱచిన గండియనఁగ
పెనుమబ్బు లొకతట్టు వ్రేలగా, ధ్రువతార
చాటువెల్గున, గ్రాలు చాటయనఁగ

ప్రామేటిసుళ్ళలోఁ బడకుండ బూర్వాబ్ధి
నొడ్డుకు దూఁటిన యుషుపమనఁగ

సుంత యవనేశుకృప, తమ్ము వింతగొల్ప,
కొనకు సుల్తాను తలపులు, గూటువగొని
వరవుడును మాన్పి, పరమతం బొరయజేసి
ప్రతినిధులుగ, దమున్, వెన్కఁ, బంపుటయ

సాంతముగ దెల్ప, సాయనుం డంత వినియు
నదరు, బెదరును, దొందర, వదరు లేక
“యింతకథను విద్యారణ్యుఁ డెఱిగియుండె
నరసి వేచియెయుండె త్వదాగమనము”.

అనుచున్ నుడివియు, వారల
“ననితర భావముల వచ్చి, యన్యమత మలం
బును దొలఁగంగ, భవిష్య
త్తున కనుకూలించు దీక్ష దొరయుం”డనియెన్.

విని, వారలు, “సిరి మొగక
ట్టెను, గురుదేవుని కృపయు ఘటిల్లు” నటంచున్
ననయంబుగ, వినయంబున
మునుకొను ననుజులను వేదమోదియు దనిపెన్.

“కన్న కడుపాండ్రు నలరగ
మున్నుగ నేర్పాటుజేతు మొగకొని మీరల్
చెన్నుగ దదియున్ రండా
సన్నము జనసభయు గూడు సప్తమి యందున్”.

అని వేగ నచ్చ జెప్పియు
మునితమ్ముఁడు, మంచితలపు మూన, యనఁగ, వీ
డ్కొని, రాజులు, బయటికి, దగ
వెనుకొన, నిల్వుఁడని పల్కి, వెడలె ముదితుఁడై. 36

అక్షతదియనా డిర్వురు
నీక్షించిరి గురువు, నాత్మహితు, నాతనిచే
నక్షీణ దీక్షఁగొనిరట
నక్షయ పంపాతటాన, నమరింప సిరుల్. 37

వచ్చిన భారితల దేశికుఁ
డొచ్చెము లేకుండ నరసె, నుత్తమతీర్థం
బచ్చపు బారిమినుకుల నుడు
లుచ్చంబుగ, దోసఁగుగడిగి, యుతకముదీర్పగ. 38

మానిత మఘమర్షణ సు
స్నానము, వృజినాపహంబు, నవభారత వి
జ్ఞానము సంధింపఁగ, వా
రూనిరి, వైదికపథంబు నురవుగ మరలగ. 39

ఋజువర్తనమె, విప్రహితమని ఋషులు, వం
శములేని బాలుని, విమలుజేసి
రార్యులు కాని, యన్యాన్వయులను, భక్త
లుగనె, రామానుజుం డిగురజేసె
నఘమర్షణ స్నానమని, మాధవుఁడు, మతాం
తరుల బవిత్రత నొరయజేసె,

రామదాస సమర్థుఁ డోమి, రామజపంబుఁ
దార్చి, యున్నతికి సాధనముజేసె,
అనలవిధి, నితరమతీయు లందినంత
హైందవత నొంది రల, దయానందువలన
భవమెదియొ ? హారంబేల ? వలయునెడ
విహిత మొకదీక్ష మతమిచ్చి, వృద్ధినెఱపు

ఎనుబదివేలయేండ్లు చనియెఁ, హిమపాతయుగంబున
న్మనులును వేదవాగ్రచనముఁ గొని, రప్పటి దేశవ
మొనరగ వైదికార్యయుగముఁ, దగురీతి నిరూపణం
దెను, నిగమోక్తి, ఋక్కు-ఫణితిఁ దనరెఁ, బ్రణవా
వినుతికి దెచ్చె బ్రాజదువు, వేఱుమతంబులులేని యవె
గుట్టలు, చెట్లు చేమలు, నిగూఢ నిసర్గ మహద్విభూత
దొట్టినవెల్ల దృశ్యములు, దుర్లభ దైవికశక్తు, లనూః
పుట్టువు జావులుఁ దడవబోలని దుర్గమ, విశ్వమూలః
నెట్టన, నాత్మరూపగణనీయములే యని, బ్రోయు, వ

నిఖిలాక్షరములు మనువులె
యఖిలురు చేతనులు, దేవు నవతారములే !
ప్రఖరము నిగమాంతము, త
చ్ఛిఖరిఁ మీరిన మతాద్రి, చెలఁగునె, ధరణిఁ

అల నహింసయె, యుత్తమంబైన విధిగ,
సక్షరమగు నాత్మజ్యోతి సాక్షిగాగ,
నొప్పు నుపనిషద్గీతమె, సర్వోత్తమంబు
సకలమతముల కాది విశ్రాంతివేది.

హరిహర బుక్కరాయ లిర్వు లాత్మపునీతత, నంది, మీఁది కే
తెరగని యోగిసత్తము నుదీర్ణగుణోత్తము, బృచ్ఛఁజేసి, స
త్వరముగ నుత్తరంబిడగ, భక్తి గృతాంజలి నెత్తి వేడ, వి
స్తరముగ నాతఁడున్ బ్రజల దన్నువిధానము, నిట్లు వాకొనెన్. 45

పంపాపతియె, సార్వభౌముండు, దక్షిణా
పథమురర్వరకు నెల్ల, వార్ధివరకు
హితమతులై భ్రాత లేవురు, రాజ్యంబు
లను గెల్చి, తత్ప్రభుతను వహించి
హరిహరు నగ్రజు ననలాత్ము ప్రతినిధి
గా, విధేయత గొల్చి, కావవలయు
వివిధప్రజల నాత్మవిజ్ఞత, బాధ్యతల్,
సుఖజీవికలు గూడు సొబగుతోడ

సహితుల, ముసల్మనుబలాల, నడచి తోలి,
కుంతలంబాది భారతంబంత నేలి,
యేమతంబున, ద్వేషంబు బ్రామకుండ
శాంతి నెలకొల్పుటయె, లక్ష్యమింతె! కనుఁడు.

పౌర ప్రతినిధి సభయున్
జేరి యిదే నిశ్చయించు, జెన్నుగ మీరున్
వారక వర్షము లోపల
బూరింపుఁడు నెల్లలెల్ల బూర్ణస్థిరతన్. 47

ధాతయు వచ్చినంతనె విధాతృననుజ్ఞయు జెల్లినట్లు మీ
రాతత రాజ్యకర్తలయి, యన్వహమున్ బనిగొండు, భాగ్యసం

ధాత, యుమాసమన్వితుఁడు, తప్పకఁ దోడగు మీకు, ధర్మసం
ప్రీతి యెసంగుదాఁక నని, పేర్మి, గురూత్తముఁ డానతిచ్చినన్. 48

విని చిత్తమ్మని యనుజులు
మనుకువులకు దరలిరంత, మహిమోత్తరుఁ డా
ముని, విద్యారణ్యుండును,
తన పొలమును బండుతఱియు డగ్గఱియె ననెన్. 49

సాయనుఁ డది విని, మూలా
ర్థాయుతు నగ్రజునిగొల్చె నాపయి, నుచ్చ
స్థాయిని ధర్మము మేకొను
న్యాయంబుల ననుజగణము నతఁ డుసిగొల్పెన్. 50

శాలివాహన సుశక వర్షములు బదియు
రెండునూర్లేబదియు నేడు నిండు యువను
భువనదేశికుఁడైన మాధవమునీంద్రు
పనుపున స్వతంత్రి దక్షిణాపథము నిగిడె. 51

హరిహరుఁడు జుట్టుపట్టుల
స్థిరతరబల పుష్టినెసఁగ, బేర్చియు, బారో
త్కరములె సేనలుగా జయ
సరములు గట్టించె దనకు స్వామ్యము దక్కన్. 52

హరిహరుఁడు, కంపభూపతి,
నర సమవిక్రముఁడు, బుక్కనాయక మణియున్
వరశీలాంకితుఁడగు, మా
రరసున్, ముద్దపయనంగ నలరి రనుజులున్. 53

ధీవరుఁడగు సంగమునకు
నేవురు వీరాత్మజాతు లిభశతబలురై
పావన రాజ్యస్వారసి
కావాప్తికి, రచనజేసి రవగతి యుతులై. 54

అన్నపిల్పులకెల్ల హాజరౌచునె బుక్క
వరుఁడు దిర్పతిదాఁక నిరవుగొనియె,
సాయను తోడంది సాగి కంపనరేంద్రుఁ
డుదయగిర్యంతంబు నూఁతగొనియె
మైసూరు నారగ మలెరాష్ట్రమంతయు
మారరసు జయింప, మట్టుకొనియె
మొలవాయిసీమ తెక్కలినాడు, ముద్దప
ధవుఁడు గెల్వఁగ గీర్తి తారుకొనియె

గోవ నిర్జించె మాధవగురుఁడు ; రాష్ట్ర
సైన్యము, గదంబ వనవాసి చంద్రగుత్తు
లవఘళింప హొయ్సలుల రాజ్యంబు చేరె
నంత నెక్కించి రట వరాహధ్వజంబు
నైదుఖండా లమరె, హరిహరునిక్రింద. 5!

తానూరవుల ద్రవ్వి తరగలలేపు పొం
గులు, ముత్తెముల నెత్తుకొనగ బిల్వ
నరబీహయంబుల నర్పింతుమోడల
నని పేరెలుంగుల నలలుదూఁక
నమృత హాలహాలాల హావణింతు మిాచక్కి
నని ఘోరుల నిలంబు లాలపింప

పగడాల దీవుల పసిడిగడ్డలిటంచు
తాపి జూపుచు నుర్వి డాపలింప
శీకరాసారకరుఁడు రత్నాకరుండు
పశ్చిమమున గోకర్ణేశు ఫాలనేత్రు
దర్శనార్థమై యొడ్డుల దాఁటి మీర
రసునకున్ రత్నముల గానుకలొసఁగె బ్రీతి
హరిహరుఁడు భక్తి నవ్వాని యతికి నిచ్చె.

అరరే ! హక్కఁడు, పూర్వపశ్చిమ సముద్రాధీశుఁడై,
గర యజ్ఞాంతమునన్, సుభోజ్యమయి యోగ్యంబైన సాగ్ర
సిరి, దివ్యంబు హవిస్సు నింద్రుబలె ప్రాశించెన్ ; మహేప
హరునిన్ జ్ఞప్తికిదెచ్చు సిద్ధిఖని, విద్యారణ్యయోగీంద్రుఁ
చురవౌ గీతము లాలపించిరి కవుల్, శ్రోత లుమ్మోదంబందగ

సురుచిరశీలురౌచు నృపసోదరు లిట్లు రహించుచుండ, నా
హరిహరుఁ డొక్కనాడు తన యమ్ముల వాలునఁ దాల్చి,
వరుఁడు నభస్థలంబున నవాంశు కదంబము జొన్పుమున్నె,
ర్థర మృగయావినోదరతిఁ దార్కొని యొంటిగనేగె, క్రొం
చరియదెసన్, మతంగగిరిచాయను జట్టడవిన్ జరింపఁగన్

అప్పటికే జనుల్ నిలువరయ్యెడ, గీములు నేమి లేవు, ప
ర్వప్పలు, జిన్నతిప్పలును, దోరము లచ్చటలేచి, లేళులు
ప్పున గంతులేయుచు దగుల్వడుచున్ వలలన్ బడన్, వె
ప్పిట బట్ట వేటరులు గూర్చొని చూతురు కన్నులుంగు

తన వేటకుక్కయును, దా
నును నొక గుట్టకడనిల్చి, నుసతోలఁగన్, బెం

టిని రాయు నొక వృకంబును
గని విల్లంది శరమేయగా గదురు నెదన్. 60

వృకములజాడ బొంచి కడువేగమ పట్టెను నుచ్చుమల్లి యా
నికటవిహారి, యొక్కటి ; కనీనికలున్ నుదురున్ బ్రయోగమం
బొక ఫణితిన్ గుఱిన్ దడవ నొయ్యన నేసె శరం బిలేశుఁడున్
వికలతలేక నప్డు పులి వెంపరలాడుచు దూఁకె రాజుపై. 61

ఆసమయంబునం దచటి కాగతుఁ డాతనితమ్ముఁ డుగ్రుఁడై
దూసి కటారి యాచిఱుత దొమ్మకునెక్కిడి వ్రచ్చె, నార్భటిన్
బ్రాసెను జీవ మయ్యదియు, బజ్జనె యిర్వురు నాగి చూచుచో
మోసమువచ్చెనంచు వృకముల్ నెలవు ల్విడద్రొక్కి పాఱగన్. 6

కనిస చెన్నంగినక్కలు, కలఁగియేగె
బొచ్చుతోకల వఱడులు, బెచ్చు తొలఁగె
నుడుములును ముంగిసలును, దిశ లొరసిపోయె
శశకతండంబు బర్వుల సారె పాఱె.

కుర్కురములు, గుండెల్లన్
గర్కశముగ జూచుచున్, ముఖమ్ముల నుచ్చి
ఘుర్ఘురుచిన్ వెలుగ, నిలన్
మూర్కొనుచున్ వెంటనుఱికె భౌవ్ భౌవ్వనుచున్. 64

ఆతురమున దూఁకు జెవుల
పోతులు నొక్క పొదరింటి మూలకొముగఁగన్
బ్రాతిగ మొఱుగుచు, శ్వానము
లాతల ముట్టంగలేక, నాతంకించెన్. 65

కుందే ళ్ళింకొకమూలకు
సందియముఁ గుందులేక చల్లగ జారెన్
మందమతుల బోలుచు, నే
చందమొ, కుక్కలునుజూపె సాధ్వసఫక్కిన్.

అన్నయు దమ్ముఁ డిట్టి భషకావలి చేతకు అచ్చెర్వోవుచున్
గన్న విశేషముఁ దడయకన్ గురుఁడుఁ వినదెల్పెన్ మ
భ్యున్నతి కద్దితానమగు, బూని శశంబులువోలె, పౌరులు
దిన్నగ నిర్భయాత్ములయి, తీరిక గొల్చిన కూఁతలాచు,
పన్నత నుండువారలట, పట్టణముఁ సిరులెక్కి తూఁగెడున్

అది సుశకున దృశ్యం బిఁక
ముదమారగ గట్టుఁడీరు ముంగల నగముల్
పొదువగ దుర్భేద్యంబయి
పొదలు వలయుచోట్ల కోటబురుజులు పెరుగన్.

అను విద్యారణ్య మునీం
ద్రు నుడువులున్ దలకు నెక్క, రూఢంబగు, వి
న్ననువున్ వాస్తుజ్ఞానుల
యనుకూల స్థలవిచారణాదిక మమరన్.

మహానాడుగా నొప్పి, మహనీయవాసమై
మహితమౌ పురము, నిర్మాణమొనర
నహింత సూదనులైన యారాజపుత్రులు
యతినాథు నాజ్ఞ ఘంటారవంబు
గుర్తుగానైన ముహూర్తంబునన్ శంకు
విడు యోజనన్ శ్రద్ధ నడరియుండ

మూషికముగని, నిర్మూలింప మార్జార
మాలయంబున గంట గూలదన్న
నా మాఱుమోగితయే యదననుచు బునాది
వైచినతర్వాత లేచె యమియు
"దేవియానతి కాద నిర్దిష్టమిదియు
కర్మకతన, బిల్లియు నొక కారణముగ
నీ ముహూర్తము బూర్ణాయు వెనయ" దనుచు
ముని, యనిర్వేదమున, విధి ముదల యట్టి
దనుచు, నక్కజంపడియు దా గినియకుండె. 70

విద్యానగరమనగ, నన
వద్య ప్రాకార దుర్గ వప్రాంచితమై
హృద్యంబగురీతిని, సం
పద్యానము, పట్టణంబు, వర్థిల దొడగెన్. 71

అరిభీకరమై, ధనికా
కరమై, బహుకాందిశీక కరుణాశ్రయ వి
స్తరమై, యనేక రథ్యో
దరమై, విద్యాపురంబు త్వరగన్ బెరిగెన్. 72

నగములు మూటిని జుట్టన్
దగవై, కోటయును దీర్ఘతరమై, జాగై
ముగియదు, పురదుర్గాకృతి
నగమై ద్రాఘిష్ఠకాలసరణి నరించెన్. 73

నుసలగలేదు నిర్మితియు, నూతన, మొక్కవిధంబకాదు, తా
రసిలుచు నచ్చటచ్చట విరాజిలు రక్షకకూట పంక్తి లిం

పెనఁగగ గేహసర్పణము బేర్చెను నొక్కెడ, నిండ్లుకట్టగన్
దుసికులు బీదలెల్లరకు దూర్ణమ ద్రవ్యసహాయ మేర్పడెన్.

మితిమీరు నెండ తెమ్మెరల చెమ్మట లూడ్చి
శ్రామికుల్ ధనికవేశ్మముల గట్టి,
రాపైన వర్షాల నాపగా కుల్యలు
వరిమళ్ళబడి కృషీవలుల దన్ని,
కూలీలు, నాయకాంద్రోలి, భృతుల్గూర్చి
నిల్పిరిండ్లను, శరన్నిశలయందు,
సీతుగాడ్పులుమాయ, శిశిరంబు దరిచేర
గోఱలి నిశాంతముల్ తెఱుచు బెంచి

రిట్టు లాఱుకోసులదవ్వు నెట్టుకొన్న
నగరమున్ బదినెలల లోనన్, గ్రమంబు
గాఁగ, నెదిగె ముక్కాలుభాగంబు ; నెడము
లెన్ని తావులో శేషించె ; నింతలోన.

ధర్షములేనిత్రోవ, వివధంబుల డించు వితర్దు లేర్పడన్
వర్షము జుట్టుజుట్టె, బుధవర్గము హర్షముదొట్టె, సాధువా
రములన్ వివేచనపు గంగయు బుట్టె, జనాంగ సంఘముల్
ముదీరి, దుర్ణయము దార్కొను పెల్లడనట్టె, వైద్ధికుల్
ములొగ్గుచున్, బరుసనేయఁగ జేరిరి, శంభుసన్నిధిన్.

ధాత యుగాదికి, బట్టెను
చేతోముదమున్, బ్రజాప్రసిద్ధ సుఖశ్రీ
ద్యోతి, యదృష్టము, శుభసం
స్ఫీతము ; పట్టాభిషేక విధియున్ గదిసెన్.

పంపాపతి పాదముల, న
పాంపతి, సామంతపతులు, పంపిన కానుకల్
74 పెంపెసగి, రాశిపడియె, ని
లింపులు గీర్తించి రభవు, లింగోద్భవునిన్. 78

ఆచార్యుండును బూజ్యుండై తనరు విద్యారణ్యునాజ్ఞన్ కళా
వాచస్పతింద్రుండు, భోగినాథ కవియున్ బౌరోగవుండయ్యె, వృ
ద్ధాచారాంచితులైన బ్రాహ్మణులు సాహాయ్యంబుసేయన్ శుభ
ప్రాచుర్యుండు, పురోహితత్వపద మొప్పన్, సాయనుండయ్యెడన్.

తొలుతన్ బురలక్ష్మికి బూ
జల జేసియు, మెరవణిన్ బ్రజాతతులు, సుమాం
జలులన్ గురియగ, రాజును
బలములు గొల్వంగ బెట్టె, వజ్రపుగద్దెన్. 80

వైశాఖ శుద్ధసప్తమి
75 బ్రాశస్త్యము నించు లగ్న భావమునన్ బ్రా
గీశనిభుని, హరిహరుని, శు
భాశీ రభిషేకవిధులు యాగము లొప్పెన్. 81

"ఆ ధర్మరాజు దమ్ములు
సాధించిరి సమరజయము, సాధుహితంబున్
76 మాధవుదయ, నటు, పొదలిరి
మాధవుదయ, హక్కముఖ కుమారులు నెలమిన్". 82

అనుచున్ వందిగణంబులు
ననిశముగీర్తింప విభుండు నవిరతభక్తిన్

77

దనతమ్ములు గొల్వ, సనా
తన ధర్మస్థితుల నోమ దత్పరుఁడయ్యెన్.
ఒక్కొకదెస నొక తమ్ముఁడు
నిక్కియు భుజబలము జూపి నేర్పుగ నచటన్
జిక్కని పాలన ప్రజలను
జొక్కించిరి, పుడమి, నాల్గుచెఱగులు దామై.

అప్పుడు, కన్నదమ్ముల, ముదశ్రుకణంబుల, నన్నదమ్ముల
గప్పుచు, నోరుగల్ దొఱగు కాలమునుండియు, మమ్ము బెం
చొప్పడ, రాజు నల్లురుగ జొన్పి దయార్ద్రిత గాచి పట్టమం
దొప్పుగనుంచి ప్రోచితి రహో! తమ కేమియొసంగువార ః
చొప్పున మ్రొక్కుటొక్కటని, చుట్టుచు, దేశికు బ్రస్తుతించిః

మాధవ విద్యారణ్యుఁడు
సాధితము స్వరాజ్య మిపుడు! సాధ్యము నిగమాం
భోధరముల నర్థసుధా
శ్రీధారల్ గురియజేయ, జెల్వగు ననియెన్.

హరిహరుఁడు శిరంబొగ్గియు
విరిసరముగ వేద విశ్వవిద్యాలయమున్
బరపితి రిక, విద్వాంసుల
ద్వారగన్ రప్పింపుడనుచు బ్రార్థించె గురున్.
'చూచా' తప్పని గురువును
"వాచంయమి, శృంగగిరినివాసి, యుపనిషత్
వాచోనిధి, విద్యా తీ
ర్థాచార్యాంఘ్రిలకు బూజ లర్పించుటయున్.

నీ పట్టమునకు మునుపే
ప్రాపని నిర్మింప శంకు బట్టించిన వి
ద్యాపుర నిర్మాణము, త
ద్వ్యాపృతియున్ దొలుత, పూర్ణతన్ గనవలయున్. 89

వానిని బూర్తిచేసి పెరవారల సందడి కుందులేని య
ట్లానికలాచు బాసటగ నాంధ్రపదంబును గన్నడంబు నిం
పూనగ మండలేశ్వరుల బూనిచి సైన్యములన్ జయోదయా
ఖ్యానము లల్లనేర్పి, వెరవారగ సుస్థిర పాలనంబునన్
జేనెడు పొట్టకై జనులు చింతిలకుండగ, బ్రోవఁగావలెన్. 90

సుస్థిరములు, శుభశాంతులు
స్వస్థత చేకూరినపుడె, పరమార్థమునన్
సుస్థితి లోకుల కగు, దుర
వస్థలు దెగ నెల్లసిరులు వర్ధిల్లు నిలన్.

సమ్యగ్దృష్టియు, సుమనో
రమ్యతయు, సహృదయులందు, రాజిల్లునెడన్
గమ్యంబగు, సద్బోధము
కామ్యార్థము లొకటియై, వికాసము గొల్పున్. 92

ఇది లోకంబున నైజము
పదుగురుమాత్రము శతాన భగవద్రతులై
యెదుగుదు రవ్వారలలో
నొదవు సదుత్కంఠ యొకని కొండొకచోటన్. 93

హేయము బింబం బీశున
కీయద్భుత సృష్టి యెల్ల! నీశుని లోకం

బాయా తరుణవములర్ గని
ప్రాయిక మొకటిగ బుధుండె పరికించు మదిర్.

తదితరజనతయు, భాగ్యము
లాదిగిన, తుష్టిర్ వహించి, యూర్ధ్వముఖతకై
గదియుట యొక్కొకచో నగు,
నదనున నిడినట్టి పైరె యాదరువు ధరర్.

అని యుగ్గడించు దేశికు
గని హరిహరుఁడును నర్థకాంక్ష వచింపర్
గొను మదె పంపాపతి ధన
మును, వడ్డియు మొదలు నిచ్చు మునుకువతోడర్.

అనవిని, రాజేంద్రుఁడు, జ
య్యాన, తమ్మని గూడిపోయి, యలసత లేకర్
బనులెల్లను దీర్చు తెరువు
ననువులు దానెఱిగి, మిగులు కర్జముఁ బూనెర్.

పట్టంబై నది మొదలుగ
నెట్టన గప్పంబు లిచ్చు నియతిని దప్పర్
బట్టెద నని, తుఘ్లఖుఁడును
నిట్టలమగు, నీర్ష్య, దాఢి నెఱపగ, నెంచెర్.

విని యది తెల్పబంచె నొక వేగును, వేగ బ్రతాపరుద్రనం
దనుఁడగు కృష్ణరాజు, వినుత ప్రీతిభాన్వితుఁడైన మాధవుం
డును, బెనుసేనలర్ బెనుప దూర్ణము యానతినిచ్చె, సైన్యము
పనుపడగా హరుండు నరిపాతము పూర్తిగ నెన్నిసాగుచుర్.

ఓరుగల్లు, స్వసైన్యంబై యొరసి, పాదు
94 షా బలంబుల నెల్లను జావమోది
తేరిచూడగ రాకుండ దిరుగగొట్టి
యంత, పంపకు వచ్చుచు, హరిహరుండు. 100

కదనములను, వీరావేశ మొదవ, నేచి
95 పగతురను, నూంచముట్టుగా దెగగ, బోరి
చౌరవతో, స్వర్గధామముల్, చూఱగొన్న
కడిమి, మగులకు నై "వీరగల్లు" నిల్పి. 101

ఓరుగల్లాదిసీమల నోనరు విభుల
96 నుదయ రవి తేజులగు రెడ్ల నుచితగతుల,
గారవమున, నటనట, భూదారులగుచు
నెలకొనంగబూన్చి, వారల బలము గొలువ. 102

విజయియైవచ్చె, నట్టి దోర్వీర్యవార్ధి
97 హరిహరాఖ్యుని నగరి నహర్నిశంబు,
బ్రోచినట్టి, బుక్కాధిపు, భూరిశౌర్య
మించ కగ్గించి, యాశీర్వదించె గురువు. 103

బుక్కరాయాదులు బ్రోదియొనర్పంగ
98 రాజధాని వృద్ధి నోజగనియె
విపణివీధులు బెక్కు వెలయంగ రత్నముల్
రాసులై పడియెను రథ్యలందు. 104

నంతకాలంబు గడచె విశ్రాంతివేళ
99 యై, చతుర్మాస సువ్రత మనుర నలరు,

యతివిభుని, విద్యారణ్యు నంఘ్రియుగము
లంటఁ బనిగొని హరిహరుం డటకు నేగి. 105

మాపును రేపు కష్టపడి, మాన్యములౌ భవదీయ సూచనల్
రేఁప, నవశ్య మెల్ల సవరించితి, మీరొకనాడు వచ్చి, మా
యోపిన శక్తికొద్ది నుభయుల్ సమకూర్చిన వెల్లకార్యముల్
దాపున గాంతురేని, మహితంబగు, దుష్టియు నబ్బు మాకనన్. 106

వల్లెయటంచు బల్లకియు వెంబడి రాగ, సూక్తముల్
గొల్లున భోగినాథుఁడును గూడి వచింపగ, మేను, మానసం
బెల్ల, విభూతిజాత కృదహీన రుచిస్తమితంబు, సత్తపో
వేల్లిత సౌహృద స్తిమిత విస్ఫురణాస్థగితంబు లొప్పఁగన్. 107

యతియు, నిరాడంబరగతి
జొతలో జను దేర, బురము జుట్టును జూపెన్
మతిమంతుఁడు, హరిహరుఁ డా
తతవిక్రముఁడైన బుక్కధరణిపు తోడన్. 108

ఓం తత్ సత్

శ్రీరస్తు

ా భారతము — సభాపర్వము

చతుర్థ ఖండము

శ్రీ మాధవ విద్యారణ్యుని యుత్తర జీవితము,

ప్రత్యయధారిణి, గో
పావననిపుణ, పూర్వ వీరక్ష్మాప
ప్రప్రసాదకారిణి
శ్రీ ప్రణవజ్యోతి యొసగు శ్రేయోర్థంబుల్.

ంగభద్రా సుతరంగ శైత్యము లూను
    ననిల బాలురకు విహారభూమి !
ాంగు పంపాప్రేమ లంగరు బిగదీయ
    శివు నావ నిల్చిన చెలువు రేవు !
హాన్య మతంగాద్రి మాల్యవత్ క్షితిధర
    హేమకూటాగ్ర సంక్రామితంబు !
ర్ణాటదేశ మహార్ణవోదిత రమా
    నిచిత ధమ్మిల్ల మాణిక్యభాతి !
దేశదేశాగత జన నివేశమయము !
ధనిక గుణరత్నములకు వైధనికయగుచు
వివిధ సువ్యక్తిభూతులు వెలయు నెలవు !
హంపిచేరువ బొల్చె విద్యాపురంబు.

శ్రీ విద్యారణ్యుఁడు నృప
సేవితుఁడై ఋజుగతిఁ విశిష్టము నగరిఁ
బావనముజేసె నడకఁ
జీవనగ దయార్ద్రదృష్టి శీకరనిరతిఁ.

అంతట సంతసించి యతఁ డాదృతి బుక్కనిజూచి యింక నీ
వంతు పరాక్రమంబును, నవార్య సుధీబలముఁ జెలంగ, నా
క్రాంత మహీతలంబును, సుఖస్థితి, సుస్థితి, నుంపఁబెంప, నా
ప్రాంతములందు భద్రతయు బ్రాపును జేర్పగ, ముప్పుదీర్పఁగఁ.

ఆ ప్రతాపరుద్రుని కాలమందు నీవు
నుదయగిరిరాజ్య మోమితి వదియుఁ గంప
పతియు బాలించు ; యువరాజపదవి నొదిగి
పెంపుమింక సామ్రాజ్యంబు నింపుదనము.

ఈ యెన్మిదేండ్లలో మీయన్న హరిహరుం
డాజి, నరాతుల నేర్చియడరె,
నతనికి హొన్నూరుపతి, యంకితుండయి
పడమటి కడలి కాపై, తనర్చె
బాదముకోటయు నాదవానియు, దుర్గ
వితతి ససైన్య ముద్ధతినిఁ దొడరె
నుత్తరదిశయందు నోరుగల్లిభుఁ డాది
రెడ్డిరాజులు యుక్తరీతి వెలసి

రైన, భామినీసుల్తానుఁ డకట ! ప్రక్క
బల్లెమైయుండె ! నా పెనుముల్లు బలిసె !

నస్యంబులగు పనుల్ బెనుచుచుండి
సేయనిచో, ముప్పుగూడు దీన. 5

బూజ్యపాదుఁ డుత్తుంగ మంగ
ం, విద్యాతీర్థ యతివరుండు
నలిచ్చె నయ్యనఘునకును
్రతి రుఱవు మర్యాద లీరు,
ంలకు దగు సద్వ్రతుల నొసఁగి. 6

షంబు ధనికులు పరమదాత
స, కఱవునులేదయ్యె ! కాట
దీరె నుపద్రవమ్ము లుడిగె !
జనుల్ ముదము గడింది గనిరి.

దేవి భువనేశి, యసమకరుణ
న బొన్న వర్షంబు గురిసె
ఃరు బంపాపతి పఱుండిధనము
్గ వడ్డియు మొదలుఁ జేర్చి.

ంమకల్ప భవ్యార్థ వివృతి, నా
రాయణాఖ్యుడు వాజపేయయాజి
ర్వేద సువ్యాఖ్యాన ఫణితుల
ారమ్ముఁ, దమ్ముఁడు సాయనుండు
ఋగ్వేద సామ స్వరాగమ, భాష్య
హామికల్, నరహరి సోమయాజి
దుద్ఘుష్ట మురుశిష్ట యోగంబుఁ
వెన్నెల, బండరి దీక్షితుండు

శుద్ధ సదుపాసనేద్ధులు సిద్ధులగుచు
నలరు పండిత తండంబుఁ గొలువుదీరి
తోడుపడ, వేదభాగంబు లూడదీసి
బోధసరణుల దేల్పంగ బూన్చినాడ.

మధుర, కోవ్వూరు, మంథెనల్ మాని, వచ్చి
భారతీతీర్థ శిష్యులై, వరలినట్టి
నల్వురు గురూత్తములు గూడినిల్వ, బార్థి
వాబ్దమున, నవగ్రామంబు లర్థినొసగె
హరిహరుఁడు; వారు షడ్దర్శనార్థవిదులు.

అంతయుగూరి యొక్కయెడ, నబ్బినయంతకు, నాకుజూప, [illegible]ంతము సంప్రదాయ నిగమార్థములన్, గననౌ, సదస్య[illegible]తములన్, దదీయము, ముఖాముఖి జర్చల బేర్చుచుండ, [illegible]తములొాచు భాష్యము విధంబు బయల్పడుచుండు నిత్యవ

ఈ వైదిక పారిషదులు
ప్రోవై విద్వాంసులిచట భూరిశ్రద్ధల్
దావులొలుకగ, నిరుక్తము
త్రోవన్ గల గొందులెల్ల దొలగించుటకై.

వలసె, ద్వాదశహాయనంబులును నేను
నుత్తరం బొకయించుక శాంతి హత్తు నిపుడ
వేగబోయెద, వ్యాసర్షి, వేదవేత్త
[illegible]ర్శనార్థంబు; కాశికై తరలనిండు.

అనుచు బల్కిన సంయమి నరసి, యాత్ర
సమత, గొనసాగ, గట్టుదిట్టముల జేసి

ిమద్విచారణ, నెఱయ సల్పి
ముష్మలు, వీడ్కొని యరిగిరంత. 14

ఒడికాల నుడుకుజోతి వహించు
వపు కంబంబు, నూపురమును,
న చొక్కపు రాగి పదకాన
ర భుజోన్నతి బేర్చు వాయుసూతి
ంత్రో జరీ లెక సక్కమాడంగ
ంసుపు త్తరీయంబు వల్లెవాటు
ు హాాయ లీక్షించు మఖ్మలు
ంగియించినట్టి కుళ్ళాయి చెలగ

మధ్యాంతరహిత ! యోయప్రమేయ !”
ంచు, జాగంటి మ్రోయించి, యడుగు నెత్తి
గోవిందు గోవిందవెట్టి, యపుడు
ఈశ్వరు దాసప్ప వెడలె, ముందు. 15

నికు లెల్ల బైరాగులగుచు
వ, గషాయ శుభ్రాంబరుండు
యతివరాళి యాత్రకును వెడలె
ార్యాఖ్య భూతంబు, సేవకుఁడుగ. 16

ాజవిభవంబును లేదు తపోబలంబు నం
భూతమును బోవు తెఱంగును ముందు కేగుచుఁ
సంపలును దివ్యఫలంబులు బాలు నారగిం
, యతివిభుండు గమించెను పాదచారియై. 17

పిచ్చి తుఘ్లఖు క్రౌర్యంబు హెచ్చుకొలది
వంగ ఘూర్జ రాయోధ్య మాళ్వముల పతులు
దిరుగబడి కల్లకల్లోలమై, దేశమెల్ల
జనుల హాహాకృతుల గోడు సంద్రమయ్యె.

అపుడు గుమిలేని గమనిక, నరిగియరిగి
పుండరీకాక్షు వలగొని, నిండుమదిని
బాణలింగవిభూషు, గోపాలవేషు
పాండురంగని భజనలో పాలుగొనియు
సుప్రదక్షిణ ఫణితి నాసువ్రతియును.

ద్వారకనుజొచ్చి, కృష్ణు గృపాసముద్రు
నష్టభార్యావిశిష్టు నవ్యయుని, గురుని
సంస్తుతించి యచ్చోట ప్రశస్తిగన్న
ద్వారకాపీఠు నాహ్వాన ఫణితి, మసలి
మాతృగయ కేగి, యాపైన మాతృదేవి
నంబ పాదంబు లంటి, యనంతరంబు
నభయదాత్రి, జ్వాలాముఖి, నరసి వెడలి
మధురకడ గనె యమునా నిమజ్జనంబు.

వర కురుక్షేత్రమున సరస్వతిని మునిగి
కలుషహారణ త్రివేణి సంగమము నొరయ
నరిగి యట మునిపల్లెలు నలపుదీర్ప
గంగయొడ్డున దరలె ననంగుడగుచు. 2

ఆపై వింధ్యనివాసి దేవింగని యాహ్లాదంబునుం బొంది, సం
తాపౌఘంబులు వీడఁజేయునని, విద్యారణ్య మానీశుఁడుర్

ాపించెన్ భవనాశి గాశి, యచటన్, భట్టున్ నిరాఘాటమై,
పంబెల్లను బాయునంచు యతికిన్, వ్యాసస్మృతిన్ గూర్చుచున్.

తుషము ద్రొక్కండు, వ్యాసుండు ; కృషినిజేసి
యతని కారుణ్యబలమున నసురవృత్తి
నాకు దొలగింపుఁడనుచు, విజ్ఞానభరితు
ధన్యచరితు, విద్యారణ్యుఁ డారసిలియె. 24

అటులె యగుగాక యనుచు, దయాంతరంగుఁ
డైన ముని యట శుకుతండ్రి నలఘు వినతిఁ
దనిపె, భాగీరథీ దివ్యతటమునందు ;
శీఘ్రకాలంబుననె, తపస్సిద్ధు నతని
జేరరమ్మను వ్యాసాజ్ఞ, చెవులఁబడియె. 25

వారణాసీ సంగ మోరు తీర్థములలో
నఘమర్షణ స్నాన మాచరించి
అనఘ దశాశ్వమేధాంబు తీరము సొచ్చి
తత్పరత్వంబున దనువు ముంచి
పంచాపగాకూట సంచిత జలములన్
మణికర్ణికన్ గూడి మాఱుమున్గి
శ్రీ హరిశ్చంద్ర సంశ్రితము రేవున, నిల్చి
ఘనుని చింతామణి గణపుజూచి

యమియు నుత్తర దక్షిణ యాత్ర లరసె
బిందుమాధవపాదనఖేందు లసిత
కాశికాపురి నవిముక్త ఘట్ట మొరసె,

పిదప, వ్యాసపూర్ణిమనాఁడు, పెందలకడ,
పొట్టు, కల, ఘుట్ట మొకతట్టు, నిట్టనిలిచె. 26

సుబ్రాహ్మ్య ముహూర్తమునం
దబ్రంబుగ యతియు వేచి, యాశ్రితుకొఱకై.
యేబ్రమ దొరయఁడు ; విషువం
డాబ్రహ్మాంజలిని వ్యాసు నర్చించుతమిన్. 27

అక్కడి కయ్యెడ నొక్కఁడు
మిక్కుటములు జడలువ్రేల మిన్కునొడలితో
జక్కఁగ నేగక, తుషమున్
బ్రక్కన బడిపోవ, దాఁటి, వారిన్ జొచ్చెన్. 28

వారి నాతఁడు మెట్ట, నివాళియిడుచు
గంగ, పుష్పాంజలి నొసంగి, వంగి, పొగడి
యతని పాదంబులన్ బడి, యవల దాఁటి,
సాగిలబడియె, నాదృశ్య మాగమజ్ఞుఁ
డైన యోగి విద్యారణ్యుఁ డాత్మ దూఁచె. 29

ఆగతుని తేజు, బొడవును, నలవిగాని
వగచు, గంటి కస్పష్టమై, యరయరామి
వ్యాసుఁ డతఁడని యెఱిఁగి పాద్యంబునిచ్చి
దివ్యదృష్టి నిమ్మనుచు బ్రార్థించె, నంత. 30

నె మానీశుని, బ్రావృ డంబుధరసంకాశున్, దిగీశాది దే
వనికాయావిరతార్చితాంఘ్రి కమలోద్భాసున్, జతుర్వేద పా
నవిన్యాసు, నిజాశ్రితాఘచయ నిర్వాసున్, రణద్బ్రహ్మ సూ
సనిధానోక్తివిలాసు, భాగవతగీతాశ్వాసునిన్ వ్యాసునిన్. 31

ప్రాగల్భ్యము, భక్తి, సము
ద్వేగము, వాగులుగ జార్చు వివిధప్రణుతుల్
బాగుగఁ బల్కుచు బ్రణతుం
డై గౌరవమున జూచు వ్యాసు, నర్థించె నిటుల్. 32

విమలయోగజ్ఞాన వినియోగ మహితుండు
నిండుభక్తుండు శుకుండ గాను
భాష్యత్రయంబున బ్రస్థానసరణుల
శ్రుతినించు శంకరసూరి గాను
సర్వార్థ సారస్యపూర్వక కవితల
జొక్కింప గాళిదాసుండ గాను
సునిగమామ్నాయ శాస్త్రోక్తి వివరణ మ
హాంభోధి, మధ్వమహర్షి గాను.

వేదముల మూలమేతీరొ వెరవెఱుంగ
సింగరార్యుని, యసురత, చినిగిపోవ
నాదుమది శుద్ధ సిద్ధి నున్నతిని దనర
నాశ్రయించితి సిద్ధేశు ననఘు నిన్ను
భక్త హృద్వాస! వ్యాస! అవ్యయవికాస! సీ.

అనుచు నిల్వ, ననుగ్రహింబడరఁ గాంచి
సింగరార్యుని వృజినాలి శిథిలపరచి
"నిగమ భాష్యంబు వ్రాయింపఁదగుదు వీవు
నబ్జభవునంశ బుట్టితి; వగుదు నేను
బాసటగ" నని యభయంబు వ్యాసుఁ డొసఁగె. 34

తళుకున్ శంపయువోలె వ్యాసముని యంతర్ధానమైపోయె నే
యళుకున్ లేకయ, సింగరార్యుఁడు, మహా హర్షంబునన్ యజ్ఞభు
క్కళ ప్రాపింపగ, దేజరిల్లుచు, మునిన్ గైదండపై నొక్కె ; ని
శ్చలుఁడై, యోగి, యలాయిదాల్, దెలియఁడా శాంతప్రశాంతస్థితిన్

ఆపయిని సోలు నంగంబు, లలమికొనుచు
నంబుజాప్తుని యుదయంబు నరసికొనుచు
జానుదఘ్నంబు లంబువుల్, జార్చుకొనుచు
మునియు, గంగా నిమజ్జనంబునకు బూనె. 36

ఆగంగాతీర మనోజ్ఞ సైకతతలం బా, రమ్యశీతా నిలో
త్తుంగాంబుప్రసర ప్రమాంగముల బెన్ దూగుల్, తరంగంబులున్,
జెంగావుల్ విరజిమ్ము భానువులచే, శీర్ణంబులా, చీకటుల్
భంగింపన్ బడి, యూడి పాఱువడు వా, వాసంతికోద్యోతముల్.

కనియునుఁ దలమున్కలుగా
బొదివిన, గంగాతటాంక పృథుతరశాంతుల్
గుదురుగ, నున్మని, మునియున్
సదమలము సమాధినొనరె సహజమనీషన్. 38

ఒక ముహూర్తం బతం డున్మనివ్యగ్రతన్
వాఙ్మనస్తనువుల బలుకరాని
యనుపమానంబైన, యానందమున నుండి
యెఱుక మిగుల, బయలు నెఱిఁగి లేచె. 39

బయట సాక్షాత్కరించిన వ్యాసుఁ డఖిల
విశ్వమయత, లోపలకూడ, వెలుగుచుండ

యతియు బరికింప, నిగమాగమముల, సత్య
వివృతులున్, బట్టబయలైన విధము దోఁచె. 40

గంగాసంగమ పుణ్యభాజనత నంగంబెల్ల పొంగారఁగన్
నింగిన్ జూచుచు, నర్ఘ్యముల్విడిచి, నిర్నిద్రాదృతిన్, వాలుకా
లింగం బర్చన జేసి, శాంతిసుషమాలింగ్యంబు, సుజ్ఞానమున్
జెంగుల్గాని విభూతిరేఖలను, వాసింపంగ, నయ్యోగియున్. 41

పరమసంతుష్టి, సింగరభట్టు గూడి
వెనుదిరిగి, గయన్ జేరియు, విష్ణుపాద
మంటి, యంత కాళీఘట్ట మరసి, యామె
కెరగి, యాజగన్నాథుని నరస జొచ్చి.

కూర్మేశు భజియించి కోటిలింగాలలో
గోదావరీజలం బీదులాడి,
రెడ్డిరాజులు నిడ్డ, నడ్డపాలకి నూఁగి
యాయువిచ్చిన లింగ మర్థిగొల్చి,
కృష్ణాతరంగిణి గిటికొన్న వేదాగ
శిఖరి నిల్చిన, నరసింహు నరసి
శ్రీశైలవిభుని, నక్షీణ మోక్షాధ్యక్షు
భ్రమరాసముల్లాసభవుని మ్రొక్కి-
భాస్కరక్షేత్ర నివాసి, బ్రహ్మేశ్వరు,
మాతను, జోగుళాంబను, భజించి

తుంగభద్రా తటాకంబు, ద్రోవ నడచి
వత్సరాంతంబులోపల, వచ్చి చేరె

పెంపెలర్చి, నిలింపుల కింపుగూర్చు
పంపయొడ్డు ; విరూపాక్షు పాదతలము.

పదునాల్గేండ్లు భుజప్రతాపగరిమన్, భాసిల్లి, విప్రార్తులన్
బ్రిదులన్, దుర్మదవైరి దుష్కృతి తమోరింఛోళి భంజించి, ధ
ర్మ దయా దీధితులన్ వహించి, యుదయార్కప్రాభవంబూని, -
దుదిశల్ సంద్రములాను సీమఁ గఱటుల్ దుల్లంగ, బాలించియున్.

హరిహరుఁ డనుజుని బుక్కని
నరపతిగా నెన్ని, భూతనాథుని, పంపే
శ్వరు నెన్నుచు, గైలాసం
బిరవుగ గైకొనెను, కీర్తియే, యిల నిల్చెన్.

శ్రీ విద్యారణ్యుండు, శు
భావేశుని బుక్కరాయు, నారసి, సామ్రా
జ్యావన ధర్మస్థాపన
లీవు నొనర్పుమని, యాజ్ఞనిడె తత్క్షణమే. 4

పట్టముగట్టెను, ప్రజలున్
జుట్టములై, సమ్మదంబు జూఱగొనిరి, శా
ర్యోట్టంకితమగు, ధర్మంబును,
గట్టెక్కెన దనిరి, బుధుల కాతర్యమునన్. 4

రాచవారు, రేచెర్లవారలును, రెడ్డి
రాజులును, రాయబారుల రాణ ననుప
నముల మణిహారములు మౌక్తికముల దండ
లతులముగ బుక్కఁడును, బహూకృతుల బంచె. 4

నాల్గునేండ్లకు, మున్ను సంగ్రామములను
బడుగుసుల్తాను నెగిచి, కల్బరిగి గెల్చి
భామినీరాజ్యపతిగాఁగ, బరగు గంగో
కండె రాడయ్యె, నీర్ష్యాదికమ్ము బొరయ,
నోరుగల్పతి కండయ్యె, యుండెననుచు. 49

బుక్కరాజేంద్రుఁడుఁ బట్టమెక్కె నాతఁ
డేలు నారంభదశలోనె యోలగమ్ము
నొరసి యిర్వురు భామినీశ్వరుని భటులు
నా నవాబాజ్ఞ విన్పించి రాగడముగ. 50

సభనుగూడిన సామంతవిభులు నవ్వ,
మంత్రులెల్లరు మదుల సంభ్రమము మొనయ,
పౌరముఖ్యులు నక్కజం పడుచునుండ,
తురకపాటకు నొకని ముందునకు ద్రోసి. 5

"ఇతఁడు సంగీతవిదుఁడు సమిద్ధగతిని
మాప్రభుని మెప్పుగనె బహుమాన మీరు
చేయుఁడని మా నవాబంపె, జిత్తగింపుఁ"
డనుచు భటులును, వివరింప నవనిపతియు. 52

పుష్పమాలికలనుజుట్టి, బోరుకలఁగ
తప్పెటల గొట్టుచుఁ, జనుల్ రొప్పుచుండ,
ఖరముపై, వీరినెల్లర, పురమువీధు
లంతత్రిప్పుట, బహుమతియగును గాదె ?" 53

అనిన, నట్టులె వారికి నయ్యె శిక్ష
వారును నవాబునొద్దకు బాఱె, యంత

కంటెను బదింత లవమానగాథ లల్లి
యప్పగించి రేడ్చుచుఁ గనువిప్పఁగాఁగ.

పటపట పండ్లుగీటుచును, భగ్గునమండి, నవాబు, సేనలన్
దటుకునఁ జేరదీసి వెస దండపతుల్ నడువుండు, పంప యు
త్కటకటు మర్కటంబులకు దావు! నృపాలుఁడు, గాఫరాట,
క్కుటమగు కోతిచేష్ట లాడిగట్టెనొకో! తలమీఁది కన్నులై.

అని భామినీనవాబంత కాకారియై
తడవుసేయకుండ దాడివెడలె
బుక్కరాయఁ డతని పొగరడంచెడు నొక్క
యుక్తిబన్నె, రిపుల నోడగొట్ట.

ఎదిరిన సేన నష్టమగు నెట్లనటంచును, బుక్కరాయఁడున్,
కొరద యిసుమంతలేక, పురి నేదొ రహస్యవిధాన వీడి, తన్
గదుముచు శత్రువర్గములు, గాల్నడకన్, జనుదేర, దాపునన్
గొదుకక, కొండలోయలనుఁ గొందుల దాగెను, మాటుపీగుచున్.

పొండూరు కొండనిండుగ,
మెండుకొను రహస్యచరుల, మిడుతలువోలెన్
దండిబలంబులు, గొలువఁగ
నొండొకచో వేచియుండు నుర్విపుఁ బట్టన్.

తురకబలము, సర్దారులు
నురకయ ముట్టడులఁ జేర్చి, యుద్దామముగన్
తెరువులగట్టియు, నేఱుల
దరులన్ గావలి నిడిరి వృథాశ్రమ బడుచున్.

చేవయుడిగిన యరులబలము
ంగ దుర్గంబు విభుఁడు జొచ్చె ;
గొట్టగలేక, బెగడువడిన
ులు వోవ బుక్కావనిపుడు. 60

ారలును రెడ్డిరాజులును బలిసి
లాగ్రిజ్యస్ఫురఁ దునక్కలొందినారు
ను భోగభాగ్యము ల్వడసినారు
ికి బూజ్యంబె రాజ్య'' మనుచు. 61

చివరి వినాయకదేవు, కాక
శ్య, నోదార్చి, నాత్మీయువలెనె,
ముల నిచ్చి, సద్బుద్ధి గఱపి,
నొకచోట మనికిగా దనువు నోమ. 62

ఁవ్వ యీక నవాబు నోడగొట్టి
ను గౌరవమును గాచి, యేచి,
చర్గవారిదే సొడ్డులేక,
ుఁడైన విద్యారణ్యమౌని గొల్చి
రాయఁడు సామ్రాజ్యముఁ భజించె. 63

ందిన క్రియాశక్తిరాయలశిష్యుఁ
డగు, మాధవామాత్యుఁ డాత్మమెచ్చ
ొండకుఁ గోట పేట నిర్మించి, య
నంతసాగర మంత్రి, సంతసింప
లచెరువులు, గాల్వలు, ద్రవ్వించి
బచ్చురాట్ ప్రెగ్గడ, ప్రస్తుతింప

ముద్దప బసవన ప్రముఖులు, సేనాను,
లుత్తమ ప్రభుభక్తి, నొలసి వెలయ

పంటనేలల బంగారు పండజొచ్చె ;
వివిధ వాణిజ్యసంస్థలు విరివియయ్యె ;
పల్లెపల్లెల గ్రాలె సత్త్రశాల
లిద్ధమతి బుక్కరాజేంద్రుఁ డేలునపుడు. 64

ఎవనికవిత్వముల్ బువుల మెత్తులనన్, రసభావ వాసనల్
నవనవ శోభనొప్పె, కవినాథుఁడు నాచనసోమనాథుఁడున్
చవిగొనె బుక్కభూభుజుని సంపద ! పెంచుకదిన్నె యగ్రహా
రవసతి, బుక్కరాజు, కవిరాజుల బ్రోచినసౌరు, దెల్పెడున్. 65

మాధవమంత్రి, రచించెను
మాధవ సునిదానమణిని, మంత్రులె, కృతులన్
భూధవునేల్బడి వ్రాయఁగ
సాధితము, సుభిక్ష మెంత చక్షుష్యమొకో ! 66

సాయన విద్యారణ్యుని
సాయమునన్ వేదవృత్తి సొంతము, రత్న
ప్రాయముగను, భాష్యోక్తుల
వ్రాయన్ వీలయ్యె, బుక్కవాల్లభ్యమునన్. 67

పరసొత్తులు, పరదారలు
పరికింపఁడు బుక్కపతియు, పతనంబుల నా
తరుణముననె సేయవు, మఱి
పరగించున్ జేట జీర్తిపగిది ననుమతిన్. 68

ర్థ సుగతి విడువకయు, ప
ర్థంబుల జెడుపకుండ, నధిపుఁడు విద్యా
ర్థుఁ సాశ్రియుజేసియు,
ర్థకతఁ జరించె విబుధ సాధుహితముగన్. 69

హానవతయె, తనలక్ష్యము
హానుగ దేవాంశవెలయ, మనిపె సుజనులన్
జ్ఞానాశ్రయుఁడయి, తనకున్
మ్యానత గానట్టిభాతి నూల్కొనె నతఁడున్. 70

కాలవశులు సర్వులు! నిల
కాలమె పక్వంబుసేయు కాగలపనులన్!
కాలము డగ్గఱె, బుక్కని
కాలంబము ధర్మపరుల కరుదనిపింపన్. 7

హాబ్ధియున్ దొలఁకి గడ్డనుగూల్ప ఫలామ్రభూజమున్
ఁ! బుక్కరాయఁడును స్వర్గముజేరెను! వార్ధకంబు ను
ు ముంచిమెత్త, దనువేమియు నిల్వదటంచు, శృంగగి
నివాస మెన్నెను, మహామతి, మాధవయోగిచంద్రుఁడున్. 7

రెండవ హరిహరుఁడును, ను
ద్దండ పరాక్రముఁడు, బాహుదర్ప సముద్య
ద్గాండీవియునై, నీతికి
నండగ, సింహాసనంబు నారోహించెన్. 73

నానార్థనిఘంటువు, కృతి
బూనెను జైనమతియతఁడె,వో "యిరుగప" సే

నాని, యమాత్యుఁడు, కడు
జానుగ దోడ్పడెను, రాజు సమరార్థములన్.

సాల్వకులుఁడు, గుండప్పయు,
నిల్వని నీఱొచు రిపులు నిల్వక బాఱన్
కొల్వనకున్, గీర్తి రుచియు
బల్వగ లాభములఁగూర్చె, బతికి హితుండై.

బచ్చపరాజును, ముద్దప
లొచ్చెము లేకుండ రాజ్య మున్నతిజెందన్
విచ్చిన కరవాలములన్
దెచ్చిరి, విపులవిజయప్రదీప్తుల నెపుడున్.

విద్యారణ్య హితోక్తియు,
హృద్యంబయి ధర్మభూతి కేడుగడగ, సం
పద్యోగముల బడసి రన
వద్యముగ, నృపుండు మంత్రివర్యులు బ్రజలున్.

సాయనుఁ డెన్ను ధర్మకృతి సంపద బొంపిరివోయె, నెల్లెడన్
వ్రాయఁగఁడంగెఁ గాలము సువార్తలఁ గీర్తిపటంబుపైన, సు
ధ్యేయములయ్యె వేదములు; పొంగెనుఁ దీర్ఘగతు ల్సుదీర్ఘసౌఖ్య
ధాయక వీచులన్ దొలఁకి; ధన్యతఁగాంచెను రాజ్యలక్ష్మియున్.

మాయనసూతి మాధవుఁడు మాన్యుల సాయన భోగనాథులన్
బ్రియమువచ్చునప్పటి కపారము వైదుషి నందఁజేసి, బో
ధాయను నుద్దియై తనరి, తానును, ముప్పదియేటనే, యతి
త్వాయత వృత్తి చేకొని, నితాంత తపస్సువిభూతియుక్తుఁడై.

ువదియై దబ్బంబులు
ువుగ సామ్రాజ్యసృష్టి నాథుండై, ప్రా
ుకుల భాష్యము, ని
ల సత్పరిపాలన ప్రచారము, నడరన్. 80

మాంత దేశికుని కట్టకడన్ దనసత్కృతుల్గొనన్
ాసిరమ్మనుచు విప్రునిబంచిన, నాతఁడున్ "సనా
దంబు శ్రీప్రభుపదంబును దక్కఁగ నొందు।నొల్లనే"
, మాఱుఁవ్రాయగని, యయ్యదె సూచనగాగ లేచి, యొ
హామెల్లయున్ విడిచి, యాత్మపథ ప్రవణాంతరంగుఁడై. 81

ుస్థితమై పంపాతట
ుస్థిర ధర్మప్రసిద్ధి శోభిలెనని యా
ుస్థేయుఁడు, మునియును, గా
స్థ్యము మఱచి, పరమహంసగ దనరన్. 82

శృంగేరి, సుశాంతిఖచిత
భృంగారము, భారతీ వివేకజ్వాలా
శృంగాంగారము, విద్యా
శృంగారాగారమున్, వసింపగ గోరెన్. 83

మూరునేండ్లును, బడెన్, వయ సింక, వరాకవృత్తులన్
ఁ బేర్చు నీతనువు మాయకమున్నె, సురాపగాజటున్,
కన్నె నెయ్యరిని, గొల్చి ముకుందునిచేత మోక్షమున్
న గొందునంచు, నతికోవిదుఁ డాయతి, యాయతమ్మగన్. 84

అష్టమఠంబుల, నిగమా
వష్టంభములై యెసంగ, బాదుకొలిపె, రా

జిష్ణుఁడు, బుక్కఁడు, ధన సం
పుష్టంబులఁ జేసె, భూరి భూదానములన్.

పవలే దివ్వెల నెత్తుటాది, ఘనతల్ ప్రాపించె, సర్వజ్ఞ
ష్ణువు, విద్యాహ్వాయతీర్థపాదుడయి, యాసుజ్ఞాని, పు
చివసించెన్, శ్రితశిష్యవంద్యుఁడయి ; యాచిన్మోది త
స్థ విచారాంబుధి భారతీశ్వరుఁడు సంస్థానంబు బాలించె,
ద్వ్యవహారార్థము, దత్తమయ్యె దశసంపద్ధామ, సద్గా

ఆసర్వజ్ఞుని, యంతే
వాసులు, నిగమాంతగురువు, భారతియను ధీ
భాసియు, మాధవుఁ డపర
వ్యాసుడు, శంకరసమాఖ్య యతివర్యుండున్.

వాదులయందు బెద్దయయి, వైష్ణవముఖ్యగురుండు, క
థాదయితుండు, భాగవత తత్పరుఁడై నిగమాంత దేశికుఁ
డాదృతి భక్తిమార్గమున కగ్రతఁగూర్చె, మనోజ్ఞ వాగ్ఝ
ప్రౌఢియొనర్ప ; నమ్మహితుబోల్పగ నాతని కాతఁడే త

అల శంకరానందుఁ డఖిలాగమజ్ఞుఁడై
కామకోటినిగల గద్దె నెక్కె
భారతీతీర్థుండు దారు దేశికునాజ్ఞ
శృంగేరిపీఠాన జెల్వుగాంచె
శ్రీకంఠశిష్యుఁడై శిష్టుఁడై కవిత, న
త్యుచ్ఛ్రితి భోగనాథుండు వడసె
సంగమక్ష్మాతలేశ్వరునకు మంత్రియై
సాయనుం డఖిలభాష్యముల వ్రాసె

అనఘులగు, సహాధ్యాయు లనుజు లిటుల
సార్థక సుజీవితముల, బ్రశస్తినెనయ
మోదమందియు, తనజని మొనసె జయ, వి
తరణాలని, మాని, శృంగేరిపురిని, జేరె. 89

భారతీతీర్థ గురువర్యు పజ్జ నిలిచి
యచటగాంచె విద్యారణ్యుఁ డచలదీక్షు
చారుతర మాన మురుతపశ్చర్య బూని
సారముఱవగు నాత్మ ప్రశాంత శాంతి. 90

ప్రకృతిరూపిణియై, స్థాణు పరిభ్వాణియును
నోరువిడక, క్షణక్షణ, నూత్నశోభ
దాల్చుచుఁ, దివ్యతను తటిత్తాండవమున
చిద్విలీనుని, శివుని, రంజించె నచట. 91

శంకరాచార్యు వెన్నంటి సంస్కృతి తెగి
చేరె మండన మిశ్రుండు (సిద్ధకవిత
మలయు భవభూతి, కృతి తతి మఱచి) యోగి
వర్యుఁడగుచు సురేశ్వరాచార్యుఁ డచట ! 92

పతిపదంబులజాడనే, సతియు నేగి
భారతీదేవి సకల విద్వద్విభావ్య
కొండయడుగున గుహలోన, గౌరి, చేరి
విమలతనువుఁ దపోగ్నిని వేల్చె నచట ! 93

హృత్కమలమందె, శ్రీచక్ర ముదితమన్న,
షణ్మతస్థాపకుం డాదిశంకరుండు,

వేఁడి, కాశ్మీరముననుండి, తోడుదెచ్చి
విబుధవంద్య, శారదను, స్థాపించె నచట ! 94

ఆదిశంకరుఁ డెటనిల్చె నరయలేము !
కాలడి యతీంద్రుఁ డెటనిల్చె కానలేము !
ఆసురేశ్వరుఁ డాదిగా, యతులు నిల్చి
రవ్యయానంద భూమిక లరసి యచట ! 95

అదె శృంగేరి ! విభాండకాత్మజుఁడు, ఋష్యశృంగి, యద్వైత త
త్వద మగ్నుండయి, నిల్చెనయ్యెడ, సుపర్వశ్రేష్ఠులన్ బోల్తు రా
ధ్యదయాంభోనిధి, చంద్రమౌళియు, సదాధ్యానైక్యదీప్తిన్, శుభా
స్పదుఁడై యుండ, గణేశుడున్ గొలుచు బ్రాజ్యశ్రీలు బెంపారగన్. 96

అదె శృంగేరి ! సుధాస్రవంతియయి, వైహాల్యంబు బోనాడి, వి
ద్యు దఖండస్ఫుట ధాటితో డిగుచు, సద్యోజ్ఞానధారల్, ప్రమో
దదరీతిన్, దనుదాల్చువారలకు, నుత్పాదించు, వారాహ స
ద్రిదనోద్భూత తరంగ, తుంగ, యట నిస్త్రైగుణ్యయై, గణ్యయై. 97

అదె శృంగేరి ! మహాద్భుతాటవుల, సహ్యాహార్య మౌదార్య మిం
పు దలిర్పన్, హితులౌ వలాహకతతిన్, మొగ్గించి పెంచున్, దప
స్పదనుల్ నిల్వగ నాటపట్టదియె ! నైసర్గ ప్రశాంతస్థితుల్
కుదురౌ, ఖర్వటముల్, ఝరుల్, పరశివాకూతంబులన్ బూతముల్

ఆ విద్యానిధి, మౌని యాత్మసరసీహంసంబు, విష్ణున్, స్తుతిన్ ;
ద్యావాపృథ్వులలో బయల్ పరాయలుదానై క్రాలు ఫాలాక్షు, దుం
గావారిన్ విపులాభిషేక విధి ; జొక్కన్ జేసి, బాహ్యాంతరం
బే వేళన్, పరునందె లగ్నమగు, స్వాభీష్టంబు, బూరించుచున్. 99

ఘనగుహాహ్రాద నీరఘట్టాపగా కూల
మ్ముల, వసించి పరుండె జలములనును
ఔదుంబరవటంబు లశ్వత్థముల నీడ,
నాసీనుఁడై పరుం డవియె యనును
తులసీ శమీ బిల్వముల, ధాత్రి చెంతను
గూరుచుండి, పరుండు జేరెననును
శాద్వల వాలుకాస్థలముల, రాలపై
నిల్చుచు, బరు నవి, తాల్చెననును
ప్రాతరర్కునిలో జ్ఞాన మూర్తిగాంచు
సాంధ్య హేమభానువుల ప్రశాంతిగనును
అలఘు మధ్యందినాతపు నాత్మమూర్తి
సర్వసర్వంసహావర్తి, సత్యమనును. 1(

అతఁడే యోగి జనౌఘభర్త సతతాధ్యాత్మానుభూతివ్రిత
స్థితి సంరక్షణకర్త! సార్థక నిజాశీస్స్ఫాయదాదిష్టరా
ట్త్రతి వర్ధిష్ణు సుకర్మవర్తి! విపులోద్యత్కీర్తి! స్వామ్నాయ సం
భృత ధర్మావన చక్రవర్తి! శ్రుతిసంప్రీతి స్థిరౌదార్య భా
రత విస్ఫూర్తి! యటంచు నాగతు లనన్ రాజిల్లెనమ్మాన్నియుల్.101

ఎనుబదియైదు హాయనము లిద్ధమహోద్య మసత్క్రియాపరుం
డును, ఘనరాజ్యనిర్మితికి ద్రోవనుగట్టిన బుద్ధిశాలి, పా్రి
క్తన గురువౌచు, బెగ్గడయు, దత్త్వవిదుండును, యోగిమండలం
బున కహి భూషణుండునయి, పొల్చె! జగంబును వల్చె నాతనిన్.

"వ్యాకరణ ధాతువృత్తి"యు, జ్యోతిషమున
"కాలనిర్ణయము"ను, "న్యాయమాల" కృతియు.

నల "పరాశర మాధవీయము"ను, "భాష్య"
ములును, నతని సర్వజ్ఞతఁ బలుకుచుండె.

అంతయు దానెయై, ప్రకృతియంతట బొల్చు విభూతుల
తాఁకింతియు దానెయై, యరయు గంటికిముంగల, గన్ను
శ్రాంతము దానెయై, హృదభిరామ సుధామునిఁ, జూచు
ధ్వాంతములెల్ల బాసియు, సుధామల కేవల తన్మయుం

భారతీ తీర్థుఁడును, జన్మబాసి చనఁగ
శృంగగిరి జగద్గురుఁడయి, చెలగి, క్షయను,
చైత్రశుద్ధ త్రయోదశి, శాశ్వతగతి
తత్పదవి, నతం డంతర్హితత్వమొనరె.

ఏకనాయకంబది సూరిహితము, గాఁగ
పతి యనుంగుబంధువు లుపపతులు గాఁగ
ధర్మసామ్రాజ్య సుస్థితి దనరుటొకటె
లక్ష్యముగ, మాధవుఁడు రాజ్యలక్ష్మి నిల్పె.

ఎంతకాలంబు రాజులు నేకలక్ష్య
మొనర, తద్విధానంబును, మొనసి, నడపి
రంతదాఁక సామ్రాజ్యంబు, నవనిబొల్చె
తద్విధిచెడ, పంపా భారతంబు, నమసె.

ఏ భవ్యమహిమ నహీన పంపాతట
సామ్రాజ్యసృష్టియు జక్కబడియె
నేదివ్య వైదుషి నిద్ధమై, వైదికా
గమ భాష్య నిస్తృతి విమలమయ్యె

నేగణ్యసమతచే, నైగమాంతాచార్య
జయతీర్థముఖులు, బూజ్యతలగాంచి,
రేసౌఖ్యుని మనీష యిరవుగా, భారత
సంస్కృతి, నేడును, జాలువాఱు
నములుఁ డాధ్యాత్మిక విభూతి నపరధాత
వ్యాసు నావేశమూర్తి, విద్వత్ప్రవర్తి
స్వ పరవాద భేదమనని, సాధుమూర్తి
సిద్ధమణి మాధవుఁడు, గీర్తిశేషుఁడయ్యె. 108

ఓం తత్ సత్

శ్రీ ర స్తు

పంపా భారతము — సభాపర్వము

పంచమ ఖండము

నాంది:-

యంత్రిమె దేహము! తానే
యంత్రారూఢయు బ్రచోదయాత్తను నుడికిన్
మంత్రిణియును నయి, రంజిలు
తంత్రధ్యేయను, భజించెదను గాయత్రిన్.

విద్యారణ్యమునీంద్రి మందిర మదే వీక్షింపుడం చర్చకుల్
గద్యాణంబుల బూజకై యొసగ శృంగాద్రిన్ నిరూపింతురా
విద్యామూర్తి సమాధి యెచ్చటను గన్పిందాచు గన్పింపదే
విద్యోతం బతఁ డొందెనో పరశివావిష్కార సంసర్గమున్. 1

చారూత్సేధ శిలాత్త భిత్తికలు నుత్సాహంబు కల్పింప, వి
ద్యారణ్యాలయ మియ్యదేయనగ, భక్త్యారూఢుఁడై చొచ్చి, వి
ద్యారణ్యు సమాధి యేదనెడు, పాంథప్రశ్నకున్ మాఱుగా
నేరున్ జెప్ప రదేమి మౌనమొకొ, మిన్నేయూడిపడ్డట్లుగన్. 2

అల బిజాపురబృందగోకులమె, నెలవు
మునిసమాధికి! దర్శించు ధన్యులెవరో?
వేదభాష్యాదులున్ బంప వెలయుదాఁక
తద్జ్ఞ హృదయంబుల, సమాధి దనరు, యోగ
చంద్రమౌళి! యా మాధవాచార్య హేళి! ౩

అనునెడ బ్రహ్మేంద్రునిగని,
వినయంబున నటువు లార్య! విపుల ముదము మా
కును జేకూరెను, మీరిఁక
వినిపింపుఁడు వారిభావ వివృతిని గొంతన్. 4

అని వేఁడియు సంధ్యావం
దనమును వేదంబెకాన, దద్విధియు, విశే
ష నియమము లివ్విన వేడుక
లనియున్ వచియింప యతియు ననె నీరీతిన్. 5

జీవన్ముక్త శ్రేణిని
భావింపఁగ ప్రథమపంక్తివాఁడౌ కానన్
"జీవన్ముక్తి వివేకము"
పావనమగు సతనిబుద్ధి, బయలన్ బెట్టున్.

తత్వజ్ఞాన, మనఃక్షయ,
విత్వోన్నత సత్క్రియా ప్రవీణతలన్, దు
స్సాత్విక వాసన లుడుగగ,
సత్వంబున నిల్చు నాత్మ సహజంబనుచున్.

నిత్య ధ్యానపరాయణు
నాత్యంతిక భక్తి భావనారాధత, స
త్ప్రీత్యయరతి, హృదయాంత
స్సత్యంబును, వెలుఁగజేయు సతతం బనుచున్. 8

నల రామ యుధిష్ఠిరు
లల వాసన లణఁగద్రొక్కరైరి, కనుకనే

యలయికను నటించిరి; మన
సులు, వాసనలు జావ, శుద్ధములనుచున్. 9

గీతయు నుడివిన భక్తుఁడు,
చేత స్వాత్మైక్య మడరు సిద్ధుఁడు, నియమో
పేతుఁడు, హఠయోగీంద్రుఁడు,
బ్రాఁతిగ నిష్కామకర్మి, పరికింపంగన్. 10

ఒకటియనియు, నమనస్కత,
తకన రుడగు నుత్తమ స్థితప్రజ్ఞ యొకటె యా,
నకలంకంబుగ, ననుచున్
బ్రకటించెను, హంపియోగిరాజేశ్వరుఁడున్. 11

నిగమాగమ శాస్త్రజ్ఞుఁడు,
సుగతాదిక వివిధసమయ సూక్ష్మవిదుండున్
ప్రగతి మతాదర్శచణుఁడు
నగు నాతని వాక్కు లర్థమగుఁ దజ్ఞులకే. 12

వర పరమహంస తానై
పరమము విద్వద్యతిత్వ పటిమకుఁ దెరువున్,
గురుతుల, విద్యారణ్యుం
డరుదగు ననుభూతివెలయ, నాడెన్, గృతులన్. 13

అని బ్రహ్మానందుఁడు ఘనుఁడీ
చిన మాటల, జిన్నవారి చిత్తము లలరన్,
మనికిత ముదుగఁగ గురియిం
చెను, సంధ్యావందనార్థ శీధువు లిటులన్. 14

సంధ్యావందనానువాదము.

ఓం హరిః యని, మొదలిడి యుర్విఁ జనుఁడు
మాన కెట్టి దుస్థితిలోననైన, మఱియు
నపరిశుద్ధుఁడైనను, శుద్ధుఁడైనగాని
విమలుఁడగును బాహ్యాంతరముల, బరము
పుండరీకాక్షు సంస్మృతి బూనెనేని. 15

హరిని స్మరియించి, యాపైన, నంబువులను
కేశవాఖ్య నారాయణు నీశు మాధ
వుని దలంచుచు, మువ్మారు, వినతిచేసి
యాచమించి, యిర్వదినాల్గు, నాహ్వయముల
నర్థయుక్తముగా, భక్తి ననగవలయు. 16

నిరవధిక సుఖాత్మనిరత త్రిమూర్తియా
కేశవునకుఁ దొల్ల, గేలుమోడ్చి
జ్ఞాన సర్వస్వ ప్రసారాధినేతయా
నారాయణునకు, వందనమొనర్చి
సర్వజీవాధార సారశక్తివహించు
మాధవునకును, నమస్కరించి
గీర్వాణవేద్య ముక్తిప్రభుండును మహీ
ధరుఁడు గోవిందు నుత్తముని గొల్చి
సకల చరాచర జగతి నిండియు, లోన
వెల్పట వెల్గెడు విష్ణు నెఱిగి
జ్ఞానపరియుక్త నిష్కామకర్మికి వల్చు
మధుసూదనునకు, నమస్కరించి

ముల్లోకములు నిండి మురియనివేల్పు ద్రి
    విక్రమమూర్తికి, వ్రేళ్ళుజేర్చి
అణువుల నణురూపి యఖిల శివప్రదుఁ
    డగు వామనునకు, నంజలి యని
సర్వ భవైశ్వర్య సంస్థాయపదుఁడైన
    శ్రీధరునకు భక్తి, జేతులెత్తి
ఇంద్రియంబులకెల్ల నేలికయై హృదిఁ
    దనరు హృషీకేశు, దయను గోరి
సకలసృష్టివిశేష శక్తి మూలుండగు
    పద్మనాభుని దేవు, బ్రస్తుతించి
తన కుక్షిలో జగత్త్రయము డాచియు నేచు
    దామోదరునకు, వందనము సల్పి
అఖిల జీవాకర్షణానంతశయునకు,
    సంకర్షణునకు, నంజలి ఘటించి
భూతౌఘములనెల్ల నాతతవాసియౌ
    వాసుదేవుని హృన్నివాసు, గొల్చి
అనుపహతవిభూతి యనుపమతేజస్సు
    వెలయు ప్రద్యుమ్నుని, వెలుగు నెన్ని
పరమస్వతంత్రుఁడై బద్ధుఁడు కానట్టి
    యనిరుద్ధు నంఘ్రులయందు, వ్రాలి
అక్షరాక్షర తత్త్వముల కతీతుండైన
    పురుషోత్తమునిమీఁద, బుద్ధి నిల్పి
పరిత్యజ్యఖేంద్రియ ప్రసృతి కందనివాని
    కి, నధోక్షజునకును, గేలు మోడ్చి

శిష్టరక్షణ దుష్టశిక్షణ క్షముఁడైన
నరసింహునకు, వందనములఁ జెప్పి
నాశనరహితుఁడై, నలువకు దండ్రియు
నైన యచ్యుతుని, సుజ్ఞాన మొరసి
భవహరణుం డఘవనదావ దహనుండు
నగు జనార్దనుని, సహాయమొనసి
వర గరుత్మద్దివ్యవాహనుఁడు, ననూహ్య
విభవుఁ డుపేంద్రుని, వినుతి సల్పి
దనుజ కిల్బిషతండ దండనక్షముఁ డస
త్య ధ్వంసి, హరికి, వందనము జేసి,
జీవుల కానంద శీకరాబ్ధియగు, ను
త్కృష్టుని, గృష్ణు, జక్రిఁ భజించి

యల జతుర్వింశతి శుభాహ్వయముల, విభుని
మరఁగి, మేరుపృష్ఠమ్ము, కూర్మస్థమైన
ధరణికి, నముచితాసన ధరణి, కెరగి
భూతములు బిశాచము లేగ, జేతు లూపి
పీతవైరుండు సంధ్యలో వెలుఁగుజూచు. 17

ఆ పరబ్రహ్మ నిగదితం బమరము, బర
మాత్మ, దైవతంబయి, సతం బమరునట్టి,
ప్రణవమంత్రార్థ చింతనారాధనలకు
కడఁగు సుమతి, ప్రాణాయామ కలితుఁడగుచు. 18

స్వర్భూర్భువర్మహోజన తపస్సత్య లో
కంబు లెవ్వాని యాకారమంత్రము

జన మనః ప్రేరకా(శ్రాంత సృష్టి స్థితుల్
ఘనశక్తు లెవని యాకారమంద్రు
మధురామ్లసోమ సమ్మాన్య రసాదులు
నీరంబు లెవని యాకారమందు\
విమలపానీయంబు లమృతంబునుర్క దివ్య
కాంతులు నెవని యాకారమంద్రు

ఆది నోంకృతి యెవ్వనియందు వాడమె
నట్టి, నిరుపమానుఁడు, పరమాత్మ దలచి
యతని, నిస్తుల తేజంబు నాకళించి,
ధ్యాన మొనరింపవలయు, స్వీయాత్మయందు.

అల మహావిష్ణు నాజ్ఞచే, గలిగినట్టి
యబ్జభవు దివస ద్వితీయార్ధమందు
సిత వరాహకల్ప సంశ్రితమునైన
యట్టి మనువు, వైవస్వతు నంతరమున.

మేరుగిరికి దక్షిణమున, సార భార
తావని, గలియుగాది, నిత్యప్రయుక్త
కాల దేశస్థితుల నిట్టు లోలి నుడివి
దేవ సంప్రీతికొఱకు, ప్రార్థింపవలయు.

ఆపయిన నుదయంబె, శుద్ధాంతరంగుఁ
డగుచు దెచ్చిన యుదకంబు లర్థిబట్టి
యవియు విష్ణు నివాసంబులగుట, దెలిసి,
వినుతితోడ, నోడల జల్లుకొనగవలయు,
తజ్జలాభిమంత్రిణ మిట్లు దనరుచుండ.

జలాభిమంత్రణము.

"పొసగు సమస్త సౌఖ్యములు, బుణ్యజలంబులయందు, మీరు మా
కొసగుఁడు శాశ్వతాన్నము, ముదోదయ దివ్య వివేక సంపదల్
రసవిసరంబు లీరును, గరంబు శివప్రదరూపులౌచు, మా
కెసక మెసంగ, యోగ్యవిధి నేచు రసంబు లిహాన, బంచుడీ. 23

తల్లి యెటు ల్స్వశాబ కవితానము వృద్ధిఁగోరి, య
ల్లల్లన జేరి స్తన్యమిడి, యంచితరీతిని బ్రేమజూపు న
ట్లుల్లము జల్లగాదనర, నోపిక నిండు రసంబు, దుష్టియుఁ
జల్లని మిమ్ము మాపయిన జల్లిన, పాపములుఁ క్షయించెదుఁ. 24

కలుషోత్పాటన భవ్యము
లలఘుత సంప్రోక్షితంబులై నదిమొదలో
సలిలంబులార! మాకిం
డలయని సంతానసత్త, నతివేగముగఁ. 25

నిత్యయజ్ఞంబుకొఱకు, పానీయములకు,
రుజలు శమియించుటకు, గార్య విజయములకు,
మీరు తోడ్పడి, సుఖముల మివులనిండు
ఐలిని సుస్రవంతులయి, జలంబులార! 26

ఉదకముల బండు పంటల కుర్విబతులు
మనుజు లావాసములకును, మనుగడకును
బహుళ మాధార మీర లాపన్నులార!
ప్రీతి నర్థింతు మివ్వుఁడు భేషజముల. 27

అంబువుల యంతరమున, విశ్వంబు బ్రోచు
నౌషధంబులు, నగ్నియు, నలరుచుండు

చాలకాలంబు, రవి జూడజాలు బలము,
స్వతనువుల, రుజల్బాపు భేషజము లిందు
(శిష్టుఁడగు సోమఋషి వచించె దీని).

దురిత మేదేని నాయందు నోరసియున్న
ద్రోహ మేదేని నాచేత దొరలియున్న
శాప మనృతంబు దొఱఁగ నాచరితము లవి
మీా ప్రవాహంబులో, బోవు, మిళితములుగ.

ఈదినంబున మీాలోన నీఁదినంత
మేను నాయది, మీాతోడ మేళగించి
నాడ! మీాయందు నెప్పుడు గూడు వహ్ని
చయ్యనన్ జేయు, నన్ను వర్చస్విగాఁగ.

యాజ్ఞవల్క్యుండు వాకొనినటుల, నన్ను
వహ్ని, క్రోధాభిమాన దేవతయు, గ్రోధ
నిగళ కిల్బిషానేహస్సు నెరపునట్టి
సేగి జిక్కఁగనీక, రక్షింత్రుగాత!"

అని జలంబుల మంత్రించి యంబువులను
దేహమున శిరసాది సంధించి, చల్లి
యవల, ననఘత బొల్చి, నీలాంబరమున
నెఱయు సూర్యుని, మనసులో నిండజేసి.

"అరసి యరయకగల్గె, గతాహ్నానిశల
నస్మదీయ మనోవాక్కరాంఘ్రి కుక్షి
శిశ్న రచితాఘములవి, నశింపజేసి,
శ్రితజనావనుఁడు, రవి, రక్షించుగాత!

ఇతర దురితముల్, మత్కృత మెవ్వియేని
నున్నవాని, దత్కర్తయా నన్ను, నచ్యు
తము, జగత్కారణము, నపేత త్రికాల
భేదమూ, స్వయంప్రభయందు, వేల్పువాఁడ. 34

అనుచుఁ దలచి యనంతరం బఘము లుడుప
ఋషివరుం డఘమర్షణుం డేవి నుడివె
భావవృతుఁడు దేవతగాఁగ, బాప పురుష
జలవిసర్జనార్థం బవి, వల్కవలయు
ఋక్కు లఘమర్షణ చణంబు లిద్ధములను. 35

"ఎల్ల నెలవుల నెలకొని యెపుడు వెలుఁగు
తత్పరబ్రహ్మలో బుట్టె తపము; దాన
సత్యసంకల్ప మొదవె, దత్సమయ సత్య
వాక్కు నుదయించె, నం దర్ణవంబుఁ బొడమె. 36

ఉదధిగూడియు సమలను బొడివి యెదుగ
నపు డహోరాత్రములు పుట్టె, నపుడ, నిమిష
మాదికాలస్వరూప ముత్పాద్యమయ్యె,
పరముఁడే ప్రాణితతికెల్ల ప్రభువునయ్యె. 37

కలిగించెఁ రవిచంద్రుల
గలిగించెను నంతరిక్ష కమనీయములై
వెలసెడు, స్వర్భూముఖముల,
గలిగించెఁ మానవాభిగమ్యము లెల్లన్" 38

అనుచున్ ద్రోసిలి నీళ్ళను
మును పానరించిన యఘాలి మొదలంట జెడన్

మన సెక్కెడి, నైఋతి ది
క్కునకర్గ, విడువంగ, మలినకోటియు విడుచుగ్.

నిత్యము బశ్చాత్తాపము
౯౫ సత్యముగా గలిగి యెవఁడు సల్పును సలిల
ప్రత్యయ మీవిధినిగ్, గృత
కృత్యుండగు నతఁడు, శీలకోవిదుఁడై నగ్.

అర్ఘ్యము.

ప్రణవమునకు, పరబ్రహ్మ, పరగు ఋషిగ
౯౬ దైవ మాపరమాత్మయై తనరు, ఛంద
మమరు గాయత్రి; సవితయు నాకృతిగను,
అర్ఘ్యమిడి, జపమున నరుం డలరవలయు
నీ నియమము, విశ్వామిత్రుఁ డొనర జెప్పె.

౯౭ గాయత్రీ ప్రార్థనానువాదము

విలసిల్లి వేదమాతగ
వెలయుగ్ గాయత్రి శాంతి విలసిత; జగతిగ్
౯౮ గల యెల్ల మతంబుల
సలలిత తత్త్వార్థసార సత్యము తానై.
"ప్రేరణము సేయుగాత వరేణ్య సవిత
భూర్భువస్స్వరాదుల బూర్ణమహాచు
రసము నమృత మహోజ్యోతి నెసఁగు, బ్రహ్మ
ముత్తమోద్దీప్తి, నాహృది నుదయమంది.
ఓం కృతిమె బ్రహ్మ మొక్క యక్షరమున
ధన్యుఁ డగ్ని వెలుఁగు దదధిపతిగ

ఋషి యజుండు, ఛందరీతి గాయత్రియౌ, 44
దైవము పరమాత్మ తనరు నెపుడు.

గాయత్రీ! వరదా! ర
మ్మాయమ్మ శ్రుతిప్రమాణ బుధ్నమ్మగు, స
త్యాయత సుజ్ఞానము నిడి, 45
మాయావృతబుద్ధి నఘము, మాపుము తల్లీ.

పగలు సేసిన వృజినంబు పగలె పోవు
రాత్రి నొదవిన పాపంబు రాత్రి తొలఁగు
సంస్మృతిఁ సర్వవర్ణాత్మ! సాంధ్యవిద్య 46
వీవెగా! సరస్వతి! మాకు నీవె శుభము!

ఓజస్సు దార్ఢ్యంబు నోర్పు తేజోబల
    మహిమలు, దేవధామంబు నీవ!
విశ్వంబు తద్గత విశ్వాయువును, చరా
    చర సమస్తంబు, నశ్రాంత మీవ!
జగముల నునికికిఁ దగునాశ్రయం బతీ
    తమును, గీడుల బాపు దార్ఢ్య మీవ!
ప్రణవార్థ నిష్పాద్య పరమాత్ము నాకృతి
    వీవె గాయత్రివి! మెఱుక వీవె!

దివ్య సావిత్రియు, సరస్వతియును, ఋషులు,
ఛందమును నీవె! నీజ్యోతి, సరసఁ జేర్చి
బలము, నాయుస్సు, తేజంబు, బ్రజ్ఞ నొసఁగ 47
స్వాగతంబిదె, శ్రీదేవి! యాగమింపు!

అగ్ని వక్త్రంబుగ, నజుఁడు శిరంబుగ,
హరి హృదయంబుగ, హరుఁడు శిఖగ,
అవని యోనిగను, ప్రాణాపానముల్ వ్యాన
ము, నుదానము, సమానములుగ, బొల్చు
నసువులై, లావణ్యమైయొప్పు, ధవళ తే
జాదుల, ఋగ్యజుస్సామ వేద
పాద త్రితయ వౌచు, వరలి, షట్కుక్షులు,
వ్యాకృతి శిక్ష కల్పము నిరుక్తి

జ్యోతిషములై శీర్షములుగ నమరి, యీవ
వ్యాప్తవై యుంటి వీ విశ్వమందు, నెపుడు
తల్లి! గాయత్రి! నిన్ను నాత్మను, వహించి
ధ్యానమొనరింతు, నీదివ్యతత్త్వ మెనసి. 48

బ్రహ్మ రమేశ శివజ్ఞాన సత్యాది
రూప నామముల నారూఢవగుదు,
వాస్యాబ్జముల వెల్గు నద్భుత ముక్తాప్ర
వాళ హేమ వినీల భాను రుచులు,
శంఖ కపాలాంకుశ, గదాంబురుహ చక్ర
కశల, నభయదాన కరుణ లెసఁగు,
నీ రత్నమకుటాన నూరు నమృతము, సు
ధాకర బింబంబు దాల్తు వీవు!

నీదు రమ్యహస్తముల నామోద భరిత
వరద, దివ్యకుశేశయద్వంద్వ మమరు!

నట్టి ముక్కన్ను, దల్లి నిన్నాత్మ నిల్పి
కలిత తత్త్వార్థ వర్ణ, నిన్ గొలుతు నియతి. 49

సద్ధర్మ గోచరములగు
బుద్ధుల ప్రేరించుచుండు, మొదలిటి తేజం
బిద్ధం బేదేవి యెడన్
దద్ధన్యను, నిన్ను గొల్చెదను, గాయత్రీ! 50
నిన్ గీర్తించెడు గాయకు
లన్ గాపాడుదువు! నీ విలసిత ప్రఖ్యా
తిన్ గొనెదను, గాయత్రీ!
నన్ గావు మనంతదుఃఖనాశిని! దేవీ!" 51

వహ్ని ప్రార్థనము.

జ్ఞాన ప్రదాతయై జానొందు వహ్నియు
సోమవల్లిని బిండ సాగియుగాత
సర్వజ్ఞుఁడౌ నగ్ని, సఖుఁడయి, మా యరా
తుల, దహించి, శుభంబు నిలుపుగాత
వీతిహోత్రుండు, మా విపదల నుడిగించి
కష్టాబ్ధి దరణియై, కాచుగాత
దేవతాస్తుతులచే, భావి రుజాపనో
దనమయి, సౌఖ్యమ్ము దనరుగాత!
మాకొడుకులకు, నెల్ల క్షేమమ్ముగాత!
అందరి కరిష్టవారణ మగునుగాత!
అఖిల భృత్యుల కారోగ్య మలరుగాత!
మా పశుగణంబులకు, సుఖం బమరుగాత! 52

సకల దేవతా ప్రార్థనము.

పూర్వాశ నధినాథ భూతి వహించు, ను
త్తమ దేవతలకు, వందనము లివియె!
దక్షిణ కకుబంత మక్షయంబుగ నేలు
నాకముఖ్యులకు, వందనము లివియె!
పశ్చిమదిశయందు ప్రబలురై, పరగు, గీ
ర్వాణు లెల్లరకు, వందనము లివియె!
ఉత్తర దిక్సీమ నొఱపుసూపుచు దీప్తిఁ
గను దేవతలకు, వందనము లివియె!
ఊర్ధ్వ దిగ్వాసులై, యుర్విని బ్రోచెడు
తత్త్వేశ్వరులకు, వందనము లివ్వొ!
అహిముఖాకారులై, యమరి, యధోదిశ
మనుచు, సురులకు, వందనము లివ్వొ!
రోదోంతరంబున రోచిష్ణులై, యొప్పు,
ఘన దివిజులకు, వందనము లివ్వొ!
యమునా త్రిదశ దీర్ఘికాంతస్సురమునుల్, చి
రంజీవితం బీయ, నంజలు లివె!

కామ మన్యువులను గూర్చి, కరము మోడ్తు
నేలయు, జలంబు, వహ్నియు, గాలి, మిన్ను
ననెడు పంచభూతములకు, నాద్యుఁడైన
వాసుదేవునకు, నొనర్తు, వందనంబు! 53

తొలిమినుకుల గనినై, యా
యలఘు శుభప్రవర్తనాధారవునై

వెలుగుదు, ద్విజన్మవయి, నిన్
గొలిచెద, నాయువు ధనంబు గోరితి, జననీ. 54

(వరదయును వేదమాతయు
బరికీర్తితయున్, ద్విజాత, పావనివై, న
న్నురుధన మాయువు వర్చ
స్సారయఁగ, గాయత్రిదేవి, యోము సతతమున్).

మేరూపరి శృంగాటక
శ్రీరాజిత సౌధసీమ, జేర నరుగుమా!
సార స్తవముల, విని, సు
స్మేర దయాస్ఫూర్తి! శీలమిత! గాయత్రీ! 55

కనబడు, భూతము లెల్లను
మను నెందాదేవి, జంగమస్థావర జీ
వనకారిణి, సంధ్యను, ప్రొ
ద్దున, సాయంత్రమును, మ్రొక్కుదుము, సద్భక్తిన్. 56

బ్రహ్మణ్యుండో, విష్ణువు
బ్రహ్మణ్యుం డచ్యుతుండు; పక్షిధ్వజుఁడున్
బ్రహ్మణ్యు, దేవకీసుతు,
బ్రాహ్మణ గో రక్షణాఢ్యు, భవహారుని, హరిన్. 57

దేవగణైక శరణ్యుని,
భూవలయ హితప్రపుణ్యు పూర్ణు, వరేణ్యున్
గోవిందుని, శ్రీకృష్ణుని,
శ్రీవారిజపత్రనేత్రు, సేవింతు మదిన్. 58

ఆకాశపతిత తోయము
లేకంబయి, వనధిజేరు, నెట్టులటులె, నా
కౌకసు లేరికి మ్రొక్కిన,
ప్రాకట మానతులు జెందు పరుఁ గేశవునిన్. 59

పలురూపులును గల్గి, పలుకన్నులును వెల్గ
పలుపాదములతోడ, వరలువాఁడు
పలుపేరులను దాల్చి, కలకాలము నెసంగి
శాశ్వత పురుషుఁడై, సరణివాఁడు
పలుతలల్, తొడలును, బాహువుల్ భాసిల్ల
నాది మధ్యాపేతుఁ డైనవాఁడు,
అఖిలభూత జగత్తు లందు వసించుచు
వాసుదేవుం డన బరగువాఁడు

సర్వనాథుఁ డనంతుండు! సారతమము,
నిండి నిఖిలంబు, వర్ధిల్ల నిబిడమైన,
సచ్చిదానంద జలధిలో, స్నాతనగుచు,
కోటి యుగధారి, పాదము ల్గొలుచువాఁడ. 60

శివుఁడే విష్ణుని రూపము,
శివహృదయమె విష్ణు వరయ, శ్రీవల్లభుఁడున్
శివమయుఁ డా, హరిహరులకు
దవులదు భేదంబు, వారి దలఁతున్, భక్తిన్. 61

క్షీర స్నాపిత, దేవిని,
సారార్ద్ర సుగంధ లేప సంకలితను, బి

ల్లోవరు దళార్చిత, దుర్గా 62
సారసముఖి పాదయుగము, శరణము జొత్తుఁగ.

59 తల్లిదండ్రులవోలె దనరు, ద్యావా భూమి
తలములా! వినుఁడు సత్యశ్రుతులను!
జీవనౌషధ సుఖశ్రేయదం బన్నంబు,
మాకు బ్రసాదించి మనుపుఁ డీరు!
రక్షణాసక్త శుభేక్షణులయి, దేవ
హితులయి, మెఱుక మా కివ్వుఁ డీరు!
సకలవేద శుభాలి, సర్వతీర్థ ఫలాలి,
నెపుడు జనార్దనుం డిడెడు గాత!

వేదములకు, వహ్నికిని, బృథ్వికి, ధిషణున
కోషధులకును, వాక్పురుషోత్తములకు,
మా యరిష్టములొవ్వయి, సమ్మదము లొదవ, 63
స్థిరమతిని, నమస్కృతుల్ సేయువాఁడ!

ఇద్ధసూక్తుల వంద్యులౌ, ఋషివరులకు,
60 ఘనతపంబుల బొదలు, సన్మునివరులకు,
మాతృవులకు, బితరులకు, మాన్యయశులు 64
సర్వులకు, నమస్కృతులను, సలుపువాఁడ.

సూర్య ప్రార్థనము.

61 సత్యాత్మ సుక్షేత్ర సరణి వర్తించుచు
నిఖిలంబు దనయందు నెగడువాఁడు
అర్యముండై వియదంతరంబున, శుభ్ర
ధవళాసనంబున, దనరువాఁడు

అమరుల హోతవై యజ్ఞవేదికయందు
నగ్నిరూపంబున నలరువాఁడు
అతిథితుల్యుండు, గృహంబున వైశ్వాన
రుండయి, నరులలో నుండువాఁడు

ఓషధులనంగ, నగముల, నొనరువాఁడు
భోక్తవై, జన్నములయందు, బాడమువాఁడు
నిరత మెందు, సాక్షాత్కృతి నెఱయువాఁడు
పద్మమిత్రుఁడా, మిత్రుని, పదముఁ దలఁతు. 65

వఱువాయిసంజెల, వరుస, గల్పించుచు
వ్యవహారముల, మూలమగుదు వీవ!
ధ్యానాకృతివహించి, జ్ఞానులలో నిండి
యజ్ఞ ముత్పాదించు నర్కుఁడీవ!
అనిశ మంతర్యామివై హృద్విహాయస
మును వెలిగించుచు, మొనయు దీవ!
మా కగోచరుఁడవై, మానుగ బయసుల
గోవుల వసియింతు వీవ దేవ!

ఋగ్యజుస్సామ వేదసంహితలు నీవ!
లోక సృష్టి స్థితి లయాలు, నీ కృతములు!
మూడు గొనముల నిండి, మమ్ములను మనుపు!
భూరి కరుణాలవాల! నమో నమోస్తు! 66

ఋతము బ్రహ్మం బంతరిక్షములో హంస
శుచిషత్తు వసువునై, రుచులఁ దాల్చి

హోతయు, వేదిష త్తుత్తమ స్థానంబు,
నతిథి, గృహస్థంబు, నంబుజములు
ఋతషత్తును, నృషత్తు, ఋతజంబు, నద్రిజం
బయి సవితగ జుట్టి, యంధకార,
లోకము వెలిగించి, నాకుల నరులను,
స్వస్థానముల నిల్పి, స్వర్ణరథము
నెక్కి భువనముల్ పరికించు చెల్ల యెఱుగు
సూర్యకిరణాలు, విశ్వంబు చూచుకొఱకె
యూర్ధ్వగములయ్యె! తారలు నుఱికె, రాత్రి
తోడ చోరులగతినె; దొంతులుగ, మెఱయు
నగ్నులై, రశ్ములు, జనాలి నరయు నెపుడు. 6

పావకుండవు, వెల్గువై నీ వహోరాత్రి
ముల, సృష్టిజేతువు ముఖ్య సురుల
జ్యోతి రూపులలోన, జూతుము నీవ్యాప్తి
తమసంబుపై బొల్చి, స్థావరములు
జంగమముల కాత్మసర్ణి, వర్తింతువు
దురితనివారక వరుణుఁ డీవ!
హృద్రుజ బాపి యర్పింపుము, హారితకాం
తుల, హారిదళ, శుకములకు, మిత్ర!

విశ్వబలయుతుండవయి, విద్వేషిజనుల
జంపి, మిత్రావరుణుల, సుసన్నిధి గని
సకలకృతుల, నుపహరించు, స్వామి వీవు! 68
మమ్ము నిష్పాపులను జేయు మంబుజాక్ష.

ఏడాడు బాబాల నేగుచుండెదు, శీఘ్రి
    మై నేమి విభ్రమ మగ్గలింప
తరణివై, ప్రేక్షక దర్శనీయుండవై
    రోదసి విహరింతు, రుచులు నింప
నల మరుద్దేవత లలర, మానవులపై
    దయ శుభారోగ్యాతిశయము బెంప
రోగజమ్మగు, హరిత రుచివోయి, నీ కృప
    జిల్క గోరింకల, చెల్వు పెంప,

నరుగు దంధకారముపైని, యధ్వమందు,
సురులతోగూడి, జిగిమీటి, సొబగు మిగిలి,
జాలువారు వేవెలుఁగ ! తేజమ్మునిమ్మ !
నిర్యదుజ్జ్యోతి వైభవధుర్య ! సూర్య !

ఊర్ధ్వదిక్కున కెక్కు నుడుకురోచులు, బాహ్య
    బాహ్యాంతర, రుజార్తభరము, సూర్య !
శుభ్రకరంబయి, శుగ్విమోచకమగు,
    నీవెల్గు, గొనియాడ నేర్పు, హేళి !
భూమ్యాంతరిక్షమ్మ లోముచు, విహరించు
    నీరశ్మి, శ్రేయముల్ నెఱపు హంస !
లలిత శోచిష్కేశములగు, సప్తాశ్వముల్
    కడఁగి భూతార్తుల, నడచు, మిత్ర !

వైరుల సమస్తబలుఁడవై వధయొనర్తు
వింక నాకేల రిపులతో నెడరుగల్గు ?

ఉదయమందితి వడలును, నుడిగె నిపుడు
ద్వేషబుద్ధియు లేదయ్యె, దేవదేవ! 70
ఉదయముననుండి యేకష్ట మరయనీక,
సుఖదకర! సప్త హరిదశ్వ! శోభిలుదువు,
తద్ధిత మదితియు, బయోధి, ధరణి యంత
రిక్షు, వరుణ మిత్రు లనుసరింత్రుగాక! 71

పర్యవసానము.

ప్రకృతి సహజాతబుద్ధిచే, బరగినట్టి
కాయ వాఙ్మనసేంద్రియ, కర్మ లేను,
కృత్స్న జగదభిగమ్యుఁ డుత్కృష్టుఁడైన,
ప్రభువు, నారాయణునకు నర్పణము జేతు. 7

మాని బ్రహ్మేంద్రుం డిటు,
దానేర్చినయట్లు, మదికి దాకఁగ నుడువన్,
మానని తమకముతో, విని
యానతిని గొని, చిమణాజి, యన్నను జేరెన్. 73

చేరినది మొదలుకొని, స
ర్దారుల సైన్యపతు లందరన్ బురికొల్పన్
వారలలో, 'కాన్హోజీ'
కేరుచు, నియ్యకొనె, బుడుతకీచుల నలుపన్. 74

ఆతని కది సాధ్యము, కా
దాతత ధైర్యంబు లేమియని, బాజీ రా
ట్టే, తనసేన, "గులాబా"
భూతలమున విడిసి, పోరి, పొందె జయంబున్. 75

అటుపై, రిపులన్ గదుముచు
చటుల పరాక్రమము మెఱయ జయ్యానజని యా
కుటిలుర, "ఘోడా బందరు"
పటుదుర్గము నాక్రమించి, ప్రభుత దలిర్చెన్.

అంతట బోకయ, 'రాణా'
నంతయు, దన వశముగాఁగ, నరుల నణప, వా
రంతకు విడిదిన్ జేరిరి,
కొంతయొ, యుద్ధంబు మిగిలి కోల్హానుతటిలో.

మాళవము పయి, "నిజామున్"
దాలిమి సెడ, ఢిల్లియాజ్ఞ దాడి వెడలఁగా
నాలించిన, బాజీప్రభు
వాలంబును సేయ, నటకు నరిగెను వేగన్.

చిమణాజి కర్జ మెదియని
సమరము సాగించు తలఁపె, సరియని యనగా
క్రమముగ "సాష్ట్రి మ
హిమప్పురి, తారాపురంబు" లేడ్తెర, బట్టెన్.

ఒక నూరు నౌకలు, రిపు
ప్రకరములున్ నాశమొంద, పాశ్చాత్యభటుల్
మకు రేదిరి, పిదప, "బసా
యికి" జిమణాజియును ముట్టి, యీఁగక దివిరెన్.

గాటమరుల బరిమార్చియు,
పోటరులై పోరు సలిపి, పొరపోవగ, దా

నేటు వడును సేనయు, నని,
యోటొరయని యట్టిటీరు, యోజించి వెనక్. 81

నడుము బిగించి, ఖడ్గము రయంబుగ, ముందుకుదూసి, డాయు న
క్కడి సరదారులన్, బిలిచి, గట్టిగ "నేనొకఁడే, యరిత్రవజం
బడలగ గొట్టి వత్తు నిక నన్నము నీళుల ముట్టకుందు, నన్
దడయకుఁ డీసొరంగమును దాటిరె, పోయెద గోటలోనికిన్". 82

అని, భీషణ వేషుండై,
యనికిన్, జను సచివు నరసి, యత్యుద్రేకం
బున, సేనానులును, దదే
కనియతి, భండనముజొచ్చి, కర్కశఫణితిన్. 83

రిపుల బోరి గొనిరి, తెమ్మెర
తెపతెప లొరయన్, మరాటతేనిది, జండా
నపుడే, యెక్కించిరి, పం
దెపు దుర్గము, లోబడంగ, డీకొని, వారల్. 84

వేరము తేకువల్ దొలగి, వీపును జూపుచు, పోర్చుగీసు లే
దారియు గానలేక, విగతప్రమదుల్, చిమణాజి యంఘ్రులన్
జేరి, శరణ్యమన్న విని, చిత్తము జల్లగనూని మీర లీ
తీరున దుష్ప్రవర్తనకు, దిమ్మన బొల్పడి, యేబదారువేల్
ధీరులు చావగా నిపుడు దెప్పరిలన్ గనువిచ్చు టయ్యెనే? 85

అని వారల నదలించుచు,
ధన కనకాదులను గొనెడు తఱి, ఖలమతులై,
యనుపమ రూపవతిని, యా
వనవతి, దుర్గేశు కూతు, వనజాతాస్యన్. 86

విమతులు నుపాయనంబని,
తమయంతఁ, దెచ్చి యెదుట దార్చిన, గనుచుఁ
చిమణాజియు, నవ్వి, "కటా !
బ్రమియింతునె ? నేను బడుచువాఁడనె చెపుడా !"

అని యా ముగుదను, "గల నిజ
మును వివరింపంగవలయు, మున్నుగ నీ వి
య్యానువున" నని పృచ్ఛింపఁగ
కనుకని యక్కన్నె నోడివె కలరూ పంతఁ.

తనతండ్రియె, దుర్గేశుఁడు
చనిపోవఁ దురమునందు, సన్నిహితుండై,
తన యందకాడు జిక్కుట,
తనగురువుల బోధవలన దన్నంపుటయుఁ .

విని యా సుశ్రోణికి
మును సిగ్గును బాపినట్టి, పూవిలుకానిఁ
గని, ఖై దుడిగించియు
గొనిరండని భటులబంచి, కోవిదుఁ డనియెఁ.

ఆబాల్యంబును బార్వతీప, పద పద్మారాధనఁ జొక్కి, నే
నేబై యేండ్ల కుమారుఁ డీయువతితో, నేబంధుబంధంబుతో
నేబాసంచు సుఖింపగల్గుదు నవిచ్ఛిన్నానురాగుండనై
దేబల్ మీఁర లిశేల దెచ్చితిరి బందీభూత నీసుందరిఁ.

అంచు రిపుల దండించియు, నాడె నిటుల
"ప్రాణ సంరక్షణము పొంటె, రాచరికము
ధనము మణులను విడువఁగా దగునుగాక,

పగతురె బలాత్కరింపని ముగుద నిడుట
న్యాయమైన, బ్రిదిమికై యుపాయ మగునె? 92

87 పరమత స్త్రీల భంగించు దురుసు తులువ
పల్లవికుల మెచ్చగ మీకె యలవియగును!
మతము విస్తృతిజేయించు మమత కకట
గమ్యములె దుష్టవృత్తు లాస్కందనములు?
88 మతము సుమతుల, కదియు దుర్మతుల కేల?" 93

ఒకటియు రెండె! లెక్కిడుట కోపిక యెవ్వనికబ్బు? ఆసుర
ప్రకటిత ఘోరదుష్క్రియ లపారముగా బొనరించి తీరు, మి
మ్మొకరొకరుఁ ముసల్మనులు సద్గతిజూపని హైందవు ల్సదా
89 కటు కుటిలాత్ము లందురు, నికారణ కారణులైతి రెందుఁ.

"స్వోరుఖండము మాంస మురుదయ నసిగోసి
యొసగిన శిబిభూపుఁ డెసఁగె నిచట
శ్రితులకై దేహంబు జేతులారఁగ భిక్ష
90 మిడిన విద్యాధరుం డేలె నిచట
ఎఱిగియు నీవి వెన్నెముక బంచిన దధీ
చియును, జిరతపంబు జేసె నిచట
శత్రువుల్ బ్రదుకంగ జనువిచ్చు నెఱదాత
91 బలి తండ్రి యసురుల బాసె నిచట

ఈశ్వరాజ్ఞతో, దరలిన "ఈశకృష్ణ"
ఋషియు, హిమగిరి దపమూని యిద్ధ సిద్ధి
వడసియు, శరాచలాన, ప్రపంచ హితము

పొంగె, యసు వీఁగి, మరలిన, పూజ్యుఁ డతని
మహితమతిరీతి, క్రైస్తవమతము గాదె? 95

మాన్యము, సుసామ్యయుత ముసల్మాను మతము!
అత్యుదారంబు నీశానుయాయి మతము!
సుకృతులగు భారతీయులే వికృతిగనరు
నీసడింపరు, గొనరరు, గాసిపడరు." 96

"ఈ లావణ్య మగణ్య మూర్తి తగ దీ హాసాయ్య నొయ్యారి గెం
గేలన్ గూర్చెడు పుణ్యవంతుఁడె, తదాకృష్టాత్మ యొమ్మచ్చుగా
నీ లీలాకృతి నీమణిన్, తరుణినిన్, హృద్యంబుగా దాల్చుఁ బో!
చాలున్ జాలు, వికారపున్ జెయివులున్, సయ్యాటలన్ బాపముల్

ఏడువకమ్మ! కన్గొలకు లియ్యెడ నశ్రువులన్ దొలఁకింపకమ్మ! ని
న్నాడఁడు పెండ్లి నీ కహితుఁడైన జనుం డెవఁడేని! బ్రాహ్మణుం
డాడఁ డబద్ధ మీవును సుతాయతరీతినె పోవు, మిష్టుఁడున్
దోడుగ! శత్రుమధ్యమని, దూపిలకమ్మ, భవాని తోడుగన్! 98

అని దుర్గేశ్వర నందిని
ననునయమున, బిల్చి యిచ్చె, నతఁడు, నన ర్ఘం
బును, మణిహారము, గొనుమని,
వనితయు, నాశ్వాసితయయి, పజ్జకు నొదుగన్. 99

సంకెలల బాసి, యటకున్
గొంకుచు, నయ్యెడనె వచ్చె, కోమలికిన్ బ్రే
మాంకితుఁడును; నిర్వర గొని
జంకకుఁడని వారిజేర్చె జంపతులునుగాన్. 100

'పరపురుషుల కాసపడ రెందు, భారత
తరుణులఁ వాసియు దాఁటదిపుడు!
నన్యవిత్తములను నాశ సేయరు, భార
తీయులఁ బేరును మాయదిపుడు!
నగతిక వికలాంగు లాదృతు లీభార
తీభూమి నను తీరు దీర దిపుడు!
నతిధీరు, లౌదార్యమతులు, వీరులు, భార
తీయులు ననుకీర్తి, పాయదిపుడు!

ఇదియు తథ్యంబుగా, ధర్మ మెఱిగి, యికను
భారతీయ జన్మావని, భరతఖండ
మిదియు, భూరి పుణ్యక్షేత్ర మదుర కేగుఁ
డీరు, గోవాకు, నని చెప్పి, వారి ననిచె. 101

ఁ పరిచారకుల్ గనుచు, తద్ధితవృత్తికి ముక్కు లంగుళుల్
ఁక గ నబ్బురంపడిరి! శీఘ్రముగా చిమణాజి చేతయుఁ
), యట బాజిరాయఁడును వేడ్క వహించి, నిజాము గెల్చి సం
), బహు గౌరవోన్నత నుతిఁ, గనె! సాహసికుల్ రమాన్వితుల్!

విద్యారణ్యాఖ్యాన ఫలశ్రుతి.

భరతఖండంబు ఘటవాద్య భాతి నోసర
కుమతు లిడు బాధ తంగుతంగులనె, జనుల
భగ్న జీవికల్ స్వరరీతి బాలువోవ,
కమలె, భారతీయత, సప్తనులకింద. 103
దేవగిరి యడఁగంగ, పరిదేవనములు
బ్రబలె, మానవాస్థి పరంపర ల్పుడమియు

బూనె, నా శ్మశాన నిశాముఖాన నెప్పుడు
తలకొన దనిరి, శుభ విభాత ప్రసక్తి!
ఓరుగల్లును నడుసులో నోరిగిపోవ
మిగిలె కష్టహేమంతయామినియు నకట!
లంబముల్, క్లేశ శైత్య విలంబనములు,
గ్రమ్మె! నా దీర్ఘ శార్వరికంఠసీమ!
కటు విమర్శకుల శుష్క పరిలాపము వోలె,
　　నుగ్రాధికారుల యుక్తు లడర
శాంతి తుష్టియు లేని సత్త్వహీనుని కావ్య
　　సృష్టియై, జన దుఃఖశిశిర మెదుగ
దోషైక దృక్కుల దుస్స్మితాస్యమురీతి,
　　నీరవాందోళనా సారమెసఁగ
సహృదయౌన్నత్య సంగతి నెఱుగని
　　పాండిత్య భణితి, దాపములు నిండ
కలఁగి, కుమిలియు, గాలు లోకమును జొచ్చి,
మరల నూత్న వసంత సమ్మాన శిష్ట
పాలన సృజించి, పోషించె, బరమపుణ్య
మహితుఁడైన విద్యారణ్య మాధవుండు!

ꣿయదె యంచు వైరమున నారని శోకము దీర్చుచుఁ బరిజా
దదరసా వ్యయాశయము మూర్కొనజేసినవాఁడె కావ్య కృ
ꣿదము వహింపనోపు! భరతావని నయ్యది సంప్రదాయ మే
దవిని గోర కిమ్మహి, నకుంఠిత శాంతినె నిల్పి వేదముల్
ꣿదలగ జేసె, నట్టి మునిముఖ్యుఁడు మాధవుఁడుఁ మనుష్యుఁ

ఏకం దైవమటంచు, సర్వమతవాహి న్యత్కరం బొక్క "భ
ద్రం కర్ణేభి" రటన్న సూక్తమున, నారంభించు, సౌజన్య ని
త్యాకూటాశయ భారతీయులు ; నితాంతానంద సిద్ధి స్ఫుర
ల్లోకైకార్థిత లక్ష్య మాత్మపద మాలోకింతు రెల్లప్పుడున్. 108

విద్యారణ్య చరిత సమాప్తి — మంగళము.

సర్వాంగ సుందరంబుగ
నుర్విని గీర్తిన్ వహింప, నోము రమేశుం
డర్వాచీన కృతి యిది, య
ఖర్వానందమ్ము పాఠకావలి కిడుతన్. 1

ఆచార్యత్రయ తత్త్వకూటముల, విద్యారణ్య వాగాఖ్య స
ద్ధీచీహస్త విశస్త దర్పణమునన్ దెల్లంబుగా గాంచిరా
ప్రాచీనుల్ నిగమాగమోక్తి గతికిన్ భావార్థ మూహించి యా
వాచోవల్లభుడైన మాధవునిచే బ్రాపించు సుశ్రేయముల్. 2

స్వార్థ పరార్థము లెడని సత్కృతి కాతడు బాటవైచె, ని
స్స్వార్థత మానవాభ్యుదయ పారమె ! కాని, నిసర్గవృత్తి యం
దర్థములేని మాటయెకదా ! యెరు లెందును, స్వార్థసిద్ధునే
ప్రార్థనజేతు, రన్యులకృపన్ గనుటెల్లయు, వ్యర్థమాటచే. 3

పోరి ముస్లిము దర్పంబు, బుట్టిముంచి
నేటి కేమఱరాకుండ నిల్పె నతడు
విబుధవర కామధేనువై, విశ్వవిహిత
తత్త్వ నిర్ణేత ! వేదసంత్రాత ! ధాత ! 4

లక్ష్మణుని మూర్ఛ తెగ, మనోలాస్యగతిని
సీమ లెన్నియొ దాటి సంజీవకరణి
తేరకిడె నట్టి మారుతి తీరు, సగము
నర్థ మొసగిన "పెద్ద రామప్ప" నోము
గాత! సిరులొసంగుచు రమాకాంతుఁ డెపుడు.

బోధార్థేందు కృతం బిది
సాధింపఁగ బడె నుపేంద్రు సద్విహితము, న
త్సేధమునగు దయచే; ని
ర్బాధక గాయత్రి పాద భవ్యంబగుచున్.

ఓం తత్ సత్

సవరణలు

పేజి	పద్యము	పంక్తి	సవరణ
5	19	2	నిరాకులమతి
72	2	4	జీవనద
81	43	8	సముల్లాసు

పంపాభారత సభాపర్వము – శుద్ధపత్రము (ఛందస్సు)

పుట	పద్యపాద సంఖ్యలు	తప్పు	ఒప్పు
2	2—7	సద్యోపాప	సద్యః పాప
5	19—4	లలితకాంతులకు	లలిత రక్త కాంతులకు
14	60—1	దాయలవలె	దాయలువీరన
25	3—4	లాకృతులఁ వహియింప	లాకృతులెత్త
25	4—2	బున — సభోతలి	బన — సభస్థలి
30	28—3	అంపిరి	జంపిరి
33	45—3	ధర్మరుచిరంబులు	ధర్మగుణచర్చిత
35	57—4	పృథ్వీరాజునుబోలి	పూర్వ పృథ్వీరాడ్గతిని
40	79—2	శవముఁ	రవము
42	87—2	దూర్చుచుగంటువేయు	దూర్చుచు వెంటనె గంటువేయు
49	7—4	సద్యోపాపౌఘ	సద్యః పాపౌఘ
52	25—2	సుసఖవర్గము	శ్రితజనావలి
56	42—2	లనూహ్యఘట్టముల్	లైంద్రవ్యముల్
68	96—2	హరిహరుఁడును	హరిహరుఁడంత
76	18—2	పతులు	నెమరు
76	18—3	దిరుగబడిరల్లకల్లోలమై	దిరిగిరల్లకల్లోలమై
80	37—1	తీరమనోజ్ఞ	తటదివ్య
96	2—3	విద్యారణ్యు	విద్యారణ్యేశు
96	3—2	ధన్యులెవరో	బుణ్యులెవరో

పుట	పద్యపాద సంఖ్యలు	తప్పు	ఒప్పు
97	9—1	యుధిష్ఠిరు	యుధిష్ఠిర నృపు
97	9—2	వాసనలు	దుర్వాసనలు
98	11—2	తకరరడగు — యా	తకరురుడగు నుత్తమస్థిత ప్రజ్ఞాఁడు, దా
103	24—1	వితానము	వితానముడగ్గతి
120	90—1	విని	వినుచునె
120	90—3	ఖైమడిగించియు	ఖైదుడిగించియు తెస
123	103—4	భారతీయత	భారతీయతయు
124	106—3	యౌన్నత్య	యౌన్నత్యంబు
124	107—3	సమంతత	నపారము
125	4—2	నిల్పె	నిల్చె

ఆదిపర్వము — శుద్ధపత్రము

1	నాంది	తేజంబును	తేజము
20	74	ర్థముల	ర్థములు
30	108	మీా	యీా
40	53	సుభాషు	సుభాషు
54	22	యాలపించు	పాడుచుండు
57	41	దీవతేజ	కలంతెలక
58	44	లలిత-చరిత్రుఁ	సుధ్ధత-చరితుఁ
61	61	......వచ్చి	......యు, నవ
		నవరాత్రవేదిక......	రాత్రవేదికమీాది......

శ్రీరస్తు

శ్రీ మాధవ విద్యారణ్యచరితము

వెన్నుడి

1. శ్రీ కల్యాణ కల్పతరువగు భారతఖండము, ప్రాచ్యమునను, గిరిశ (గ్రీసు) ఖండము పశ్చిమమునను, మానవ నాగరకతకు మాన్యములైనవి. హిమ పాత యుగంబునుండి యొకటియు, క్రీస్తు పూర్వమునుండి రెండవదియు, ప్రశస్తి నొందినవి. ఒకటి యాత్మజ్ఞానమునకు, రెండవది లౌకిక సమాజ వికాసమునకు పేరు వడసినవిగదా యని యనుకొనుచున్న 1945 లో నొకనాటి కలలో హిట్లరు కనపడినాడు. ఆ సందర్భములో నప్రయత్నముగా నొక గేయముకూడా నా లేఖినినుండి వెలువడినది. అదేదనగా

"కాల కాలునీ
ఫాలనేత్రమున
కీలలు వ్రాలెనవే ॥ప॥

కాలరథోత్థిత, ధూళిధ్వజునీ, కోలాహలము లవే!
స్టాలిన్, హిట్లర్, ముస్లొలినీవీరుల నీలచ్ఛాయ లవే!
కాలాంబుదముల వాలు దొంతరల, కూటద్యోతము లవే!
పాలిక, సస్యసు, కూలములోరయని వ్యర్థకాంతు లవే!
శ్రీ లలితంబులు శాంతిశీలముల చెన్నే లేని వవే! ॥కాల॥

2. అనతికాలముననే 'శ్రీశ్రీ' వారి మహాప్రస్థానము చదివినది మొదలది మత్స్యండివలె నాలుకపైన కరగిపోయినది. కవితాది వీధులలో కడు దూరము పరువులెత్తిన జగన్నాథ రథ చక్రాలు మఱుగుపడి తత్ప్రతిధ్వనులు, నాకు శ్రవోలంకారములైనవి. ఆతరువాత మంత్రాలయము దగ్గర కేగి చూచుచుండ, వెనుకటి, 'నిన్నలు' విరిగిపోయి 'అగ్నిజ్వాలలు' లేచుచుండినవి. 1957వరకు నాకున్న సర్కారు నౌకరి యలజడిలో, వీని నప్పుడప్పుడు జూచుచుంటినేకాని కలము పైకెత్త నలవియే కాలేదు. 1958లో, అజ్ఞాతవాసము

అశోకచరిత్రముతో నంతరింప, పెన్నను నందుకొంటిని. మరల భా
గతోన్నతి జ్ఞాపకమునకు దట్టినది.

3. సర్వతోముఖమై, ఆత్మవికాస మనశ్వరానంద మందుకొను
పరమావధి నందుకొనుననని భారతీయులు నమ్మిరి. లోకములోనే ప్రాకృ
సౌఖ్యముల, కళావిన్యాసముతో నుచ్ఛస్థాయి కెక్కించి, సమాజము ను
కీయముగ, సకల భోగములతో సంస్కరించుటయ సర్వాభిగమ్యమని
వారు విశ్వసించిరి. అట్లే వారివారి సామ్రాజ్యములు విస్తరించెను.
త్మకముగా, పదవీ విభేదాత్మకముగా వారివారి సంఘ వ్యవస్థలు నెది
క్రీటుదీవుల, అసురుల, ఐగుప్తుల నాగరకత లప్పటికే కాలయవనికచే క
యుండినందున మౌర్యుల అధీనియనుల ప్రాబల్యములు, పెంపు వడ
యజ్ఞ తాంత్రిక క్రియులకు, నాత్మవేదుల కన్యోన్య సంఘర్షణ ముదయి
ముపనిషత్తులు, విచారాకాశమున తారకలైనవి. ఆ వివాదాంధకార
మున, నుపనిష త్తారామండలమును వెలయించుచు శ్రీ గౌతమబుద్ధుడు ని
ర్వాణను వెదజల్లినాడు. అశోకుడు డాతని మధ్యమార్గమును జే
శాంతిసందేశమును విశ్వమునకే, శిలోచ్ఛధ్వనితో వినిపించినాడు. ఆ ఘూ
గ్రీసువరకు ప్రాకగా, సోక్రటీస్, ప్లేటో మున్నగు మేధావులు వానిని వ్యా
నించినారు. ఇట్లుండ శంకరుడు బ్రహ్మసూత్ర సమన్వయము చేయ దివి
పతంజలి, నారదుని భక్తిసూత్రములకు, యోగశక్తిని దాపించి యుద్ధ
నాడు. అరిస్టాటిలుతో తరలివచ్చి, యలెగ్జాండరు, ప్రత్యక్షముగనే
తీయులతో సంప్రతించి, భారతజ్ఞానభాండాగారములందలి తత్త్వధన
చూఱగొన్నాడు. మరల, గుప్తుల సామ్రాజ్యము తలయెత్తినది. అద్వై
శూన్య విజ్ఞానమై, భోగములు, ధర్మ మూలములుగాక పాపమూలము లై
మానవుని జీవాత్మయే భగవదాలయమనియు, హృదయమే భగవదార
మండపమనియు, సత్యవిశ్వాసము సన్నగిల్లినందున, తాంత్రిక విగ్రహాది స

పద్ధతు లెప్పటికైనను, సత్యాంశములగుటచే, మతదూషణ, విద్వేషణ కలహములు పెరుగలేదు కాని, పూర్ణసత్యము వెనుకకు బడిపోయినది. పతంజలి ఘోషించిన పూర్ణసందేశమును, హిమగిరి గుహలలో, నవగాహనమయిపోగా, ప్రభువు క్రీస్తువు దానిని, యోగబల సముద్ధృతమగు పునరుత్థాన ప్రదర్శనముతో పాశ్చాత్యులకు బ్రసాదించినాడు. కాని లౌకికానంద ప్రఫుల్లతలో, నాయాధ్యాత్మికపథము మృగ్యమైపోయినది. అంతలో శాతవాహనుల కాల మంతరించి, యవనులదాడిచే భారత ముడికిపోయినది. మూఢాచార పరంపరాంధకారావృతమగు సత్యాంశజ్యోతి, ఆ మహోపద్రవ ఝంఝామారుతములో, కదలికదలి, యారిపోవునేమో యనిపించినది. అట్టివేళలో శ్రీ రామానుజ మధ్వాచార్యులు, పతంజలి వ్యాస భావజ్యోతులను కొడి నుడిగించి, కాంతిమంతములుగ పైకెత్తిరి. ఆజ్యోతుల కాధారములగు, వేదముల నుద్ధరించి శ్రీ విద్యారణ్యులు, తత్త్వార్థ తైలమును శాశ్వతముగ నిలువజేసిరి.

4. ఆ ధర్మగ్లానియగు కాలమున, కాకతీయులబలము విచ్ఛిత్తినంద, సామంతుడుగనున్న సంగమునితో బాటు మాయణాచార్యులు పంపాతీరమునకు బయనించిరి. సంగముని కొడుకులగు, హక్క బుక్కరాయలుకూడ వచటికే వచ్చి, రామనాథ ప్రతాపరాయలకు (ఆనెగొంది కుంతలేశ్వరునకు) నల్లుండ్రైరి. మాయనుని పుత్రులు, విద్వాంసులయ్యును, భోగదూరమగు దారిద్ర్యముతో బాధపడిరి. అయినను కంచిలోని సర్వజ్ఞ విష్ణువు మున్నగు పండితులకడ విద్వాంసతను బడసిరి. శ్రీ మాధవ సాయన భోగనాథులు ముగ్గురును విబుధాగ్రణులే. కాని మాధవుడు తపస్వి — సంసారి, కావున ఆత్మసాక్షాత్కృతికి బ్రయత్నించెను. ఆ భువనేశ్వరియు నాతనిని, సన్యాసి కానిచో ననుగ్రహింప ననెను. అది యాతని కిష్టములేదు. కాని కర్మానుభవము తప్పునదై, యాతనికి సకాలమున నాశ్రమసిద్ధి లభించి, భరతఖండము పునీతమయ్యెను. శ్రీ బుద్ధభగవానునకు వలెనే శ్రీ మాధవ విద్యారణ్యునకును

నిర్వాణమే పరమలక్ష్యము. ప్రపంచమును, లేనిదని, వారనలేదు. ఈ
శ్వరకును సత్యమేయని పేర్కొనిరి. మాయాశబ్దమును లక్ష్మి (ప్రకృతి
ముగ నన్వయించి, మాధవుఁడు, సత్కర్మ ధర్మానుష్ఠానములకు, నావశ్య
విధించెను. కాని, దుర్మనస్సు, దుర్వాసన, వర్జ్యము లనెను. మనుష్య
తోడి మానవునితో పాదస్పర్శ నొందుట హేయమని మానవత్వ ఘ
నాతఁడు నిరూపించెను. అంతియకాక, నైష్ఠికతకు సౌహార్దమునకు,
దర్శన సమాదరణకు, తన జీవితమునే దృష్టాంతముగనొనర్చి, భారతీయా
ఆధ్యాత్మిక రక్షణమునకు, జాలిన, యొక విశాల సామ్రాజ్యమునకే, పున
గట్టి, విద్యారణ్యుఁడు తన యవతారమును జాలించెను.

5. ఒకనాడు, శ్రీ కోన వేంకటరాయశర్మగారి వ్యాసరా
చుట తటస్థించెను. అప్పుడే చదువుకొనుచున్న బాజీరాయ చరిత్ర
బ్రహ్మేంద్రయతి కథకుఁడుగానున్న బాగుండునని తోచినది. విజయ
సామ్రాజ్యకథను, వేంకటపతిరాయలవరకు పంపాభారత మనుపేర ప్ర
నుత్సహించి, విలంబి యాశ్వీజాంతమునకు సభాపర్వమును ముగిం
శ్రీ విద్యారణ్యుల యుపదేశము లాధునికుల కన్వయించునట్లు వైజయంతీమ
వచనమున నిమిడ్చితిని, ప్రసిద్ధములైనవి మూడు విప్లవము లనియును, ప
విప్లవములో స్వాతంత్ర్యము మాత్రము లభించినదనియును, రష్యా విప్లవ
వ్యక్తి స్వాతంత్ర్యములేని సమానతమాత్రమే పరిణతమయ్యెననియు,
విప్లవములో ఫలిత మింకను సరిగా నేర్పడకపోయినను, సౌభ్రాతృ
లక్ష్యమనియు, నిష్కపట సౌభ్రాతృత్వ వ్యక్తివికాసము లలవరిం స
త్ర్యముతోడి స్వరాజ్యములో నభ్యుదయ సౌఖ్య సౌకర్యముల నందరికి
పరిపాటిగా సమకూర్చుటలోనే, సమానత రూపుదాల్చుననియు నెన్ని,
యాశయములను గేయములుగా సంతరించితిని.

6. ఇంతలో కడపనుండి, శ్రీ బి. రంగనాథము బి.ఏ,బి.యల్,

ల్లన సన్మానాహ్వాన మందినది. శబ్దార్థములు స్వాధీనము చేసికొంటినని ఢలుగొత్తి చాటి, సరస్వతీ పుత్రులు శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు నన్ను సన్మానసభలో గౌరవించిరి. సభానంతరము, పరస్పరగోష్ఠిలో, వారు విజయనగర సామ్రాజ్య చరిత్రమును కావ్యముగా వ్రాయుదునని వాకొనిరి. అంత వారు వ్రాయుదానిని నేనును వ్రాయుట, తగరుకొండను డీకొనుటయగు నేమోయని తలంచితిని. వెనుకటి యాంధ్రవాఙ్మయచరిత్ర సంగ్రహ రచనో దంతము నాకపుడు సినీమారీలువలె స్మృతికి దట్టినది. 1953 సంవత్సరములో శ్రీ వేంకటేశ్వరులవారు నెల్లూరికి వచ్చియుండగా, ప్రథమ ముద్రణ ప్రతులైపోయినవెంటనే యొకవేయిరూప్యములు బహూకరింతుమని 1934లో నోటితో జెప్పిన మాటను ప్రస్తావించి, శ్రీ చిలుకూరి నారాయణరావుగారి సాక్ష్యముతో దైవమెదుట దావా తెచ్చుట బాగేమోయని యంటిని. వార నవ్విరి. బహూకృతి పంపెదను, సవరణలున్న చేయుడనిరి. కాని యచి కాలములోనే మఱుగైరి. కష్టపడి పంపాభారతము పూర్తిగా రచించినను నాచేతిలో ద్రవ్య మెచ్చటినుండి వచ్చునని కావ్యరచన మంతటితో నిల్పితిని. “వాఙ్మయచరిత్ర సంగ్రహమును విపులీకరింపుడు. వ్రాయసగానికి, అచ్చునకు, మేమే అచ్చుకొందు”మని శ్రీ కల్లూరు సుబ్బారావుగారు మరలమరల నానతిచ్చిరి కాన నాపనియే సేత, మేలనుకొంటిని. కాని దేనికిని, దైవకృపయు గాలమును కలిసివచ్చినగదా, వాగ్దానములు, సంకల్పములు, ఋజువులగును?

7. ఒక్క సందేహము మాత్రము నన్ను బాధించుచుండెను. జనశ్రుతిలో, శ్రీ మాధవాచార్యుడు, సంసారిగనుండియే సన్యసించెనని వినవచ్చుచున్నది. కన్నడిగులు, కొంద ఱతనిని, ఆజన్మ సన్యాసియని వర్ణించిరి. సంసారియను నైతిహ్య మొక యాంధ్రోపవాచకములో కనుగొంటిని. అతని కళత్రము పీతిహోత్రియని యుండెను. పీతిహోత్రాఖ్య నాపాఠమునుండియే గ్రహించితిని. కాని నిజమేమో యనుకొనుచు, కార్యాంతరార్థమై, బెంగు

ఊరున కేగి శ్రీ పాణ్యం సుందరశాస్త్రిలను సందర్శించితిని. వారు చారిత్రక పరిశోధకులు, కర్ణాటాంధ్రవిద్వాంసులు, శ్రీ జగద్గురు శృంగేరిపీఠమున కంకితులగు శ్రోత్రియ శిరోమణులు నగుటచే నా సంశయమును వారి కెఱుకపఱచితిని. వారు నవ్వి, ఆద్యులగు సురేశ్వరాచార్యులు సంసారిగ నుండియేకదా సన్యసించిరని నన్నడుగుచు, తాము చాలకాలముక్రిందట మద్రాసులోని ఓరియంటల్ లైబ్రరీ ఆఫీసులో నున్నపుడు సేకరించి, కాపీ వ్రాసియుంచిన, "శ్రీ విద్యారణ్యులవారి కైఫీయతు" అనుదాని నాలోకింపుఁడనిరి. శ్రీ మాధవాచార్యులు సంసారిగనుండి, యాపిదపనే యతులైరనియు నుడివిరి. అంతటితో నా సందేహము తీరినది.

8. ఈకృతి వ్రాయుటకు తోడ్పడిన, శ్రీ కోన వేంకటరాయశర్మ గారి వ్యాసమునకు, రాచకొండ అన్నయ్యశాస్త్రిగారి బాజీరాయ చరిత్రమునకు శ్రీ భట్టాచార్యులవారి "Indian Cavalcade" గ్రంథమునకు కృతజ్ఞతాంజలు లెత్తువాఁడను.

9. పోర్చుగీసు చర్యలకు, 'బాజీరాయ చరిత్ర'మును, 'Indian-Cavalcade' ను ఆధారములు. శ్రీ భట్టాచార్యుల కృతిలో 'Pirates of-Arakan' అను శీర్షిక క్రిందనుండు పంక్తులు కొన్నిమాత్రమే పఠితల కిచ్చుట పొందుపఱచితిని:

"Often the joyous smile of a bride, turned to stark horror as she was snatched away.........They (Feringhees) carried off, Hindus and Muslims, male and female, few and many, pierced the palms of their hands, passed canes through the holes and threw them one above another under the deck of their ships.........Many high born persons, were compelled to undergo the disgrace of slavery or concubine these wicked men...........Bernier writes; The pirates boast that they make more Christians in a twelve month. than all the missioneries of Indies do, in ten years.

A strange mode, this of propagating a holy religion by the constant violation of its most sacred precepts."

10. "బుడుతకీచులను, మహారాష్ట్రులు ఫరంగీలని వ్యవహరించిరి. వారు, కథోలిక్కు మతప్రచారణ సమాజమును స్థాపించిరి. ఈ సమాజములోని వారందఱు ఫాదిరీలు. ఈ ఫాదిరీలు పోర్చుగీసాధికృత ప్రదేశవాసులను, తమ మత మవలంబింపవలసినదని, బలాత్కరింప జొచ్చిరి. స్వమతము త్యజింప నొల్లనివారిని బంధించి, కారాగారమున నునుచుటయు, అన్నోదకములను బలాత్కారముగ వారినోట నిడుటయు, బ్రతికియుండగనే వారిని, ప్రజ్వలితాగ్నిజ్వాలల బడద్రోయుటయు, మొదలగు దుష్కృత్యములపాలు గావించి, మిక్కుటముగ బాధింప మొదలిడిరి. ఆ కాలములో బుడుతకీచు రాక్షసులొనర్చిన క్రూరకృత్యములు, తదితరమతప్రచారకు లేరును, అంతకుముందుగాని వెనుకగాని, సల్పియుండలేదు. ఈ మతప్రచారకులు హిందూ ముసల్మానస నివక్షత బరికింపక, యిరువురియెడ, సమత్వమువహించి యిరువురకును, సమానోపద్రవము బ్రతిఘటించుచుండిరి" అని బాజీరాయని చరిత్రమున, శ్రీ అన్నయ్యశాస్త్రిగారు నుడివిరి.

11. గోవాను స్వయముగా బట్టుకొనిరన్న వీరకీర్తికి బడగెత్తిన శ్రీ విద్యారణ్యులవారి ప్రేరణచే గాబోలు, బ్రహ్మేంద్రయతి, బాజీరాయని, గోవావారి దురంతముల వాపుటకు, ప్రోత్సహించెను. ఆకథ నానుషంగికముగా నిందు చేర్చుటలోని బాజీరాయుని బాంధవ్యమెందుకను వారిచే నేను క్షంతవ్యుడనే. ఈ నాకృతిని, ముందుగా, నాతో సహోపాధ్యాయులుగ నుండిన శ్రీ జి. వేంకటాచలము (కథక చక్రవర్తి)గారికిని, 1924లో రాజమండ్రిలో సహాధ్యాయులుగనుండి "నీవు కవిసార్వభౌముడవగుదు"వని, వెక్కిరింపునకో, యథార్థముగనో, నా యహల్యా సహస్రాక్షీయ నాటకమును జదివి నుడివిన శ్రీ వేంకటరత్నముగారికి నభిప్రాయార్థము పంప నుద్యమించితిని, గాని, వారి నిరునామాలు దెలియలేమి నూరకుంటిని. భారతీయ భౌద్ధలక్ష్యములు రెండును

నుపనిషజ్జన్యము లగుటచే, శ్రీ విద్యారణ్యులవారి జీవన్ముక్తి వివేకములోని సందేశము, అశోకుని సందేశము నొక్కటియె, యించుమించుగా నని, యను కొంటిని. కాని సంధ్యోపాసన యొకటి, భారత సాంప్రదాయమునకు విశిష్ట లక్షణమని దాని నిందు జతపఱచితిని. ఈ రెండును కావ్యాతిక్రమణము లను వారు నన్ను మన్నింతురుగాత!

12. నా కన్నడ పంపాభారత దృశ్యము లను ఖండకృతికి జేయూత నొసంగ యత్నించిన, మైసూరు విశ్వవిద్యాలయాంధ్రశాఖాధ్యక్షులగు శ్రీ కె. సుబ్బరామప్పగారికిని, గ్రంథములోని తప్పులను నాకప్పజెప్పిన దయాళురు శ్రీ బెళ్ళూరి శ్రీనివాసమూర్తిగారికిని, నా నమోవాకము లర్పించువాఁడను. అచ్చు వేయు కాలమున, 1959 ఫిబ్రవరి వరకు నాజీవితమున కార్థికముగ దోడ్పడిన కీ॥శే॥ శ్రీ సత్రసాల సుబ్బయ్యశ్రేష్ఠిగారి కీశ్వరుఁ డాత్మశాంతి నిచ్చుగాత! గ్రంథముద్రణ వ్యయము సరిపుచ్చుకొనుటకు శ్రీ ముల్లంగి నీలకంఠప్పగారితో ఒక నూ రిప్పించి అశోకచరిత్ర లమ్మించియు సాయపడిన శ్రీ ఎ. వేంకటస్వామి నాయుడుగారికిని, వారిమిత్రులు శ్రీ బాలయ్యనాయుడుగారికిని కృతజ్ఞతతో చేతులెత్తువాఁడను. కవిసన్మానము నాకు గల్పించిన శ్రీ బి. రంగనాథముగారికి ధన్యవాదము లర్పించువాఁడను. సాధన ముద్రణాలయములో నిరంతర మోపికతో అచ్చును జేకూర్చిన శ్రీ గోపాలాచార్యులకున్ను, సమయమునకు కాగితము లెదిగించిన "H.S. Rao Sons" వారికి నమస్కరించువాఁడను. మున్నుడి, కావ్యసమీక్షలు వ్రాసియిచ్చిన, కవితల్లజులకు కైమోడ్పులు. ప్రతులు వ్రాసి యిచ్చిన చి॥ సి. వి. రామరావు, జి. కోనేరిరావుగారి కాశీస్సులు.

సుధీ విధేయుఁడు,

విలంబి–శిశిరము — బోధాషేందు, కవిత్వవేది,

అనంతపురము — వి. యస్. ఆర్, కల్లూర్.

కావ్యసమీక్ష

(విద్వాన్, మధురకవి; శ్రీ బెళ్లూరి శ్రీనివాసమూర్తి)

(1) అశోకచరిత్ర రచించి పద్యకవితా సారస్వతమున శ్రీ కల్లూరు వేంకటనారాయణరావుగారు విశిష్టమైన తమ స్థానమును సుస్థిరమొనర్చుకొనిరి. మరల ననతికాలముననే వీరి సాహిత్యోద్యానమునం బూచిన నవలతిక "శ్రీ విద్యారణ్య చరిత్రము" — తెలుంగువారు తమ యదృష్టము పండించికొని గాదెవోసిన ధాన్యమే! వీరి అశోకచరిత్ర ప్రబంధము నవీనయుగమున నేకవియు నందికొన నేరని నిర్మాణభాగ్యమువడసిన రచనావిధానము! ప్రస్తుత మీ విద్యారణ్యకృతి వెనుకటి నియమములు చాలవరకు సడలించుకొని సహజ నిష్యందియైన రః భావస్ఫూర్తితో నడచినది.

(2) ఈ విద్యారణ్యచరిత్రము పంపాభారతము — సభాపర్వము అను పేర అష్టోత్తర శత పద్యమాలికా పరిమితములైన అయిదు ఖండములుగ కూర్పబడినది.

(3) ఈ కవిగారికి తాత్త్వికదృష్టి ఉగ్గుపాలతో పోసినది. చరిత్రను ఆధ్యాత్మికభావముతో మేళవించి సర్వాంగ సుందర మొనర్చిరి. పతిత భారతోద్ధరణమున, విద్యారణ్యస్వామి తపస్సు ఈకృతి స్వరూపమెత్తినది. భారత యోగిపుంగవులకు రాజకీయదృష్టి లోకజ్ఞత అపారమనుటకు నిదర్శనము లెన్నియో గలవు. విద్యారణ్యస్వామి, హరిహరబుక్కరాయలు — ఈపాత్రలీకథలో ప్రధానసృష్టులు. ఏ పాత్రపోషణము కొఱవడినా కావ్యసృష్టికి అంతరాయము. కాంగా కవి సర్వతోముఖ శేముషిగలిగి ఈ పాత్రల పోషించుటలో విజయకేతన మెత్తినాడు. కథానాయకుడైన మాధవసూరి ప్రధాన పాత్ర. ఈపాత్ర పోషించుటలో కవి యెత్తికొన్న సన్నివేశములు, పోయిన

పోకడలు, అన్నియు శిరోధార్యములు. ఎడారిలోని నీటిబు
గ్రాంతమునకు దోహదప్రాయములై కావ్యమును సజీవ మొనరి
పాత్ర నిర్వహణమున కవిగారి ప్రతిభ కంటె, వ్యుత్పత్తి రాశి
నిలిచినది. విద్యారణ్య పాత్రపోషణమునందలి విజయము స
కథకు పుష్టినిచ్చుచున్నది. శ్రీ మాధవాచార్యుని 'ఒక్క రోజ
తముగా కథాసరణి సాగినది. ఏ యల్పకారణమో ఉత్తరి
కార్యసిద్ధికి తోడగుచుండుట మహాత్ముల జీవితము నాశ్రయిం
స్యము. ఆచార్యుఁడొకనాడు హంపి ప్రాంతమున ఆకుల
జానితో వటవృక్షముకడకు చనుట — తదనంతర వృత్తాంతమున
"వింతలవురా సర్వం సహా దృశ్యముల్" అని కవిగారు ప్రక
తెలిచి ప్రశంసించుచునే యున్నారు. మాధవమహర్షి "స్వ
విభుడు" 'సత్యక్షమలు తపోనిరతి త్యాగము లాతని రూ
పైగా ఆశ్రితవత్సలుడాతడు! "క్రొత్తవగు వర్షము లూరించె
రించి 'వేద విధానముల్ సమసె" నని యాతని నిట్టూర్పు!
బుక్కరాయల విజయనగర సంస్థాప నోద్యమమునకు ప్రేరే
డైనాడు.

(4) విద్యారణ్యచరిత్రము, కావ్యముగ నింత విపుల
కవియు రచించి యింతవరకు ప్రకటింపలేదేమో! ఈ నిర్మ
వీరికే దక్కినది. విద్యారణ్యపాత్ర చిత్రించుటలో కవిగారికి
త్మిక సమున్నతి — ఒకవంక దేశ ధర్మానురక్తి, ద్విధాభూతమై
యాడ దగినది. "మనోవిభుజీవనాడి" యైన ధర్మపత్ని "నా
తముదాక పర్వు సుకృతంబు త్యజించువాఁడవే" అని, య
న్ముఖుని గావించినది!

(5) ఆదిఖండమునందే మధుమాసవర్ణనము స్వతంత్ర
రమ్యముగ నున్నది. సామాన్యకవులకు, ఊహాకందని చ

కవి మూర్తి గట్టించినాడు. భావికథాగమనమునకు ఈ వర్ణనము దోహద మిచ్చుచు చక్కని యౌచితిని పోషించుచున్నది. ఇందు జాతీయ జీవన మాధుర్యము రమ్యాతిరమ్యముగ సాగినది.

"వికృతి వెలార్పకన్ నెమరువేయుచు, నృపశేఖరులట్లు" వృక్షచ్ఛాయ నాశ్రయించి పరుండిన గోవులు వృషభములు వర్ణింపబడిన పద్యము, "పెనుగమ్మగా బోయి నిదాఘ తాపమున సోలి "పల్లెపాటల పరమాప్త భావరస మూర్ఛెడి సోయగపుం జవరాండ్రు" సృష్టించిన పద్యము — వీరి భావ మాధురికి చక్కని యుదాహరణములు. సామాన్య ప్రజాజీవితము కవి దృష్టిలోఁ బడి కమనీయ మనిపించినది. ఇంకను నిట్టి వెన్నియో గలవు. తృతీయఖండమున హరిహరుని వేట వర్ణింపబడినది. ఇట నిశితమైన నిసర్గమైన కవిదృష్టి సరసస్ ప్రవహించినది. విద్యానగర నిర్మాణవర్గమునకు చెందిన పద్యములు సత్యదూరములు గావు. కవిగారికి సమతావాదదృష్టి లేకపోలేదు. ప్రాచీనకవు వాల్మీకి మొదలు దీనప్రాణి దృష్టిలేని యుత్తమకవియే విశ్వసారస్వతః లేడేమో! ఈ కవియు—

'వైరవారగ సుస్థిర పాలనంబునన్
జేనెడుపొట్టకై జనులు చింతిలకుండఁగ బ్రోవగావలెన్"

అని ప్రజాక్షేమంకర రాజ్యపద్ధతినిగూర్చి నుడువుచున్నాడు. "రెడ్లు, ఉదయగిరి రవితేజు"లట! ఈమాట నాడెంత వాస్తవమో నేడంత సత్య సన్నిహితము. ఈ కవివరునకు ప్రకృతి తత్త్వ పరిశోధనమున నిశితప్రజ్ఞ గలదు. ఒక్కచో "కాలవశులు సర్వులు, కాలమె పక్వంబు సేయు గాగల పనులన్" అని దివ్య చక్షువులతో ప్రకృతిని దర్శించుచున్నాడు. కాలమే కావ్యగుణమును గూడ పక్వము సేయునది.

(6) కథాంతర్గతమైన ఉదాత్త వస్తు ప్రదర్శనమునకు ఈ రచనలో తృతీయఖండ మెట్లో, ఉత్తమ కవితాసిద్ధికి చతుర్థఖండము తార్కాణమై నిలిచినది. ఒక్కొక్క రసము నావిష్కరించునపుడు ఒక్కొక్క కవికి

ఎక్కడలేని యావేశము! శృంగేరి దర్శనసందర్భమున కూర్పబడిన గీతము
వాని ననుసరించి సాగిన మత్తేభవృత్తములు సామాన్య కవితాప్రసారములుకా
"అదె శృంగేరి" — అని ప్రారంభమగు పద్యముల చదివినపుడెల్ల పాఠకు
తన్మయీభావము కలుగకపోదు. రసభావములకుఁ దగిన శబ్దశిల్పము ని
దివ్యరూపమున సాక్షాత్కరించినది. రచనలో చరమభాగము రసికజన
భోగ్యమై కవి భాగధేయమై వెలువడినది. (చూ॥ అంతయు దానవై)

(7) కథా కథనము హృదయాకర్షకముగ సునాయాసముగ
సాగించినాడు. జంబుకేశ్వరాస్త్రమయఘట్ట మంతము కథాశైలికి చక్క
యుదాహృతి. వీరి శబ్దజాలము వీరునడపు శైలికి తగినది. చారిత్రక సత్య
నకు కళాసంపదగూర్చి కథ నడపుటలో, కవి శక్తి తర్వాతి యధ్యాయముల
ద్యోతకము.

(8) ప్రాచీనులకు నవ్యులకు నిత్య సంఘర్షణము సాహిత్యమార్గమ
జరుగుచున్న ఈ కాలమున, ఈరచన ఇరుతెగలకు చక్కని సమాధాన మి
నది. ఇందలి వస్తు కవిత్వములు రెండును ఈమాటకు దృష్టాంతములు. చర
ఖండమున వటువుల ర్థింపగా వేద సన్నిభమైన, సంధ్యావందన విధి, గాయ
జపవిధానము, జలాభిమంత్రణ సూర్యోపాసనాది విశేషవిషయములు—బ్రహ్మ
దు)నిచే వివరింపబడినట్లు కవి, అర్షజీవన పరమార్థమంతయు నుడివి కా
నామమునకు సార్థకము కలిగించిరి. "బోధార్ణవము" విరచితమైన యీ క
రచనాపద్ధతిలో ప్రాచీనకవి మార్గమే శరణ్యమైనా, నవీనయుగ సంస్క
భాసించిన ఘట్టముల పెక్కులు కలవు. ఇహ పరముల రెంటిని సాధించు
కనుసైనరీతి, సార్వజనీనమై, వీరి లేఖిని వెలువరచిన, యీ సత్కావ్యవ
సహృదయ హృదయ కేదారముల పండించుగాక!

కల్యాణదుర్గము
1—3—1959

బెళ్లారి శ్రీనివాసమూర్తి